PV01A327

బుర్రకథ

సంకలనకర్త

లక్ష్మీకాంతమ్మ

782.42
L19

006185

Location:
TELANGANA

PVoIA327
3.11.73

తెలంగాణా జానపద గేయాలు

సంకలనకర్త

లక్ష్మీకాంత మోహన్

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్ :: విజయవాడ-2.

00618;

FSEMOVQ

ప్రచురణ నెం. 753

మొదటి ముద్రణ జూన్ 1972

వెల : నాలుగు రూపాయలు

ముద్రణ :

శ్రీ వేంకటేశ్వర పవర్ ప్రెస్

విజయవాడ-1.

ముందు మాట

ప్రకృతినుండి ధ్వనీ, ధ్వనినుండి సంగీతమూ పుడుతున్నాయి. అందువల్లనే బైరన్ మహాకవి ప్రకృతి అంతటా సంగీతమున్న దన్నాడు. పక్షుల కిలకిలారావాలు మనకు గలిబిలి వినిపించవచ్చు. కాని అదేరకం పక్షులకు ఆధ్వనుల్లో ఎంతో అర్థముంది. అలాగే ఆయా జీవరాసుల విషయంలో గూడా ను.

మానవుడు ప్రకృతిలో ఒకభాగం గాబట్టి మానవుడి మీద గూడా సంగీత ప్రభావాలు చాలా వుంటుంది. మన పురాణయుగాల నాటి గాయకులు తమగాన ప్రభావంతో రాళ్ళనుసైతం కరిగించా రనీ, వానలు కురిపించారనీ వింటుంటాం. ఇలాంటికథలే దాదాపు అన్ని దేశాల పురాణగాథల్లోనూ వున్నాయి. గ్రీకు పురాణ గాథ ఒకటుంది. ఆర్ఫియస్ అనే గ్రీకు నాయకుడు - దేవతలకు పుట్టిన వాడట - తన భార్య యూరిడైస్ చనిపోగా, మమత తీరక ఆమె ఆత్మ వెంట పాతాళలోకానికి వెళ్తాడు. అక్కడ పాతాళలోకాధిపతియైన ప్లూటోను తన గాన మాధుర్యంతో ముగ్ధుణ్ణిచేస్తాడు.

ఇలాంటి ఉదాహరణలూ, ఉపాఖ్యానాలూ మనకు అనేక కవుల రచనల్లో అగుపించుతాయి. సంగీత ప్రభావం అనంతం. అందు కనే "సాటిలేని మేటి నాటక రచయిత" అని మాక్సింగోర్కీచే ప్రస్తుతించబడిన షేక్స్‌పియర్ సంగీతమంటే ఆసక్తిలేనివాడు సరైన మానవుడు కాదన్నాడు.

జానపద సంగీతం

జానపద సంగీతమూ, శాస్త్రీయ సంగీతమూ అనేవి రెండు న్నాయని మనకు తెలుసు. అయితే యీ రెంటికీ ముఖ్యమైన తేడా యేమిటి: భూమికీ, భూమినుండి పుట్టిన చెట్లుకీ; పెల్లుబికే పాతాళగంగకీ; శ్రమతో తవ్విన బావికీ - వున్నంత తేడా శాస్త్రీయ సంగీతానికి పిండోత్పత్తి జానపదంలో జరిగింది. నాగరి

కత పెరిగినకొలదీ, వేర్వేరు వృత్తులు ఏర్పడిన కొలదీ సంగీతాన్ని ఒక ప్రత్యేకకళగా శాస్త్రంగా అభ్యసించడం జరిగింది. అంతే.

అమెరికా, కెనడా లాంటి పారిశ్రామికంగా అభివృద్ధిగాంచిన దేశాల్లో గూడా జానపదసంగీతమన్నా కళలన్నా చాలా ఆసక్తి వుంది. న్యూయార్క్ లాంటి చోట గూడా - జానపద కళాకేంద్రాలున్నాయి. అయితే వారిప్పుడు మామూలు పల్లె పాటలు పాడటంలేదు. వియత్నాం, వర్ణభేదం లాంటి సమస్యల్ని తీసుకొని అక్కడి విప్లవ కళాకారులు జానపదగేయబాణీల్లో తామే పాటలు రాసి పాడుతున్నారు.

జానపద గేయాల్లో ప్రధాన రకాలు

వీటిల్లో నాలుగు రకాలున్నాయి. కోయిలు, గొంప్లు, చెంచులు, గోలాములు లాంటి తెగలవారు పాడేది ఒకరకం. పల్లెల్లోని కూలీలు ఇత్యాదులు పాడేవి యింకోరకం. పల్లెల్లోనూ పట్నాల్లోనూ వుండే మధ్యతరగతి స్త్రీలు పాడేవి వేరొకరకం. హైదరాబాదువంటి నగరాల్లోని మురికిపేటల్లోని పిదలు పాడేవి మరోరకం.

వీటికంటే ముందు జానపద నృత్యాలు పుట్టినాయి. అది దాదాపు మానవుడికి ఆదిమ దశ. అప్పటి కింకా స్థిరనివాసాలూ, భాషా లాంటివి యేర్పడలేదు. స్పానిష్ విప్లవంలో (1936) ప్రాణత్యాగం చేసిన మహాప్రతిభావంతుడూ యువకుడూనైన క్రిస్టఫర్ కాడ్‌వెల్ యీ విషయంలో తన "భ్రూహా ప్రపంచమూ, వాస్తవిక ప్రపంచమూ" (Illusion and reality) అనే గ్రంథంలో చాలా లోతుకుపోయాడు. సరే, మానవులు గుంపులు గుంపులుగా స్థిరనివాసాలు ఏర్పరచుకొని సైద్యం ఆరంభించాక జానపదగేయాల ఉత్పత్తి ఆరంభమయింది. అప్పటికి జానపద నృత్యాలు పరాకాష్ట నందుకున్నాయి. ఇవి సమష్టిగా ఉత్పత్తి అయినట్టివి. అందువల్ల ఇవి నమిష్టిసొమ్ము. సామాన్య జనానీకం అనబడేవారి మహాప్రతిభ

నుండి జన్మించినట్టివి. అందువల్ల ప్రజలమీద వీటి ప్రభావం చాలా వుంది. ఈ పాటలు పాడుతూనో, వింటూనో ప్రజలు - శ్రమించే ప్రజలు - చెమటగార్చే కష్టజీవులు - తమ బాధల్ని తాత్కాలికంగా మరచిపోతారు. పని హుషారుగా జరుగుతుంది. అంతేగాదు, ఆ పాటల్లోని రసాల్లో తామునూడా లీనం అయిపోతారు. అది అనేక మంది అనుభవం. దాదాపు 20 సంవత్సరాలుగా తెలంగాణాలో నేను వందల జానపదకళారూప ప్రదర్శనలు యిచ్చాను; లక్షలమంది వాటిని చూశారు. జానపదగేయాల్లో వారి ఆసక్తి అనంతం.

నాకు ఈ గేయాలనూ, యింకా యిలాంటి అనేకవందల గేయాలనూ పాడి వినిపించిన తెలంగాణ పల్లెపట్టులలోని మా అక్కచెల్లెళ్ళకు మనఃపూర్వకంగా నా ప్రేమ, నా జీవితం సమర్పించుకొంటున్నాను. ఆ గేయాలలోని కొన్నింటిని పుస్తకరూపంలోకి తెచ్చిన విశాలాంధ్ర ప్రచురణాలయంవారికి నా కృతజ్ఞతలు.

లక్ష్మీకాంత మోహన్

కొన్ని మాటలకు అర్థాలు

1. యూరండ్లు = తోడికోడళ్లు
2. తొవ్వలు = త్రోవలు
3. యిగరాలు = వివరాలు
4. తోలిరి = పంపిరి
5. సాలన్ని = చాలివన్ని
6 సొమ్మలు = నగలు
7. రయపెట్టుకోని = తొక్కుపెట్టి
8. యీగుడు = వంగటం
9. పంచెలు = దీపపు ప్రమిదలు
10. సామయెన్నాపోలె = సాంబలధాన్యం వెన్నువలె
11. సుద్ది = శుభము
12. బొంకనాలవేమే = అబద్ధాలాడగలేవేమే
13. మ్యానమామిండ్లల్ల = మేనమామల యిళ్ళలో
14. నాగెల్లి సారాలు = పళ్ళాలు, తవుకులు
15. నింగాలసెల్లాలు = జరీఅంచు పంచెలు
16. పాంకొల్లు = పావుకోళ్ళు
17. యాష్ట = విసుగు
18. యెలిగేతోటల్ల = వెలగతోటల్లో
19. పీటముడి = నడుంకి గట్టిగా కట్టేముడి
20. ఆడికెల్లి = అక్కడనుండి
21. దుక్కపోతాడోయి = దుఃఖపోతాడోయి
22. ఆరండపడవి = దట్టమైన అడవి
23. కోవులపుట్ట = పాములపుట్ట
24. మాలిములాయె = తెలిసింది, పరిచయమాయె

25. ఆరడి = పోరు, కలహం
26. వొకతాన = వొక తావున
27. కొంటపోయినాడు = తీసుకపోయినాడు
28. బొవంతురాలు = భవనాలు
29. దూపులో = దాహం, వడగాలి
30. పటువల = చిన్నకుండల
31. మావిల్లు = మామిళ్ళు
32. కానుగల్లు = కానుగచెట్లు
33. సాపెన = శాపం
34. ఆరుసుక వత్తము = తెలిసికొని వద్దాము
35. సబ్బండ = అన్నీ, అందరూ
36. గోలిచ్చిన = తిరుగమోత పెట్టిన
37. అందనము = అందలము
38. పారిన = ప్రవహించిన, పాకిన
39. కరునాలవి = కరణాలవి
40. ఆడిదెంత = ఆడుది ఎంత
41. చేండ్లు = చేలల్లో
42. గాయిదులు = జీతగాళ్లు
43. కైకిలేసి = కేకలేసి, అరిచి
44. కకుసాము జేసిండు = కష్టము జేశాడు
45. సేండ్లకు = చేలకు
46. మర్లబడితేను = తిరుగబడితేను, ఎదురుతిరిగితేను
47. కలిసేటి = కలుపులు తీసేటి
48. కుడ్తెన దొడిగింది = బెట్టుగా తొడిగింది
49. సలి అన్నము = చద్ది అన్నము

50. రగుతాలు = రక్తాలు
51. బంకుల్ల = వరండాలల్లో
52. బరిగాలు = సన్నకట్టెలు
53. తపుకుల = పళ్లాలలో
54. పొద్దులు మూకవచ్చే = ప్రొద్దుగ్రుంకవచ్చే
55. యాదిజెయ్యి = గ్యాపకంచెయ్యి
56. పెయ్యి = చర్మం, శరీరం
57. సావులు = దహనసంస్కారం మొ॥
58. మ్యానాలు = మేనాలు
59. పనతి = పడతి
60. ఇగ = ఇక
61. వలెవేగిరంగ = చాలా శీఘ్రంగా
62. దుంకే = దుమికెను
63. గాడీలమీద = బండ్లమీద
64. గొండాలు = మోటబావి తొండములు
65. గొల్యాలు = గొళ్ళెములు
66. మాగ్లా = పని
67. మెనసాము = వ్యవసాయం
68. పన్యాడు = పన్నినాడు

చేపపాటు

జలజల వానగొట్టి । జలది కాలువలెల్ల
జలది కాలువలెల్లెనా । ఓ నాగుల
జలది కాలువలెల్లి । జలబుగ్గబైలెల్ల
జలబుగ్గ బెలెల్లెమ్మో । ఓ నాగుల
జలబుగ్గ బైలెల్లి । గంగాబావులు నిండె
గంగాబావులు నిండెనా । ఓ నాగుల
గంగాబావులు నిండి । గానెన్నినే పారె
గానెల్లి నేపారెమ్మో । ఓ నాగుల
గానెల్లి నేపారి । తుంగామడుగులు నిండె
తుంగామడుగులు నిండెనా । ఓ నాగుల
తుంగామడుగులు నిండె । తూములెల్లా పారె
తూములెలా పారెనా । ఓ నాగుల
యేడుగురు బెస్తాలు । వారైన బైలెల్లి
వలలైన వారు దీసిరే । ఓ నాగుల
వలలైనా వారుదీసీ । యేటికి వారు బొయిరీ
యేటికి వారు బోయిరే । ఓ నాగుల
యేటికి వాల్లుబోయి । వలలైన పడవేసి
వలలైన పడవేసిరే । ఓ నాగుల
వలలైనా పడవేసి । పట్టిగడ్డనా గుంజి
పట్టిగడ్డనా గుంజిరే । ఓ నాగుల
పట్టిగడ్డనా గుంజి । పట్టి బుట్టలో బెట్టి
పట్టి బుట్టలో బెట్టిరే । ఓ నాగుల

పట్టి బుట్టలోబెట్టి । యింటికి వారొచ్చిరి
యింటికి వారొచ్చిరే । ఓ నాగుల

యింటికి వారొచ్చి । అంబల్లు వారు దాగిరి
అంబల్లు వారు దాగిరే । ఓ నాగుల

అంబల్లు వారుతాగి । అంగడికి తర్లిరి
అంగడికి తర్లిరే । ఓ నాగుల

అంగల్ల దుకనాల । వారైన పడవేసిరి
దుకనంల పడవేసిరే । ఓ నాగుల

అంగల్ల తురకోడు । బవుచెడ్డ పోలీసోడు
చేపల ధరలే జేసెనే । ఓ నాగుల

చేపల ధరలాజేసి । కొని మూటను గట్టె
కొని మూటను గట్టెనే । ఓ నాగుల

కొని మూటనుబెట్టి । యింటికే తానొచ్చె
యింటికే తానొచ్చెమ్మో । ఓ నాగుల

తురుకోని తల్లియె । తగని ఆకలి గలది
తగనీ ముసలిది వుండెనా । ఓ నాగుల

పొట్టునేసి రాయబట్టె । పొలుసూల దీయబట్టె
పొలుసూలదీయ బట్టెమ్మో । ఓ నాగుల

మూతి మీసము బాయె । దవుడా చెక్కిలిబాయె
యెగిరీ యేటిలోబడుదునా । ఓ నాగుల

దుంకీ బాయిలో బడుదూనా । ఓ నాగుల

నా గు మ య్యా

కట్లకట్ల కడువ ॥ తుమెదాలో ॥
కాంత నీల్లకుగాను ,,
మెట్ల బాషికి పాయె ,,
నోట్లోగ మెట్టు దిగి ,,
రెండ్లోగ మెట్టుకొచ్చె ,,
రెండ్లోగ మెట్టు దిగి ,,
మూడ్లోగ మెట్టుకొచ్చె ,,
మూడ్లోగ మెట్టు దిగి ,,
నాల్గవ మెట్టుకొచ్చె ,,
నాల్గవ మెట్టు దిగి ,,
ఐదావ మెట్టుకొచ్చే ,,
ఐదవ మెట్టుదిగి ,,
ఆరవ మెట్టుకొచ్చె ,,
ఆరవ మెట్టు దిగి ,,
యేడవ మెట్టుకొచ్చె ,,
యేడవ మెట్టు దిగి ,,
యెనిమిదవ మెట్టుకొచ్చె ,,
యెనిమిదవ మెట్టు దిగి ,,
తొమ్మిదవ మెట్టుకొచ్చె ,,
తొమ్మిదవ మెట్టు దిగి ,,
పదవ మెట్టుకొచ్చె ,,
పదవ మెట్టుకొచ్చి ,,
బుడబుడ బుంగముంచె ,,
బుడబుడ బుంగముంచి ,,

కాలిగుంటలు జేసె	॥తుమెదాలో॥
కాలిగుంటలు జేసి	,,
కాంత జలకములాడె	,,
జలకాలు తానాడి	,,
చీరగట్టూకొనె	,,
చీరగట్టూకోని	,,
చుట్టుముట్టూ జూచె	,,
బుంగ యెత్తంగాను	,,
పణతు లెవ్వారు లేరు	,,
పణతు లెవ్వారు లేగు	,,
పురుషు లెవ్వాగు లేరు	,,
బావివొడ్డున వుంది	,,
బంగారి పుట్టమ్మ	,,
పుట్ట బారజూచినాది	,,
పుట్టమీద నాగుమయ్య	,,
పువ్వుల బంతూలాడు	,,
పువ్వుల బంతి బుద్ధిగాను	,,
కడువెత్తు నాగులయ్య	,,
కడువ పేరు చెప్పేదాక	,,
కడువెత్తనే నేనూ	,,
కడువ పేరు గంగమ్మ	,,
నాపేరే చెలియనయ్య	,,
సుట్టపేరు చెప్పేదాంక	,,
నేనత్తనమ్మ కడువ	,,
సుట్టపేరు సూరీడూ	,,
నాపేరు చెలినయ్య	,,
మారుపేరు చెప్పేదాంక	,,
మర్లదే యీ కడువ	,,
మారుపేరు బీసమాల	,,

మామనే గోతురము	॥తుమెదాలో॥
తరతర జెప్పెదాంక	,,
తరలదె యీ కడువ	,,
తరతర కొప్పులోల్లు	,,
తండ్రినె గోతురము	,,
బావల్లు గలదాన్ని	,,
బాదలొచ్చు నాగులయ్య	,,
బావల్లు యిననియ్య	,,
బాదల్లు రానియ్య	,,
మరుదూలు గలదాన్ని	,,
మాటలొచ్చు నాగులయ్య	,,
మరుదూల యిననియ్య	,,
మాటల్లు రానియ్య	,,
అత్త మామలున్నదాన్ని	,,
అల్లారి వచ్చునయ్య	,,
అత్తమాను లిననియ్య	,,
అల్లరి రానియ్య	,,
తల్లిదండ్రి గలదాన్ని	,,
తలపోతలు నాగులయ్య	,,
తల్లిదండ్రి విననియ్య	,,
తలపోతలు రానియ్య	,,
అన్నదమ్ములు గలదాన్ని	,,
ఆరడొచ్చు నాగులయ్య	,,
అన్నదమ్ముల విననియ్య	,,
ఆరడి రానియ్య	,,
అక్కలు గలదాన్ని	,,
అవుమాన మొచ్చయ్య	,,
అక్కల నిననియ్య	,,
అవుమానం రానియ్య	,,

పాపకారివావ

తెలంగాణలో అక్కా చెల్లెళ్ళ కూతుళ్ళను తమ కూతుళ్ళగానే గౌరవిస్తారు. అక్క కూతుర్ని, చెల్లెల కూతుర్ని వారు పెళ్ళి చేసికోరు. చేసికొంటే మహాపాపమని వారి భావం. అంచేతనే యీ పాటలోని మేనమామ హద్దులు దాటిపోయి ప్రాణాలు పోగొట్టుకొన్నాడు.

రమణి తందాన రమణి తందాన ॥ర॥

గురుగుల బొమ్మల్లు గుల్లలబెట్టి ,,
పట్టుబట్టలు జీరి ! పుట్టలుజేసి ,,
ఆడే బాలలతోటి ! ఆటకెల్లిండే ,,
ఈడుజోడులేదాని ! మల్లమర్లిండే ,,
అమ్మరో ఓయమ్మ ! మమ్ముగన్నాతల్లి ,,
నాతోడ యెవరైన ! పుట్టిన్ర లేదా ,,
కొడుకారొకొడుక ! నాకన్న కొడుకా ,,
నీతోడ యున్నాది ! అక్కపార్వాతి ,,
తొక్కాలు జొన్నల్లు ! కట్టావెసద్ది ,,
ముత్తైమంత గుడ్డల ! పగడమంత సద్ది ,,
అల్లెమల్లెలుదాటి ! హాలేడ దాటి ,,
మేడల్ల కేసిన ! నీడల్లు దాటి ,,
నీడల్ల కేసిన ! నిమ్మల్లుదాటి ,,
ముత్యాలు దాపినా ! మునిగడప దాటి ,,
పగడాలు దాపినా ! పైగడప దాటి ,,
సిరగోనెలాజేటి ! చింతల్లుదాటె ,,

పసుపుతోటలు దాటి । బాటల్లు దాటె ,,
తమ్ము నీ రాక దా । అక్కజూచిందీ ,,
కాల్లకు నీళ్ళిచ్చి । కన్నీరుదీసె ,,
కడుపుల్ల నొప్పాలూ । యెట్లజేతక్కా ,,
పసుపులూయిసిరేటి । పనతి యెవ్వారు ,,
నాకాస బిడ్డరా । నీమేనగోడలూ ,,
కడుపుల్ల నొప్పిలే । కలియూప అక్కా ,,
బిడ్డ రా వో బిడ్డ । బిడ్డ పాపమ్మా ,,
నాకాసతమ్ముడూ । నీ మేనమామా ,,
కడుపుల్ల నొప్పిలే । కలియూపలంట ,,
యెక్కెక్కు మేడాలు । యెక్కిపోయిందీ ,,
మామరావో మామ । నా మేనమామనూ ,,
కడుపుల్ల నొప్పిలే । కలియూప మామా ,,
కలియూప పట్టకా । కొనరెట్టబట్టె ,,
పాపాలు పాపాలు । పాపకారీమామా ,,
పాపాలు మనమేడ । పాసిపోయినవీ ,,
దోసాలు దోసాలు । దోసకర్మాలు ,,
దోసాలు మనయింట్ల । దోసిపోయినవీ ,,
తల్లి పార్వతితోడు । మల్లొస్తమామా ,,
అన్న మల్లయ్యతోడు । మల్లొస్తమామా ,,
అట్లన్న మాటలకు । రెట్టయిడిసిందూ ,,
అన్న రా వోయన్న । అన్నమల్లయ్యా ,,
మనమ్మ తమ్ముడూ । మన మేనమామా ,,
కడుపుల్ల నొప్పిలే । కలియూపలంట ,,
కలియూప బట్టకా । కొనరెట్టబట్టె ,,
పాపాలు పాపాలు । పాపకర్మాలు ,,

పాపాలుఁమనమేడ । పాసిపొయినాయి ॥౮॥
అన్న మల్లయ్య తోడు । మల్లొస్త మామా ,,
అట్లన్న మాటలకు । రెట్టయిడిసిండూ ,,
నువుగట్టె చీరల్లు । నాకియ్యె చెల్లీ ,,
నువుబెట్టె నూమ్నుల్లు । నాకియ్యె చెల్లీ ,,
నువుదొడిగె రవికనూ । నాకియ్యె చెల్లీ ,,
నువ్వుబెట్టె జోడాలు । నాకియ్యె చెల్లీ ,,
నీ తలల పువ్వ్వాలు । నాకియ్యె చెల్లీ ,,
మామగో ఎోమామ । నామేనమామా ,,
కిడుపుల్ల నోప్పిలే । కలియాపమామా ,,
కలియాపబట్టకా । కొనరెట్టబట్టే ,,
పాపాలు పాపాలు । పాపకర్మాలు ,,
పాపాలు మనయింట్ల । పాసిపోయినవీ ,,
మల్లయ్య మండిపడు । మామమాటలకూ ,,
యెర్రని గుడ్లాకు । యెత్తెరగుతాలు ,,
తెల్లన్ని గుడ్లాకు । తెచ్చెరగుతాలు ,,
మేలిమ్ముల్లాగుకుంట । మెడదప్పదీసే ,,

పులి - ఆవు

శ్రీరామరామ చెంద్రుడా । ఇయ్యాలపున్నాము
రేపె పున్నాము ॥ శ్రీ ॥
అమాస యెన్నాడు । మమ్మగన్నాతల్లి ,,
అలికిత్తు నీకడ్ప । అచ్చమల్లెల్ల ,,
పూజిత్తు నీకడ్ప । పువ్వుల పూజల్ల ,,
పున్నాముసాడల్ల । పుట్టె గంగావు ,,
పుడుతానె గంగావు । పురుడనికోరే ,,
పెరుగుత గంగావు । పెండ్లానికోరే ,,
గంగావును కాసేటి । బాలలెవ్వారు ,,
మూడొద్దుల బాలుడు । ముద్దుల బాలుడు ,,
మూడొద్దుల బాలునికి । జీతమెంతాను ,,
దోశెడు ముత్యాల । దోతుల జోడు ,,
అడ్డెడు ముత్యాల । అంగీలజోడు ,,
కుంచెడు ముత్యాల । కుంకుమాపాలు ,,
పిడికాడు ముత్యాల । పిల్లనాగొయ్యా ,,
చేరడు ముత్యాల । చెప్పులాజోడూ ,,
యెక్కరాని గట్లన్ని । యెక్కియెక్కిమేపు ,,
గునుకాచెంచెల్లగడ్డి । గట్టాల్లపొడుగు ,,
గట్టాల్లకెల్లొచ్చె । బొట్లప్రలి రాజు ,,
తిందునె గంగావు । నిన్ను తిందూనె ,,
కొడుకు బసవయ్యతోడు । పాలిచ్చివస్తా ,,
చిడ్డ సుక్కమ్మతోడు । పాలిచ్చివస్త ,,

పులిరాజు గంగావు । బాసలాడంగా ॥శ్రీ॥
ముంగటివచ్చేటి । ముత్యావులారా ,,
మీరందరొస్తిరి । మాయమ్మ యేది ,,
మీయమ్మ పులిరాజు । బాసలాడుతున్నూ ,,
నడుమను వచ్చేటి । నల్లావులారా ,,
మీరందరొస్తిరి । మాయమ్మ యేది ,,
పులిరాజు మీయమ్మ । బాసలాడుతున్నూ ,,
యెనుకను వచ్చేటి । యెర్రావులారా ,,
మీయందరొస్తిరి । మాయమ్మ యేది ,,
మీయమ్మ పులిరాజు । బాసలాడుతున్నూ ,,

వచ్చినే గంగావు । వలెవేగిరానా ,,
నిలిచెనె గంగావు । నిండుపందిట్లో ,,
కూర్చుల చెయిబెట్టి । కుడిరొమ్మ గడిగె ,,
పంచాలసెంబున । ధారావిడిచిందీ ,,
కొడుక బసవయ్యారార । పాలిచ్చిపోత ,,
బాసలాడిన పాలు । నేనొల్లతల్లీ ,,
నీతోటి చెప్పిన । దోసులెవ్వారు ,,
బాసలాడిన పాలు । బండల్ని జిమ్మా ,,
అయ్యయ్యో దేవుడా । అన్యాలమైతీ ,,
బిడ్డ సుక్కమ్మరావె । పాలిచ్చిపోత ,,
మాయన్న తాగడు । నేనూ తాగను ,,
కొడుకూతాగడు । బిడ్డాతాగదె ,,
అయ్యయ్యో జనులార । అయ్యో జనులారా ,,
తల్లికి పిల్లకు । యెవ్వగు పాపిరి ,,
అయ్యయ్యో నాకొడుక । అన్యాలమైతి ,,
కుర్మటోనిచేతుల । దొరుకాకు కొడుకా ,,

కొబ్బారకొడుతాడు । కోతకంపూతాడు ॥ శ్రీ ॥
గాండ్లోని చేతికి । దొరుకాకు కొడుకా ,,
కండైన కడుతాడు । గానుగాడుతాడు ,,
తురుకోని చేతికి । దొరుకాకు కొడుకా ,,
అల్లా అల్లా అంటాడు । మెల్లగ తింటాడు ,,
మాదిగోని చేతికి । దొరుకాకు కొడుకో ,,
చర్మము తీస్తాడు । చెప్పులు చేస్తాడు ,,
కాపోనిచేతికి । దొరుకగ కొడుకా ,,
కడుపైన చూస్తాడు । గడ్డిని వేస్తాడు ,,
నాగండ్లుగడుతాడు । నడుకనుజూస్తాడు ,,
మోటలు గొడుతాడు।మొకమునుజూస్తాడు ,,
అన్నిబుద్ధులుజెప్పి । ఆవు మర్లిందో ,,
అప్పుడు పులిరాజు । బొసలాడిందో ,,
తిందురా పులిరాజు । నన్ను తిందువో ,,
అప్పుడు పులిరాజు । యేమియంటాడు ,,
మెచ్చితి గంగావు । నిన్ను మెచ్చితీ ,,
నీబిడ్డలను గలవ । నీవు పోవమ్మా ,,
వెనుకకు పులిరాజు । వెల్లిపోయిందో ,,
పోతనె పులిరాజు । యేమనంటాడూ ,,
నీయంటి సత్యము । నేనుజూడలేదే ,,
మెచ్చితి గంగావు । నిన్ను మెచ్చీతి ,,
అప్పుడు గంగావు । యింటికొచ్చిందో ,,

గోపిదేవి

గోపికలతో శ్రీకృష్ణుడి కమనీయ సరసాలూ, కామకలాపాలూ మనం వినివిగావు. పురాణాలూ, భాగోతాలూ, వాటి కథలూ, కోలాటం పాటలూ మొదలైనవి మనకు చిన్నతనంలోనే ఆ విషయాల్ని వినిపించినాయి. కానైతే, అవన్నీ పైతరగతులవారికి చెందిన సాహిత్యం. అలాగని కింది తరగతులవాళ్ళు ఆ గాథలనుండి ఆనందం పొందకపోవడం లేదు. అందుకు మీరు చదవబోయే జానపద గేయమే ఉదాహరణ. దీన్ని హరిజన స్త్రీలనుండి సేకరించాను.

ఈ పాటలోని సొగసు యేమిటంటే కథలో పలేలు, చాకలి, మొదలైన స్థానిక వాతావరణం రావడం. అంతేగాదు, మొత్తం పాటలో, దానివర్ణనల్లో, స్థానిక తెలంగాణా తెలుగు నుడికారం వినపడుతుంది.

గొల్లోరి వాడల్ల ॥వుయ్యాలో॥
యాగొపీదేవి ;;
యేగుయేగున లేచి ;;
యేమిండ్లు చేసూ ;;
తానొగ తలకురులు ;;
తాదువ్వు కొనూ ;;
యెండి దువ్వెనతోటి ;;
యెలచిక్కు దీసీ ;;
పగిడి దువ్వెనతోటి ;;
పైచిక్కు దీసీ ;;
రాగి దువ్వెనతోటి ;;
రపి చిక్కుదీసీ ;;

రాలినా వెంట్రుకలకు !! వుయ్యాలో !!
రతునాలు కుచ్చీ ,,
తెగిన వెంట్రుకలకు ,,
తెంపులూ యెదిరేసి ,,
అద్దమోలే కొప్పు ,,
అమిరిచ్చుకోన్లో ,,
ముంతులోలే కొప్పు ,,
మూలలేరు పాటు ,,
పాపట్ల బంగారు ,,
పచ్చల్లు దాపూ ,,
కొప్పులో బంగారు ,,
కుప్పెబంతూలోయి ,,
చెంపనా మతియూలు ,,
సేరుల్లు దాపీ ,,
వెంటికకు వెయినూరు ,,
మల్లెల్లు కుచ్చీ ,,
పాపాట్ల బంగారు ,,
పతుకమ్ము దాపీ ,,
సూరునీ చెంద్రునీ ,,
సూటిగాబెట్టీ ,,
అప్పుడూ ఆ గోపి ,,
యేమిజేసీ నాది ,,
మూలకే యుండేను ,,
ముతియూల సీపురూ ,,
అత్తసూమల దలచి ,,
అరచేతబట్టీ ,,

యేడేడు ఆకిల్లు	॥వ్యయ్యాలో॥
గోపి నూకీనాది	,,
ఆకిట చెతాలు	,,
ఆముల్ల బోసీ	,,
గోపు సెండదెచ్చీ	,,
గోలెముల్ల గనిపీ	,,
అద్దమోలే చెంగు	,,
అరిచేతబట్టి	,,
భూమిమీద సానిపి	,,
ధనిమీద సానిపి	,,
దట్టంగ బెట్టి	,,
అల్లమంత మన్ను	,,
చెంబుల్ల కలిపి	,,
మామనే పండేటి	,,
మల్లెసాలకు	,,
జావలు బండేటి	,,
బంకుల్లు అలుకూ	,,
యారండ్లు బండేటి	,,
ఎదురిండ్లు అలుకు	,,
సముతులు బండేటి	,,
నాటగండ్లు అలుకు	,,
అత్తనే పండేటి	,,
అరుగుల్లు అలుకు	,,
తనుపండే మ్యాడలూ	,,
గంధానతీనే	,,
యేడేడు మ్యాడలూ	,,

తీన దీసీ నాది	॥వుయ్యాలో॥
పగిడీయి జాజుల్ల	,,
కడువల్లు కడిగే	,,
అకిట్ల సక్క౦గ	,,
ముగ్గులేసీనాది	,,
పందిటాపగుడాల	,,
ముగ్గులమ్మా యేసి	,,
ఆకిలీసానిపి	,,
పన్లుదీర్చీనాది	,,
పాయిమీద పిడిచేసి	,,
గాజుకుండ కడిగీ	,,
గాజుకుండా కడిగీ	,,
కలియెసరూ బెట్టి	,,
కడిగెనే బియ్యాము	,,
కలిమి పూవ్వూలో తె	,,
పిసికెనే బియ్యాము	,,
బీరపుప్వాలో తె	,,
వొండెనే బియ్యాము	,,
వొద్దిపూవ్వూలో తె	,,
సబ్బండకూరాలు	,,
సద్దాయి పోలాలు	,,
తానొక్క పవంత	,,
తీర్చుకున్నదిగోపి	,,
వులిపచ్చి పిడకల్ల	,,
పాలుగాసీనాది	,,
పాలుగాసీనాది	,,

పల్లా జేసీనాది ।। వుయ్యాలో ।।
పెరుగు జేసీనాది ,,
యెన్న దీసీనాది ,,
తానొక్క పనంత ,,
తీర్చుకొన్నది గోపి ,,
తెల్లగా తెల్లారు ,,
దేన్నడెల్లీనాడు ,,
బూతకోడిగూసు ,,
బూములు తెల్లారు ,,
బామురోటిగూసె ,,
జగదెల్ల వారు ,,
కంచునే కొండల్ల ,,
మంచెనే దేవు ,,
తానొక్క పన్నెన్ని ,,
తీర్చుకొన్నది గోపి ,,
అత్తనే దెగ్గరకి ,,
మరిపోయినాది ,,
అత్తరావోయత్త ,,
మామగన్నతల్లి ,,
చెప్పరావోయత్త ,,
చెవునందు వెయ్యా ,,
యినూ నాయత్త ,,
యిరుతమ్ముతోడు ,,
తానొక్క పన్నెన్ని ,,
తీర్చుకొన్నా నేను ,,
బర్లకాడి బుద్దులూ ,,

నాకు బుట్టెనత్త	॥ వుయ్యాలో ॥
బర్లకాడి బావలా	,,
నేజూచి వస్తా	,,
బర్లనే పిల్లలా	,,
నేజూచి వస్తా	,,
అత్త రావోయత్త	,,
నన్నుగన్నా తల్లి	,,
గొర్లకాడి బుద్దులూ	,,
నాకుబుట్టెనత్త	,,
గొర్లకాడెర్రన్న	,,
నేనుజూచీవస్త	,,
గొర్లనే పిల్లలా	,,
నేనుజూచీవస్త	,,
వొద్దొద్దు నాగోపి	,,
వదిబుద్దిగాదు	,,
యేమిట్ల కొదువాని	,,
పోతవమ్మా బిడ్డ	,,
గాయిదులకు గాసాలు	,,
గాదెనే మడుగులు	,,
కుక్కలాకూ కూడు	,,
మనకుండె మాడు	,,
యేమిట్ల కొదువాని	,,
పోతవమ్మా గోపి	,,
యెర్ర గొల్లాకులము	,,
యిల్లు యెల్లరాదు	,,

మంకు గొల్లాకులము	॥ భయ్యాలో ॥
మాట్లాడరాదు	,,
ముష్టిగొల్లాకులము	,,
ముచ్చట లాడరాదు	,,
కోటి మాయల వాడు	,,
గోపాలస్వామీ	,,
అష్ట మాయల వాడు	,,
వా కృష్ణస్వామీ	,,
పుట్టినింటి బిడ్డల	,,
బుద్దుల్లు చెరుపూ	,,
అత్తింటి కోడండ్లు	,,
ఆగడము చేయూ	,,
ముప్పాయి ముగ్గురూ	,,
ముష్టిగొల్లా లేమి	,,
అరవాయి ఆరుగురు	,,
అష్ట భార్యా లేమి	,,
తా నొక్కకండ్లల్ల	,,
నువ్వు కండ్లా బడితె	,,
పోంగా చూసునే	,,
రాంగా చూసునే	,,
అత్త చెప్పిన మాట	,,
గోపి వినదమ్మా	,,
సీర సక్కానేమొ	,,
యిడిసేతునత్తా	,,
సీరేమి సక్కనా	,,
సిన్నాలు సక్కనా	,,

రవికె సక్కానేమొ ॥ వుయ్యాలో ॥
యిడిసేశునత్తా ,,
రవికేమి సక్కనా ,,
రంగులు సక్కనా ,,
సొమ్ములు సక్కనేమో ,,
యిడిసేతు నత్తా ,,
సొమ్మేమి సక్కనా ,,
సొగసులు సక్కనా ,,
బొట్టు సక్కానేమొ ,,
తుడిసేతు నత్తా ,,
బొట్టేమి సక్కాన ,,
బొమ్మలు సక్కానా ,,
కోటి వున్నాగాని ,,
గొల్లోల్ల మత్తా ,,
సల్లలమ్మిన దాంక ,,
నాదు మన బతుకు ,,
పెరుగులమ్మిందాంక ,,
పేగ్యాలు లేవు ,,
మత్యానికి నాసల్ల ,,
మూడుగురుగూల్ల త్త ,,
పగుడానికి నాసల్ల ,,
పడిగురుగూల త్త ,,
ఆడవాడా దిరిగి ,,
పెరుగులమ్మాకొస్త ,,
వొద్దుఅన్నాపోత ,,
రద్దు అన్నాపోత ,,

అత్త చెప్పినమాట ॥ వుయ్యాలో ॥
గోపి వినబోదు ,,
బిరబిరా మ్యాడాలు ,,
గోపి దిగీ నాది ,,
యాసికీ యెయినీల్లు ,,
మాగిన సలినీల్లు ,,
బంగారు బాండువల్ల ,,
నీల్లు బెట్టీనాది ,,
కాగే నీల్లల్ల ,,
కలిమి పువ్వా లేసె ,,
మసిలే నీలల్ల ,,
మల్లెపువ్వా లేసె ,,
అడ్డెడు నూనెలు ,,
అంటుకున్నాది ,,
కుంచెడు నూనెల్ల ,,
కురులూపజెప్పే ,,
పన్నెండు నలుగులూ ,,
పట్టి తడిపీనాదీ ,,
ముత్తెమూ గుండెక్కి ,,
ముని జలకమాడి ,,
పగడము గుండుకూ ,,
పై జలకమాడూ ,,
ఓదునము గుండుకూ ,,
ఒడిసినే జలకాలు ,,
వొల్లు వారిందాక ,,
వోరంచు చీర ,,
పెయ్యి వారిందాక ,,

పేరంటు చీరా	॥ వుయ్యాలో ॥
బంగారు కడ్డీల	,,
సీర. గటీనాది	,,
యెండి పట్టూ రవికె	,,
యెన్నలూ మెరియంగ	,,
పచ్చపట్టూ రవికె	,,
పక్కలూ మెరియంగ	,,
కుడుకపట్టూ రవికె	,,
కుతాన తొడిగే	,,
తూర్పున గాలికో	,,
తూనినమ్మా కురులు	,,
పడమటీ గాలికో	,,
పల్లెనమ్మా కురులు	,,
వదనము గాలికో	,,
వడ్డనమ్మా కురులు	,,
అడ్డవోలె కోప్పు	,,
అమిరిచ్చుకోనీ	,,
కోటిసామ్మూలేమి	,,
గోపి బెట్టీనాది	,,
లచ్చె సామ్మూలేమి	,,
లచ్చ కేసీనాది	,,
దానిమ్మ దొడ్లల్ల	,,
దాచండు బెటీ	,,
కలువ దరికండ్లా	,,
కాటికాలు బెట్టీ	,,
కురుసా బొమ్మ సంకు	,,

శ్రీకాంతమామ బొమ్మలు	॥ వ్యాఖ్యాలో ॥
కారినే బొమ్మల్లా	,,
బంగారు బొమ్మా	,,
పన్నినే గాజుల్లా	,,
చిన్నినే గంధాలు	,,
పువ్వులూ బూకాలు	,,
గుప్పుకొన్నాదోయి	,,
గంటము కస్తూరి	,,
చల్లుకొన్నాదోయి	,,
అప్పుడూ ఆ గోపి	,,
యేమి జేసూతాది	,,
యేడు బుడ్డానేమో	,,
కడుగుకొన్నాదీ	,,
బుడ్డల్ల అంబాలి	,,
పోసుకొన్నది గోపి	,,
అప్పుడూ ఆ గోపి	,,
యేమి పన్నూచేసు	,,
నుక్కలాకూ యైన	,,
కుండమూడూ దీసి	,,
గొల్లదీ గాదమ్మ	,,
గొల్ల నిమ్మాపండు	,,
సకాలని గింపాలు	,,
తయ్యారుజేసీ	,,
పొట్టనిండా గోపి	,,
భోజనంబూ జేసి	,,
అంబటీ గుప్పల్లు	,,

తయ్యారు జేసీ || వుయ్యాలో ||
పట్టుబట్టలు చీరి ,,
చుట్టలమ్మాచేసి ,,
ఎదిరింటి యారాల ,,
గంప యెత్తీపోవె ,,
ఎనుదీయ పొద్దుపాయె ,,
నేనెత్త గంపా ,,
సాటింటి యారాల ,,
గంప యెత్తీపోవె ,,
సల్లచెయ్యి పొద్దుపాయె ,,
నేనెత్త గంపా ,,
అత్తమామను దలచి ,,
అరచేత బట్టీ ,,
తల్లిదండ్రిని దలచి ,,
తలకెత్తుకోనీ ,,
తమలపాకువంటి ,,
దరువాజ దాటీ ,,
దొండ్లపండ్లవంటి ,,
దోరనమ్మ్లు దాటి ,,
కజ్జురపండ్లవంటి ,,
గడపల్లు దాటి ,,
మేడల్ల కేసినా ,,
నీడల్లు దాటీ ,,
నీడల్ల కేసినా ,,
నిమ్మల్లు దాటీ ,,
సదువులూ చెప్పేటి ,,

సాలెల్లు దాటే	।। వుయ్యాలో ।।
బాలలూ బాడేటి	,,
బాజారు దాటే	,,
భూంగురా లాడేటి	,,
బొగుడల్లు దాటే	,,
చిర్రగోన లాడేటి	,,
చింతల్లు దాటే	,,
పోచమ్మ గుడి దాటి	,,
బొడ్డురాయీ దాటి	,,
మైసమ్మ గుడిదాటి	,,
మామిళ్లు దాటే	,,
గంటపిప్పలు దాటి	,,
గనమోడి దాటే	,,
గట్టుకూ పారినా	,,
గన్నేర్లు దాటే	,,
పుట్టకూ వారినా	,,
బూతుంబ దాటి	,,
ఎల్లిగడ్డల దాటి	,,
ఎడగడ్డా వాక్కి	,,
పసుపు తోటలు దాటి	,,
బాటల్లు బట్టే	,,
ఆరండ పడవిలో	,,
జోత వున్నది గోపి	,,
చీమన్న చూడనీ	,,
సింగార పడవీ	,,
కాకన్న చూడాని	,,

కారండ పడవీ ॥ వుయ్యాలో ॥
ఆరండ పడవిలో ,,
పోత వున్నాదోయి ,,
గొల్లదీ గాదన్న ,,
గొల్ల నిమ్మాపండు ,,
సక్కనీ ఆ గోపి ,,
పోతా వుండంగా ,,
కోటి మాయాలోడు ,,
ఆ కృష్ణాస్వామి ,,
అష్టనే మాయాలు ,,
అరిచేతలుండే ,,
కోటినే యద్దాలు ,,
గోటిలో యున్నాది ,,
ముప్పయీ ముగ్గురూ ,,
ముష్టి గొల్లాలోయి ,,
అరవాయి ఆరుగురు ,,
అష్ట భార్యాలూ ,,
అందరిని విడిచాడు ,,
గోపినే వెంబాడి ,,
అప్పుడూ దేవుడూ ,,
యెట్ల వస్తాడోయి ,,
వెండి పిల్లనగొయ్య ,,
వెలియంగ బాడు ,,
రాగి పిల్లనగొయ్య ,,
రవ్వడీల బాడు ,,

గోపికో అడ్డాలు ॥ వుయ్యాలో ॥
వస్తవున్నాడోయి ,,
గోపినీ కండల ,,
చూచుకొన్నాడోయి ,,
గోపికో అడ్డాలు ,,
వస్తవున్నాడోయి ,,
తిరుమూటి తీయాటి ,,
చెరుకూలు గొట్టు ,,
కొనుకొచ్చి కొబ్బారి ,,
కుడుకాల్ల గొట్టు ,,
నిలబడు నిమ్మశ్యా ,,
బంతూల గొట్టు ,,
నిలువుమన నువ్వెవరు ,,
నిలువనే నెవరూ ,,
తినుమన నువ్వెపరు ,,
తిన నేనెవరూ ,,
క్రోటి మాయాలోడు ,,
గోపాలస్వామీ ,,
అష్ట మాయలవాడు ,,
ఆ క్రిష్ణస్వామీ ,,
గొల్లదీ గాదన్న ,,
గొల్ల నిమ్మాపండు ,,
ఆడదీ గాదన్న ,,
ఆ వీటి మెరుపూ ,,
యేమిచేతూ నేను ,,
యెందుబోదూ నేను ,,

నోచ్చుకెల్లి జాబాబు	॥ వుయ్యాలో ॥
యియ్య జాలాదోయి	"
సక్కనీ ఆ గోపి	"
జాబాబు యీయాది	"
కోటి మాగ్గాలోడు	"
గోపాలస్వామి	"
అష్ట మాయాలోడు	"
ఆ క్రిష్ణస్వామి	"
అప్పుడూ దేవుడు	"
యేమి అడుగూతాడు	"
యింతసేపూ నాకు	"
జాబాబు యిస్తివీ	"
యిప్పుడూ వో గోపి	"
జాబాబు యియ్యావు	"
అప్పుడూ ఆ గోపి	"
యేమి అంటాదమ్మ	"
మాపటికి రావయ్య	"
మాయాల స్వామి	"
మీ యత్త మీ మామ	"
యెందు బోదుగు గోపి	"
అత్తనే వాడల్ల	"
వలముచ్చ టాడబోవు	"
మామనే వాడల్ల	"
తగూ దిద్దబోవు	"
ఆరుగూరు బావాలు	"
బగ్గ కాడుంటాను	"

యెట్టిన్న నీ మగడు ॥ వ్రుయ్యాలో ॥
యెందు బోతడు గోపి ,,
నా మగడు యెట్టిన్న ,,
గొల్ల మందల నుండు ,,
ఆరుగూరు యారండ్లు ,,
యెందు బోతెను గోపి ,,
ఆరుగూరు యారండ్లు ,,
ఎలమంచ బోతారు ,,
లక్కనే మ్యాడల్ల ,,
నే నొక్కదాన్ని ,,
వచ్చేటి తోవ్వలూ ,,
నాకు జెప్పూ గోపి ,,
చుట్టుముట్టూ గోడ ,,
నటనడుమ లక్కమేడ ,,
లక్కనే మ్యాడల్ల ,,
నే నొక్కదాన్ని ,,
లక్కడ మ్యాడలకాడ ,,
ఈ గూడు దిద్దీ ,,
ఈ గూడు దిద్దికాడ ,,
పచ్చులాదిగువిన్నా ,,
అప్పుడూ దేవుడూ ,,
యేమి జెప్పూతాడు ,,
నామీద మచ్చికాలు ,,
వుండాలె గోపీ ,,
బుద్ధులూ జెప్పిండు ,,
గ్నానాలు జెప్పీ ,,

మరువద్దు గోపీ || వ్రయ్యాలో ||
నేను పోతాగాద ,,
అపుడు గోపీదేవి ,,
యేమి జేసుతాది ,,
గంపనే యెత్తుకొని ,,
బావలొద్దకు పాయె ,,
ఆరుగూరు బావలూ ,,
కండ్లజూచీనారు ,,
రొమ్మూ రొమ్మూగాద ,,
గుద్దుకుంటారోయి ,,
గోపీని జూచేరు ,,
గుద్దుకుంటారోయి ,,
అంబడి గంపాలు ,,
దించుకున్నారోయి ,,
యేమిట్ల కొదుచాని ,,
వస్తిపమ్మా బిడ్డ ,,
ఎట్టిగొల్లా కులము ,,
యిల్లు యెల్లారాదు ,,
మంకుగొల్లా కులము ,,
మాట్లాడారాదు ,,
ముష్టిగొల్లా కులము ,,
ముచ్చట లాడారాదు ,,
బావలకు యిగరాలు ,,
మరి చెప్పుతాది ,,
ఆరుగూరు బావాలూ ,,
యేమి అంటారమ్మా ,,

చక్కనీ బావాలు	॥ వుయ్యాలో ॥
యేమి అంటారమ్మ	,,
ముప్పాయి ముగ్గురూ	,,
ముష్టిగొల్లాలమ్మ	,,
అరువాయి ఆగుగురు	,,
అష్ట భార్యాలమ్మ	,,
అత్తింటి కోడండ్లు	,,
ఆరిడీ పెదుతాడు	,,
పుట్టింటి బిడ్డాల	,,
బుద్దులూ జెరుపూను	,,
వానొక్క కండ్లల్ల	,,
నీవు కండ్లాబడితె	,,
మూకునే మరదలవు	,,
కావమ్మ నీవూ	,,
అప్పుడు బావాలు	,,
యేమి జేసీనారు	,,
అంబల్లు దాగిరీ	,,
సక్కనీ బావాలు	,,
కుక్కలాకూంగాను	,,
గుంటలు గొట్టిరీ	,,
గుంటలు గొట్టిరీ	,,
అంబలు పోసిరీ	,,
సక్కనీ బావాలు	,,
గంపలెత్తీనారు	,,
పదిలామె వో గోపి	,,
వదిలాము తల్లీ	,,

యీ గవోలే పోవు || వుయ్యాలో ||
దోమవోలే పోవు ,,
ఆనొక్క కండ్లు ,,
కండ్లబడావద్ది ,,
గంపలెత్తీనారు ,,
గోపిసీ తోలిరీ ,,
మొగడూ ఎట్టన్న ,,
కండ్లు జూచీనాడు ,,
గుబగుబా రొమ్ములు ,,
గుదుకుంటాడోయి ,,
ది
బావ లడిగీనట్లు ,,
మొగుడడుగూతాడు ,,
మొగనికి యిగురాలు ,,
తాను జెప్పీనాది ,,
సక్కనీ గంపల్లు ,,
ఎట్టన్న యెత్తిండు ,,
గంప లెత్తూర్తోని ,,
మ్యాడ కొస్తాదోయి ,,
తానొక్క మ్యాడల్లు ,,
తాను వచ్చీనాడి ,,
కోటి మాయాలోడు ,,
గోపాలస్వామీ ,,
అప్పుడూ దేముడూ ,,
యేమి జేసూతాడు ,,
తల్లినీ గనకుంట ,,
తాళమందుకోని ,,

సాలన్ని వరాలు	॥ వుయ్యాలో ॥
మొడిబోసినాడు	,,
సీమాల లేనిదీ	,,
సీకలమ్మాకోసీ	,,
రాజ్జాన లేనిదీ	,,
రవికలమ్మాకోసీ	,,
అత్తింటి కోడాల	,,
కొంగు బట్టీనాను	,,
దాని కండెము అయిన	,,
సొమ్మాలూ కొంటాను	,,
కోటినే సొమ్మాలు	,,
తీసుకొన్నాడోయి	,,
లచ్చె సొమ్మాలు	,,
రయపెట్టుకోసీ	,,
పువ్వులూ బూకలూ	,,
గంధమూ కస్తూరి	,,
ఎన్నిచి కొంటాడు	,,
పున్యపూరి బూక	,,
మూడిచ్చి కొంటాడు	,,
మంచినే గంధాలు	,,
వెంటికకు వెయినూరు	,,
మల్లెల్లు కొనూ	,,
యిదరూ వాడానె	,,
బంతులమ్మాబోను	,,
యిద్దరూ గాదానె	,,
బంతులమ్మాకోను	,,

అన్ని దీసూకోని ॥ వుయ్యాలో ॥
మూట గట్టూకోని ,,
కలికి గాంధారి ,,
మాందారి వేళ్ల ,,
సక్కనీ దేవుడూ ,,
వచ్చినాడూసుమ్మ ,,
యీగుడు దిద్దంగ ,,
యీగి వచ్చీనాడు ,,
గోపి రావే గోపి ,,
వలరచ్చ గోపీ ,,
నేనొచ్చె తడవాయె ,,
గడిలు దీయమ్మా ,,
గల్లు గల్లున వచ్చి ,,
గడిలూ దీసే ,,
పుట్టెడమూ జెడగొట్టి ,,
వొత్తులూ జేసిండు ,,
పగడమూ జెడగొట్టి ,,
పంతెలూ జేసిండు ,,
నాలుగూ మూలాల ,,
కానదీయూ లోయి ,,
సక్కనీ దేవుడూ ,,
తానమూ చేపిచ్చి ,,
చీరెలు రవికెలూ ,,
కట్టిపిచ్చీనాడు ,,
లచ్చనే సొమ్ములూ ,,

రయ పెట్టినాడూ ॥ వుయ్యాలో ॥
కోటి సొమ్ములనేమి ,,
గోపి పెటీనాది ,,
పువ్వులూ బూకాలు ,,
గుప్పుకున్నది గోపి ,,
గంధమూ కస్తూరి ,,
చల్లుకున్నది గోపి ,,
అప్పుడూ ఆ గోపి ,,
యేమి జేసూతాది ,,

నిలువూ టద్దంలో ,,
సూసుకొనే గోపి ,,
కిలకిలా తాను ,,
గోపి సవ్వినాది ,,
సవ్వికోనీ గోపీ ,,
చిన్నబోయీనాది ,,
చిన్నబోయీనాది ,,

పొన్న బంతీవోలె ,,
వాడిపోయీనాది ,,
ఆడుమల్లేవోలె ,,
జారిపోయీనాది ,,
సామయెనూవోలె ,,
నవ్వబోదూ గోపి ,,
మురియబోదూ గోపి ,,

కోటిమాయాలోడు ,,
గోపాలస్వామీ ,,
అష్ట మాయాలోడు ,,

ఆ క్రిష్ణస్వామీ ।। వుయ్యాలో ।।
యింతసేపూ నువ్వు ,,
నవ్వుకున్నవు గోపి ,,
యెందుకూ వో గోపి ,,
చిన్నబోయినావు ,,
చిన్నబోయిన సుద్ది ,,
నాకు జెప్పరాద ,,
యేడునే వరాలు ,,
సొమ్మ డెచ్చినావు ,,
ఆ సొమ్మలన్నిను ,,
ధరియించుకొన్నాను ,,
వేలుకూ వుంగరాము ,,
లేదయ్య స్వామీ ,,
నీ చేతి వుంగరాము ,,
నా చేతికీ బెట్టు ,,
అప్పుడూ దేముడూ ,,
యేమి అంటాడమ్మ ,,
నాయి వుంగరమేమి ,,
వొద్దులే గోపీ ,,
యింతకన్నా మంచిది ,,
మరి తెస్త నేనూ ,,
నాది నే వుంగరాము ,,
మాయ లుంగరాము ,,
యెవరన్న జూచేరు ,,
గురుతునే బట్టుకు ,,
తెల్లందాకా నేను ,,

వేలుకు బెట్టూకుంట	॥ వుయ్యాలో ॥
పొద్దందాక నేను	,,
పీటమ లా గాద	,,
పీటముల్ల నేను	,,
దాచుకుంటా గోపి	,,
అప్పుడూ దేవుడూ	,,
చేతి కిచ్చీనాము	,,
నవ్వుకుంటా గోపి	,,
చేతికో బెట్టుకోని	,,
ఆకునా గడిసేపు	,,
ఆటలాడీనారు	,,
పోకనా గడిసేపు	,,
పొంది వున్నారోయి	,,
సున్నాన గడిసేపు	,,
జూదమాడీనారు	,,
కలసి మెలసీ వారు	,,
కలెనిద్ర బొయినారు	,,
తెల్లగా వెల్లారె	,,
దేము డెల్లూతాడు	,,
పోతనమ్మా గోపి	,,
నేను బోతానమ్మ	,,
అమ్మగాదా గోపి	,,
వుంగార మియ్యవే	,,
తల్లిగాదా గోపి	,,
వుంగార మియ్యావె	,,
పోతాను నేనైన	,,

పొద్దుపోతది గోపి	॥ వుయ్యాలో ॥
చీరలాడీవంటె	,,
యేమి జెప్పూకుందు	,,
రవికలాడీవంటె	,,
యేమి జెప్పూకుందు	,,
సొమ్ములాడీవంటె	,,
యేమి జెప్పూకుందు	,,
రంకు జేసిందాన	,,
బొంక నాలావేమె	,,
రంకేడ జేసీని	,,
గోపాలస్వామీ	,,
నాతోడి జేసింది	,,
రంతులూగావే	,,
సక్కనీ దేముడూ	,,
యేమంటడమ్మా	,,
మ్యాన మామిండ్లల్ల	,,
పెండ్లిల్లయితే	,,
నాగెల్లి సారాలు	,,
నాకు బంపీనారు	,,
నాగెల్లి సొమ్ములూ	,,
నాకు బంపీనారు	,,
సక్కనీ దేవుడూ	,,
చెప్పుకున్నాడేమి	,,
నింగాల సెల్లాలు	,,
నిండ గప్పీనాడు	,,
పాదాన బంగారి	,,

పాంకొల్లు వేసీ ।। వుయ్యాలో ।।
వస్తనమ్మా గోపి ,,
మల్లొస్త నేనూ ,,
బుద్దులూ జెప్పిండు ,,
గ్నానాలు జెప్పిండు ,,
సక్కనీ దేవుడూ ,,
బైలు జల్లీనాడు ,,
అప్పుడూ ఆ గోపి ,,
యీడ వున్నాదోయి ,,
దరువాజ సేరాలు ,,
పట్టుకున్నాదోయి ,,
పొడిసే పొద్దోలె ,,
నిలబడ్డాదేమి ,,
లక్కనే మ్యాడల్లు ,,
యెల్లుతున్నాడమ్మ ,,
పాపకారీ ముల్లు ,,
దోసకారీ ముల్లు ,,
బంగారి సెల్లలాడు ,,
ముల్లు దట్టీనాది ,,
అయ్యయ్యో వో గోపి ,,
అన్యాల మేమీ ,,
యేమిచేతూ నేను ,,
యెందు బోదూ నేను ,,
కేపల్లెవాడకు ,,
దొంగనైతీ నేను ,,
ఆవులా పిండేటి ,,

యూల లయ్యాపోయె || వుయ్యాలో ||
లేగలా యిడిసేటి ,,
పాదు దాటిపోయె ,,
అమ్మగాదా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
యెవరన్న చూసేరు ,,
గురుతునే బట్టేరు ,,
కట్టి కొట్టంగాను ,,
కండ్లనే జూచేవ ,,
అమ్మగాదా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
దర్వాజ సేరాలు ,,
పట్టుకున్నా దేమి ,,
యిక్కడ దేవుడూ ,,
యాష్టపడంగా ,,
కిలకిల్ల నవ్వుకుంట ,,
నిలబడ్డాదోయి ,,
అమ్మగాదా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
తల్లిగాదా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
రేపల్లెవాడల్ల ,,
దొంగనంటా నేను ,,
కట్టేసి కొట్టంగ ,,
కండ్లనే జూచేవ ,,
యెన్ని అన్నాగాని ,,

తియ్యబోదు గోపి ॥ వుయ్యాలో ॥
అమ్మగాదా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
కాల్మొక్కతా గోపి ,,
ముల్లుదప్పాదియ్యి ,,
నవ్వుకుంటా గోపి ,,
ముల్లుదప్పా దీసె ,,
కోటి మాయాలోడు ,,
గోపాలస్వామి ,,
అష మాయాలోడు ,,
ఆ క్రిష్ణస్వామి ,,
బంతినే తోట్లల్ల ,,
తింపకపోనా ,,
బావకు మర్దల్ని ,,
బాపకాపోనా ,,
యెలిగే తోట్లల్ల ,,
తింపకపోనా ,,
యారండ్లకూ నీకు ,,
పాపకాపోనా ,,
మొగిలీ తోట్లల్ల ,,
తింపకాపోనా ,,
మొగనికో పెండ్లానికి ,,
పాపకాపోనా ,,
ఆకునే తోట్లల్ల ,,
నేను తింపుతాను ,,
అత్తకూ మామకూ ,,

పావుతానే గోపి ॥ వుయ్యాలో ॥
చెరుకూ తోటల్లొ ,,
నేను తింపుతాను ,,
చెల్లెండ్లకూ నీకు ,,
పాపు తానే గోపి ,,
కక్కసము మాటలూ ,,
దేవు డంటూడోయి ,,
చిన్న బోయీనాది ,,
పొన్న బంతీ వోలె ,,
ఆరిపోయీనాది ,,
ఆడిమల్లేవోలె ,,
సక్కనీ దేవుడూ ,,
యాడికొచ్చీనాడు ,,
రేపల్లెవాడల్ల ,,
కృష్ణు డొచ్చీనాడు ,,
అప్పుడూ దేవుడూ ,,
యేమి జేసీనాడు ,,
బంగారి సింగారి ,,
పంచె గట్టీనాడు ,,
నెత్తికీ దొక్కాటి ,,
పంచె గట్టూకోని ,,
పుట్టనే గొంగల్లు ,,
కొప్పెర్ల బెట్టీ ,,
కోలా కళ్ళు ,,
చేతుల్ల బట్టీ ,,
అప్పుడూ దేవుడూ ,,

యాడి కొచ్చీనాడు ॥ వుయ్యాలో ॥
సక్కనీ ఆ గోపి ,,
డెగ్గి కొచ్చీనాడు ,,
అప్పుడు వార్త ,,
యాడవున్నాదోయి ,,
గొల్లదాన గొల్లదాన ,,
పేద గొల్లాదాన ,,
రేపల్లెవాడల్ల ,,
నేను వుంటీగాద ,,
వూరుకో పాటేల్ను ,,
నేనుగానేమే ,,
నాతాన కొడనాడు ,,
మంద దోలారాద ,,
అప్పుడూ వార్త ,,
యేమి అంటాదమ్మ ,,
కాల్మొక్క పటేల ,,
మంద పంపూతాను ,,
మందివోలే నేను ,,
బత్తెమూ యియ్యాను ,,
పై కర్చుకూ నేను ,,
పైసాలు యియ్యాను ,,
కాల్మొక్క పటేల ,,
వొద్దనే వొద్దూ ,,
రేపల్లెవాడలకు ,,
పాటేలునూ గాన ,,
నిన్నాటి రాతిరీ ,,

లక్ష్మనే మ్యాడల్లె	।। వ్రయ్యాలో ।:
కృష్ణుడూ గోపినీ	,,
బంతు లాడీనారు	,,
నాతీ నొకనాడు	,,
మరి తోలరాదా	,,
అప్పుడూ వా ర త్త	,,
యేమి చేసీనాది	,,
మూలకూ వుండేటి	,,
కుంచెమంతా కట్ట	,,
సక్కనీ వా ర త్త	,,
సీపురూకట్టాలు	,,
సీపురూ కట్టాలు	,,
అంచుమన్నాదోయి	,,
యేమి దెబ్బలుగాద	,:
కొడుతవున్నాదమ్మ	,,
కొట్టి కొట్టీగాద	,,
యూష్ట లొచ్చీనాయి	,,
దెబ్బ లేమీ తాను	,,
తలగనియ్యాడోయి	,,
అప్పుడూ ఆ గోపి	,,
యేమి అంటాదమ్మ	,,
కడుపుగాల పటేలు	,,
యేమి జూసీనాడు	,,
అప్పుడూ పాటేలు	,,
యేమి అంటాడమ్మ	,,
గొల్లదాన గొల్లదాన	,,

పేద గొల్లాదాన	।। వుయ్యాలో ।।
నా దొక్క కడుపులు	,,
కాలమంటా వేమె	,,
ఇడిపిచ్చు గొల్లదాన	,,
దాని పీటముడి	,,
కృష్ణునీ చేతులదె	,,
మాయలుంగు రాము	,,
వున్నదో లేదోను	,,
చూడు గొల్లాదాన	,,
అప్పుడూ వార త్త	,,
బిరబిర పీటముడి	,,
బిరబిర పీటముడి	,,
యిడిపిచ్చీనాది	,,
కృష్ణునీ చేతులది	,,
మాయలుంగు రాము	,,
సక్కను ఆ యత్త	,,
కండ్లు జూచీనాది	,,
అంతకూ యెక్కువగ	,,
దెబ్బలూ గొడుతాది	,,
రంకు చేసినదాన్ని	,,
యింట్లో వుంచూకొంటె	,,
తోకకూ తొంబాయి	,,
దండుగా యేసేరు	,,
యిట్లు జెప్పీనాడు	,,
బైలు యెల్లీనాడు	,,
ఆడికెల్లీ గోపి	,,

యేమంటా బలుకు	।। వుయ్యాలో ।।
అత్త గాదోయమ్మ	,,
నన్ను గన్నాతల్లి	,,
అత్త జెప్పిన మాట	,,
నేను వినకపోతి	,,
వుట్టుకిచ్చినవోడ	,,
వువ్వులా వారుడా	,,
నా వూజ పలమూలు	,,
యింతె వుండేనేమొ	,,
రాత రాసినవోడ	,,
అరి బ్రెమ్మదేవా	,,
రాత రాల్లాపాలు	,,
రాసీతివా నీవు	,,
మాయి పాతించాన	,,
మంతరాసానీ	,,
మాయేడ పాతావు	,,
మమ్మలా పాతకా	,,
గోడుగోడున గోపి	,,
దుఃఖ పోతాగేమి	,,
మ్యాడలా బయటికీ	,,
మెడబట్టి గెంటగా	,,
యేడ్చుకుంటా గోపి	,,
దారి బట్టీనాది	,,
అంతకన్నా ముందు	,,
యెవ్వరూ పోయిరీ	,,
సక్కనీ దేవుడూ	,,

యేమి జేసీనాడు ।। వుయ్యాలో ।।
భావలా దెగ్గరికి ,,
మరిపోయినాడూ ,,
అత్త నడిగీనట్లు ,,
బావ ల్నడుగూతాడు ,,
రంకు జేసినదాన్ని ,,
యింట్ల వుంచూకొంటె ,,
తోకకూ తొంబాయి ,,
దండుగా యేసేరు ,,
బర్లను గొట్టెటి ,,
కోలకట్టెలనోయి ,,
ఆరుగురు భావాలు ,,
ప్రాందుకుంటారోయి ,,
బర్ల జంపీనట్లు ,,
చంపుతున్నారోయి ,,
కొటికొటి భావాలు ,,
యిడిచిపెట్టూతారు ,,
మాకు యెరకాలేదు ,,
మొగడున్నాదాన ,,
మొగనిదెగ్గర కేమి ,,
నూకి పెట్టీనారు ,,
మొగనికి దగ్గట్లు ,,
చెప్పుచున్నాడోయి ,,
కోపగొండీగావ ,,
ఎట్టన్న యున్నాడు ,,
గొర్లనూ గొట్టెటి ,,

కోల కట్టేలోయి	॥ వుయ్యాలో ॥
గొర్ల జంపీనట్లు	,,
చంపుతున్నాడోయి	,,
రంకు జేసినదాన్ని	,,
యింట్ల వుంచూకొంచె	,,
తోకికూ తొంబాయి	,,
దండుగా యేసేరు	,,
అప్పుడు ఎట్టిన	,,
యేమిజేసీనాడు	,,
నాకు గాదా యేమి	,,
గురుతులూ లేవాని	,,
సక్కనీ ఎట్టిన్న	,,
యెల్లగొట్టీనాడు	,,
ఆడికెల్లిగాద	,,
ఎందు బోతాదమ్మ	,,
వెలిగే తోటల్ల	,,
పోతవున్నాదమ్మ	,,
వెలిగే నీడల్ల	,,
కూచున్నాదోయి	,,
కొంకిరీ కట్టెలూ	,,
చేతబట్టీనాడు	,,
పండ్లనే గంపాలు	,,
పట్టుకున్నాడమ్మ	,,
వెలిగే నీడల్ల	,,
దేముడొచ్చీనాడు	,,
చెట్టు చెట్టుకు గాద	,,

తిరిగినట్లే గాద	॥ వుయ్యాలో ॥
చెట్లా పండ్లనూ	,,
తెంపినట్లుగాద	,,
గోపినే డెగ్గరికి	,,
జేరవచ్చినాడు	,,
యేమేమె వో గోపి	,,
యీడ వున్నావేమె	,,
మొన్ననే రాతిరీ	,,
లక్ష నేమ్యాడల్ల	,,
కృష్ణుడూ నువుగూడి	,,
బంతులూ ఆడంగ	,,
పూరుకొనే నేమి	,,
పండ్లవొన్నీగాద	,,
మీరు యిద్దారూనూ	,,
తినేటందుకేమి	,,
నీ నీడలూ పడి	,,
పండ్లు యెల్లకపాయె	,,
అప్పుడూ దేవుడూ	,,
అట్ల అంటాడమ్మ	,,
తోటనే బయటికి	,,
నూకి పెట్టినాడు	,,
యేడున్నకుంటా గోపి	,,
అర్సుకుంటా గోపి	,,
మొగిలీతోటల్ల	,,
తిరుగుతున్నాదోయి	,,
బంతినే తోటల్ల	,,

తిరుగుతున్నాదోయి ।। వ్రయ్యాలో ।।
ఆకునే తోటల్ల ,,
తిరుగుతున్నాదోయి ,,
మల్లెనే తోటల్ల ,,
తిరుగుతున్నాదోయి ,,
చెరుకునే తోటల్ల ,,
తిరుగుతున్నాదోయి ,,
గోడుగోడున గాద ,,
దుక్కపోతాదోయి ,,
గోటనే కన్నీరు ,,
తీసుకుంటాదమ్మ ,,
సక్కనీ ఆ గోపి ,,
యెందు బోతాదమ్మ ,,
ఆరండ పడవిలో ,,
యేమి వున్నాదోయి ,,
పన్నెండు వూడలా ,,
పటమట్టి చెట్టు ,,
చెట్టుకిందా గాద ,,
యేమి వున్నాదమ్మ ,,
గోవులాపుట్టా ,,
గోరి వున్నాదమ్మ ,,
సక్కని ఆ గోపి ,,
కండ జూసీనాది ,,
పుట్టలో మకాము ,,
పులి పెట్టీనాది ,,

తల్లి లేదూ నాకు ।। వుయ్యాలో ।।
తండ్రి లేదూ నాకు ,,
గోవులా పుట్టలో ,,
కోడే నాగన్న ,,
నాకునే కాటేస్తే ,,
చెల్లిపోతా తండ్రి ,,
సక్కనీ ఆ గోపి ,,
పుట్టలా మీదపడె ,,
సక్కనీ దేవునికి ,,
మాలిమి లాయె ,,
కోటి మాయాలోడు ,,
గోపాలస్వామీ ,,
అష్ట మాయాలోడు ,,
ఆ కృష్ణస్వామీ ,,
పుట్టినింటి బిడ్డాల ,,
బుద్ధూలు జెడుపూ ,,
అ తింటి కోడండ ,,
ఆరడీ పెడుతాడు ,,
అప్పుడూ దేవుడూ ,,
యేమి పాటలు బాడు ,,
పిల్లనా గొయ్యాల ,,
పాట బాడూతాడు ,,
నాగసారమ్మ ,,
పాట బాడూతాడు ,,
అ తింటి కోడాలు ,,
ఉ త్తమూరాలూ ,,
కోపాన తాపాన ,,

పండుకున్నా దేమి ॥ వుయ్యాలో ॥
సక్కనీ నాగన్న ,,
కాటుతా యివ్వడూ ,,
సక్కనీ దేవుడూ ,,
యేమి జేసీనాడు ,,
తల్లి గానాకుండ ,,
తాళమంచూతోని ,,
సాలన్ని వరాలు ,,
వడిని పోసీతోని ,,
అడ్డెడొందూతోని ,,
సద్దె గట్టూతోని ,,
సాకలోసీవోలె ,,
మూట గట్టూతోని ,,
ఆరండ పడవిలో ,,
దేవుడొచ్చీనాడు ,,
గోపినీ నై తేను ,,
కండ్లజూచీనాడు ,,
మూటలూ వొకతాన ,,
పెట్టుకున్నాడేమి ,,
రెండు సంకల్లోన ,,
చేతు లేసీనాడు ,,
సక్కనీ గోపీని ,,
లేపుకున్నాడోయి ,,
తొడలమీద గోపినీ ,,
కూసుండ బెట్టుకొని ,,
అప్పుడూ దేవుడూ ,,

యేమి అంటాడమ్మ	।। వుయ్యాలో ।।
అయ్యయ్యో ఎో గోపి	,,
అన్యాలమేమీ	,,
ఆరు నెలలూ పాయె	,,
నేనుగాదా లేను	,,
బర్ల మేపుటకేమి	,,
పోయినానే నేను	,,
అమ్మగాదా గోపి	,,
నేను లేనమ్మా	,,
యెవ్వరూ ఆగమ్మ	,,
చేసిరమ్మా నిన్ను	,,
మొగడూ చేసెనా	,,
బావల్లు జేసిరా	,,
మంచీది ఎో గోపి	,,
మనసులో వుండనీ	,,
అత్తకూ మామకూ	,,
నేనే గలిపేను	,,
బావలకు మరదలికి	,,
నేనే గలిపేను	,,
నీయొక్క మొగనికీ	,,
నేనే గలిపేను	,,
బంగారు వుంగరాము	,,
చేతబట్టీనాడు	,,
తలిసితే దేవునికి	,,
దామగుండమోయి	,,
సోమనాలా బాయి	,,

ఆడగలిగీనాది	॥ వుయ్యాలో ॥
సోమనాలబాయికీ	,,
కొంట పోయినాడు	,,
ముద్దుగా తానాలు	,,
చేపిచ్చినాడూ	,,
చీరాలు రవికెలూ	,,
కట్టిపిచ్చీనాడు	,,
పంచామృతాలూ	,,
పాలనే కడియాలు	,,
పొట్టనిండా గోపి	,,
బోంచేసినాది	,,
తలసితే దేవునికి	,,
దామగుండామోయి	,,
అప్పుడూ దేవుడూ	,,
యేమి జేసీనాడు	,,
మిద్దెలూ మేడాలు	,,
బొవంతురాలూ	,,
ఆరుగూరు బావాలు	,,
వున్నట్టె గాదా	,,
ఆడికెల్లి దేవుడూ	,,
యాడికొచ్చీనాడు	,,
రేపల్లెవాడాకు	,,
దేవుడొచ్చీనాడు	,,
గొల్లదాన గొల్లదాన	,,
పేద గొల్లాదాన	,,
యేమి పాపాము	,,

మేము చేసీనామె	॥ వుయ్యాలో ॥
నీకునే గాదానె	,,
మా వొక్క పిల్లాను	,,
యిచ్చేది లేకుండె	,,
రేపల్లెవాడాకు	,,
పాటలు యెవ్వాడె	,,
పాటలు యెవ్వాడు	,,
పట్టువా రెవ్వరే	,,
మేకలా గుంపులూ	,,
నేను గొట్టూగోని	,,
గొర్లా గుంపులూ	,,
నేను గొట్టూగోని	,,
ఆరండ పడవికి	,,
నేను పోయీనానె	,,
అక్కడా పోలికే	,,
నాకు దొరికీనాది	,,
రేపల్లెవాడలకు	,,
పాటలు యెవ్వాడో	,,
నా యెదురూంగా	,,
తీసుకారమ్మాని	,,
తీసుకారమ్మాని	,,
కూత బెడుతాడమ్మ	,,
కూత పెడుతాడమ్మ	,,
బొబ్బల్లు పెడుతాడు	,,
ఆయన మాటలకేమి	,,

జాబాబు లేకుంట	॥ వుయ్యాలో ॥
జాబాబు లేకుంట	,,
నిలబడ్డారోయి	,,
ఆరుగురు బావాలు	,,
మొగడు ఎట్టున్నా	,,
గజ్జగజ్జాగాద	,,
వనుకుతున్నారోయి	,,
అత్తనే మామనే	,,
వనుకుతున్నారోయి	,,
అందరిని గాదానె	,,
తీసుకున్నాడమ్మ	,,
ఆరండ పడవికో	,,
తోలుకొచ్చినాడు	,,
ఆరుగురు యారండ్లకు	,,
సాలెలూ సీరలూ	,,
ఆరుగురు బావలకు	,,
పాగలూ సెల్లాలు	,,
అత్తకూ మామకూ	,,
సారె సీరలు గట్టి	,,
సక్కనీ గోపిగో	,,
సారె సీరలు బోసి	,,
సారె సీరలు బోసి	,,
సమధానము జేసి	,,
సమధానమూ జేసి	,,
సాగదోలుతాడు	,,
వారినే మ్యాడలకు	,,

వాల్లనూ దోలిండు	॥ వుయ్యాలో ॥
తనొక్క మ్యాడల్లె	,,
తాను బోయినాడు	,,
ఆలు మొగలను గలిపె	,,
ఆదర్న రాజూ	,,

జాజిరి పాప

కర్ణపోల్ల సారలకోడె
కాల్ దువ్వి లెంకాగోరె
వెంకోని ఆవులు దెంకపోయె
మావోల్ల ఆవూలు దుర్గాలెక్కి
దుర్గాలెక్కి దూపులు గొనె
గజ్జల కుంటాకు నీల్లకు పోతే
గడ్డమీది పెద్దమ్మ గదిరించిపెట్టె
అప్పుడె నా గుండె జల్లుమనె

జల్లుమన్నతాన మల్లెలు రాలె
మల్లెమా దేవి తోటబెట్టె
తోటలో వున్నాది గుబ్బాల పడుచు
గుబ్బాల పడుచుకు దెబ్బాల రవికె

జాజిరి జాజిరి జాజిరి పాపా
జాజిరి పాడవె గాజుల పాపా

అల్లోమల్లో రాముల దండ
దండ గాదురా దామెర మొగ్గా
మొగ్గ గాదురా మోదుగనీడా
నీడ గాదురా నిమ్మాలబావీ
బావి గాదురా బాసంత పువ్వు
పువ్వు గాదురా గుమ్మాడిపండూ

కావమ్మా కోకిల

అమ్మా నేవేం జేతునే। నా కొమ్మా కోకిల రాయె ॥ అ ॥

పడమూటి కే లొక్క పారభోగము దొచ్చి
పరశూరాముని తోడి సరసామాడీ పాయె ॥ అ ॥

తూరూపు కేలొక్క తుమ్మేదాలూ వచ్చి
అదర జొన్నా శేను చెదరాగొట్టీ పాయె ॥ అ ॥

ముద్దూ తులశమలోని ముచ్చటాడ నేనుబోతే
ఆరు తుపాకులేసి దంచీ వొండుమాని ॥ అ ॥

పచ్చిజొన్నలు దెచ్చి పటువల నానబోస్తే
మరిశీ నిద్రలుబోతె తడిశీ మొలకాలెల్లె ॥ అ ॥

నెల్లూరి గుట్టులు

నెల్లూరి గుట్టుల్ల । నెలబొడిచి రాంగా ॥ న ॥

అమ్మ నాకు మనసాయె । ఆ సందమామా ॥ అ ॥

పాకేటి సందమాను । పట్టా మన వశమా ॥ పా ॥

వనగండ్లు పొయిబెట్టి । వండ మనవశమ ॥ వ ॥

నీల్లాటి బుగ్గాను । నిలువ మనవశమ ॥ నీ ॥

పాలమీదీ పొంగు । పట్ట మనవశమ ॥ పా ॥

బండి గొట్టెటోడు । పరిదేశి కొడుకే ॥ బం ॥

పరిదేశి కిందాయె । బండిమీదాయె ॥ ప ॥

చూడండి ప్రజలార । పరిదేశి బతుకూ ॥ చూ ॥

శెర్లకోల కిందాయె । శేతులు మీదాయే ॥ శె ॥

చూడు సవితీ నువ్వు । సచ్చిన దుక్కములేదు ॥ చూ ॥

యేడు పిల్లలకోడి । చచ్చిననాడూ ॥ యే ॥

యెలలేని దుక్కాలు । యేరులై పారు ॥ యె ॥

మామిల్లు బూసిన । కాలమ్మా చూడూ ॥ మా ॥

మర్మాన్న బిడ్డలావి । మాటల్లు జూడూ ॥ మ ॥

కానుగుల్లు బూసిన । కాలమ్మా జూడే ॥ కా ॥

కన్నతల్లి బిడ్డాల । గంబీరము జూడు ॥ క ॥

యెంచక వేడియిల । పంచపాండవులూ ॥ యెం ॥

కొంచపు రాజులొద్దా । కొలువూలున్నారే ॥ కొం ॥

ఆల్ల నడుమ వొంపిల్లన । మారాజు కొలువున్నడు ॥ ఆ ॥

వాశన్న పువుదోట । దానిమ్మ వనమె ॥ వా ॥
కాల్లుబోతె పోయెగానీ । సొచ్చుదున తోట ॥ కా ॥
చెయ్యిబోతె పోయెగానీ । తెంపుదున పువ్వాలు ॥ చె ॥
తలబోతె పోయెగానీ । ముడుసూదున పువ్వులూ ॥ త ॥
ఆ పువ్వులు ముడుసుకోనీ । యింటీకి నేనుబోతే ॥ ఆ ॥
యింటికాడి యిల్లాలు ।పువ్వులేడివి యనునే ॥ యిం ॥
బాపసి వాడలలేదు । బాజార్లలేదూ ॥ బా ॥
బాలుడా యీ పువ్వులు । యాడా దెచ్చీనవు ॥ బా ॥
క్రోమటివాడల లేదు । గొందీల లేదూ ॥ క్రో ॥
గోవిందా యీ పువ్వులు । యాడా దెచ్చీనవూ ॥ గో ॥
సాకలివాడల లేదు । సందుల్ల లేదూ ॥ సా ॥
సరసుడా యీ పూలు । యాడా దెచ్చీనవూ ॥ స ॥
మాదిగవాడల లేదు । మందిలో లేదూ ॥ మా ॥
మాదేవ యీ పూలు । యాడా దెచ్చీనవూ ॥ మా ॥
పట్టుచీర గట్టుకోనీ । పట్నమెల్లిపోవంగ ॥ ప ॥
పట్టజాలక మనసు । తెత్తిగద పువ్వులూ ॥ ప ॥
వన్నెచీర గట్టుకోని । వలపూతో పోవంగ ॥ వ ॥
వోర్వజాలక మనసు । తెత్తిగద పువ్వులూ ॥ వో ॥
తెల్లచీర గట్టుకోనీ । తెలివీతో పోవంగ ॥ తె ॥
తెలువజాలక మనసు । తెత్తిగద పువ్వులూ ॥ తె ॥
చిన్నన్న నువ్వారార । సీమ సొదారీ ॥ చి ॥
నడిపన్న నువ్వారార । నంటికళావ ॥ న ॥
పెద్దన్న నువ్వారార । పేరుగల్లావాడ ॥ పె ॥

మాలగంగ

మోహాలూ ప్రేమలూ మనందరికీ తెలిసినవే. కంటికి నచ్చిన వస్తువు కావాలని ప్రతిచారూ కోరతాను. ఈ పాటలోని రాంరెడ్డి గూడా అలాగే కోరుతాడు. కేవలం మేడలు చూసి నంత మాత్రాన్నే ఆ మేడలో అపురూప సుందరి వుండి వుండాలని వూహించుకొంటాడు. నిజానికి మాలగంగు అంత బంగారిబొమ్మే.

తనకు భార్యా పిల్లలున్నారు. ఐనా గంగును మోహించి, ఆమె జీవికి తన జీవి అడ్డం అంటూ చెప్పి ఆమెతో సంభోగించుతాడు. కానుగుల కట్టమీది మగడు యెట్టన్న అనుమానించి ఆమెను చంపుతాడు.

ఈ కథలోని అపూర్వమైన విశేష మేమంటే, ఇది వరకు మనం భర్త చనిపోతే భార్య సహగమనం చేసిందని విన్నాం. కాని యీ కథలో అలాగాదు. రాంరెడ్డి తాను ప్రేమించిన గంగు కాటిమీదనే కాలిపోతాడు. అలా జీవికి జీవిని యిచ్చాడు.

మొదట్లో మామూలు నేరస్తుడిలాగా మనకు అగు పించినా చివరకు మహాత్యాగిగా వీరుడుగా చనిపోతాడు.

యీ కథలో పూర్వకాలంనాటి ఆచార వ్యవహారాలు కొన్ని మనకు తెలుస్తాయి.

బంటువాడ బంటువాడ	॥ తుమిదియ్యాలో ॥
బాలచిన్ని బంటువాడ	,,
డెబ్బయ్యేడు సారీలా	,,
గడ్డిసాల బడ్డదంట	,,
అందాక బోదాము	,,
అరుసుక వత్తాము	,,
దూలంమీది పాలకి	,,
దమ్మిదులుపు బంటువాడ	,,
అప్పుడు రామిరెడ్డి	,,
యేమిపనులు జేసుతాడు	,,
రామిరెడ్డి భార్యమ్మో	,,
యేమిపనులు జేసుతాది	,,
యాసికి యెయి నీల్లు	,,
మాగినెసాలూ నీల్లు	,,
బంగారు బాండువల్లు	,,
నీల్లుగా బెట్టినాది	,,
అప్పుడు రామిరెడ్డి	,,
తానము జేసినాకు	,,
దోసపువ్వు వన్నెల్లా	,,
భోతులమ్మ గట్టినాడె	,,
ఆవపువ్వు వన్నెల్లా	,,
నంగులమ్మ దొడిగినాడే	,,
బంతిపువ్వు వన్నెల్లా	,,
పాగలమ్మ చుట్టినాడె	,,
తీరునే బొమ్మల్లా	,,
తిరుమాణి బొట్టుబెట్టి	,,

వంటిన సాలల్లు ॥ తుమిదియ్యాలో ॥
వచ్చెనమ్మ రాంరెడ్డి ,,
నబ్బండ కూరాలు ,,
సద్దాయె పొల్యాలు ,,
అరువాయి కూరాలు ,,
అల్లడం నచ్చాడా ,,
నూటొక్క కూరాలు ,,
నూవులాయి శారులు ,,
కుర్చెనమ్మ రాంరెడ్డి ,,
గుండెల్లు మెయ్య ,,
మిగిలీన యెంగిలి ,,
కూడితి బడబోసెనమ్మ ,,
అచ్చనావుల పాలు ,,
దప్పికే తాగిండు ,,
చేతులు గడిగినాడు ,,
చెంగావుల కింద ,,
అంతాన మాగినా ,,
పండూ టాకులూ ,,
గోలిచ్చిన సున్నాలు ,,
కాపిరే యిడియూలు ,,
వడబోసిన ఆకూలు ,,
వత్తినా బోగాలు ,,
చేసిరీ యిడియాలు ,,
చెందురాము బోలమ్మ ,,
నమిలెనే యిడియాలు ,,
దానిమ్మ దొడ్లల్లు ,,

దాసుకొనె రాంరెడ్డి	,,
పచ్చపండూవలె	,,
పుక్కిటా బట్టిండె	,,
బంగారు సెల్లాలు	,,
రంగార గప్పిండె	,,
పాదాన బంగారు	,,
పాంగోల్లు వేసిండె	,,
చక్కాని రాంరెడ్డి	,,
బై లెల్లు తున్నడమ్మ	,,
యేడేడు మ్యాడాలు	,,
దిగెనమ్మ రాంరెడ్డి	,,
కడమ్యాడ కిందాను	,,
అందనము తయ్యారు	,,
కొమ్మకు యేడుగూరు	,,
కోడనే బెస్తవారు	,,
అరికాలు మన్నుదుడిచి	,,
అందనము యెక్కినాడె	,,
కుడికాలు మన్నుదుడిచి	,,
కూర్చుండె రాంరెడ్డి	,,
సక్కాని రాంరెడ్డి	,,
తోన్వాన సాగినాడు	,,
తానొక్క మ్యాడాలు	,,
దాటెనమ్మ రాంరెడ్డి	,,
అల్లెమల్లెలు దాటి	,,
హరిమ్యాడలూ దాటి	,,
మ్యాడల్ల కిందీయి	,,

నీడల్లు దాటినాడె	॥ తుమిదియ్యాలో ॥
నీడల్ల కిందివీ	,,
నిమ్మల్లు దాటినాడె	,,
పోచమ్మ గుడిదాటి	,,
బొడ్డురాయి దాటుకోని	,,
మైనమ్మ గుడిదాటి	,,
మామిండ్లు దాటుకోని	,,
గట్టూకు సారీన	,,
గన్నేరు దాటుకోని	,,
పుట్టాకు పారిన	,,
భూతుల్ని దాటుకోని	,,
యెల్లిగడ్డలు దాటి	,,
ఎడగడ్డ లెక్కినాడె	,,
పసుపు తోటలు దాటి	,,
బాటల్ల బడ్డడమ్మ	,,
డెబ్బయ్యేండు సోరీల	,,
జారెనమ్మ రాంరెడ్డి	,,
కాలువానె గడ్డల	,,
అందనము దించిరమ్మ	,,
సక్కనీ రాంరెడ్డి	,,
అందనము దిగుతాడు	,,
అప్పూడు రాంరెడ్డి	,,
యెక్కాడ జూచినాడె	,,
ఉత్తరాన రాంరెడ్డి	,,
పారజూచినాడమ్మ	,,

దట్టీణాము రాంరెడ్డి ।। తుమిదియ్యాలో ।।
తిరిగి చూసినాడమ్మ ,,
పడమటికి పారజూచి ,,
ప్రడ్డామ పడ్డాడు ,,
మూర్ఛజెంది పడ్డాడు ,,
తనయొక్క మూర్ఛాలు ,,
తానుగాద తెల్సుకోని ,,
బంటువాడ బంటువాడ ,,
బాలచిన్ని బంటువాడ ,,
కానవచ్చె మ్యాడాలు ,,
యెవ్వరీవి గావచ్చు ,,
అప్పూడు బంటువాడు ,,
యేమూని పలుకుతాడు ,,
కాపులవి కావయ్య ,,
కరునాలవి కావయ్య ,,
పటేలుని కావయ్య ,,
పట్వారివి కావయ్య ,,
కానవచ్చె మ్యాడాలు ,,
అంత ముద్దుగున్నాయి ,,
మ్యాడల్ల వుండేటి ,,
ఆడిదెంత ముద్దుగుండె ,,
దానినే బోగించని ,,
జల్మమేమి జల్మాము ,,
అప్పుడు బంటువాడు ,,
వాడేమి అంటడమ్మ ,,
వొద్దువొద్దు రాంరెడ్డి ,,

రీతిగాదు బుద్ధిగాదు || శ్రుతిమిదియ్యాలో ||
నువ్వు పోయెటందుకయ్య ,,
పేద గొల్లలున్నరయ్య ,,
కాపోల్లు వున్నరయ్య ,,
బోగమోల్లు వున్నరయ్య ,,
వొద్దువొద్దు రాంరెడ్డి ,,
రీతిగాదు బుద్ధిగాదు ,,
అది జూస్తె మాలది ,,
మనము జూస్తె కాపులము ,,
యిన్నిజెప్పి రాంరెడ్డి ,,
యేమాని అంటడమ్మ ,,
యేమి జెప్పినగాని ,,
నేను యింకయిన బోను ,,
మ్యాడలు జూచితె ,,
అంత ముద్దుగున్నాయి ,,
మ్యాడల్ల వుండేటి ,,
ఆడిదెంత ముద్దుగుండె ,,
ఆడికెల్లి రాంరెడ్డి ,,
అందనము యెక్కినాడె ,,
చేండ్లనేమి రాంరెడ్డి ,,
చూడనన్న చూడడమ్మ ,,
చిన్నంగ మెల్లంగ ,,
తన మ్యాడ కొచ్చెనమ్మ ,,
ముద్దుగా రాంరెడ్డి ,,
అందనము దిగినాడు ,,
బంటువాడ బంటువాడ ,,
బాల చిన్ని బంటువాడ ,,

గాయిదూల బిలిపియ్యి	॥ తుచిదియ్యాలో ॥
గంపాలు దెప్పియ్యి	,,
రాంరెడ్డి కున్నారు	,,
పన్నెండుమంది గాయిధులు	,,
గంపాలు దీసుక	,,
వారుగాద యెల్లిరమ్మ	,,
పదుమూటి గరిశెల	,,
బంతిపువ్వు వన్నెవడ్లు	,,
ఉత్తరము గరిశెల	,,
డిల్లిపువ్వు వన్నెవడ్లు	,,
తూరుపు గరిశెల	,,
ముమ్మపువ్వు వన్నెవడ్లు	,,
సక్కాని గంపల్ల	,,
నింపిగాద వొచ్చినాడె	,,
గాయిదూలు వచ్చిరి	,,
గంపాలు యెత్తుకొనిరి	,,
యిక్కడ రాంరెడ్డి	,,
యెట్లగాద యెల్లుతాడు	,,
సక్కాని జీనులు	,,
గుర్రానిక్క కట్టిపించి	,,
తనయొక్క చేతుల్ల	,,
కొరడాను బట్టినాడు	,,
డప్పులు కొమ్మ్మాలు	,,
పిలిపించె రాంరెడ్డి	,,
ముంగాట డప్పులోల్లు	,,
యెనుకాన రాంరెడ్డి	,,

రాంరెడ్డి యెనుకాన || తుమిడియ్యాలో ||
గాయిదూల గంపాలు ,,
యెవ్వారి వాడల్ల ,,
పోతమ్మ రాంరెడ్డి ,,
బాపనాడ పైకిలేసి ,,
కోమటాడ జొచ్చినాపే ,,
కోమటాడ పైకిలేసి ,,
యెలుకువాడ జొచ్చినాపే ,,
యెలుకువాడ పైకిలేసి ,,
కాపువాడ జొచ్చినాపే ,,
కాపువాడల్లోన ,,
పైకిలమ్మ యేసుతాపే ,,
కాపొక్క బాగమ్మ ,,
పైటికి యెల్లినాది ,,
పెద్దామనిషేమో ,,
ఆమెగా వున్నదమ్మ ,,
రాంరెడ్డి రాంరెడ్డి ,,
బొలచిన్ని రాంరెడ్డి ,,
పైకిలేమొ యేసుతావు ,,
కలువనైతె వస్తమయ్యా ,,
అడ్డ లెవరి అడ్డలయ్యా ,,
మానుకెవరి మానుకయ్యా ,,
బంగరుకటు యేసినాపు ,,
బాపనోరు మానుకమ్మ ,,
రాగికట్లు యేసినాపు ,,
రాజుగారి మానుకమ్మ ,,

ఇత్తడికట్లు యేసినారు	॥ తుమిదియ్యాలో ॥
ఈడిగోరి మానుకమ్మ	,,
కంచుకటు యేసినారు	,,
కాపువారి అడ్డమ్మ	,,
అడ్డపేరు జెప్పినాడు	,,
కైకిలై తె యేసినాడు	,,
ఆడవాడ తప్పకుంట	,,
కైకిలమ్మ యేసుతాడు	,,
సంద గొంది తప్పకుంట	,,
కూలిగాద యేసుతాడు	,,
వాడవాడ యేసుతాడు	,,
గెరిగెరి యేసుతాడు	,,
ఆడవాడ యేసుతోని	,,
యెవ్వారి వాడల్ల	,,
గంగమ్మ మ్యాడలాకు	,,
తల్లెనమ్మ రాంరెడ్డి	,,
కడదరువాజకాడ	,,
జనము నిలబడిరి	,,
కొమ్మలూ డప్పులు	,,
కొట్లుకుంట నిలబడిరి	,,
గుర్రమెక్కి రాంరెడ్డి	,,
కూర్చున్నడోయి తల్లి	,,
యేమాని పిలుపులు	,,
రాంరెడ్డి పిలిచెనమ్మ	,,
యెవ్వరమ్మ మ్యాడలోన	,,
బైటికి యెల్లరమ్మ	,,

అమ్మరావె నాయితల్లి || శుమిదియ్యలో ||
మాణిక్యాల సిరిదేవి ,,
యిటువంటి పిలుపులు ,,
పిలుచుత వున్నడమ్మ ,,
యేడేడు మ్యాడల్ల ,,
గంగమ్మ వున్నదమ్మ ,,
సక్కని గంగమ్మ ,,
పైటికి యెల్ల లేదె ,,
గంగమ్మ అత్తగాద ,,
మాణిక్యాల సిరిదేవి ,,
అరుగున వున్నతల్లి ,,
మెల్లంగ లేచివచ్చె ,,
యేడేడు మ్యాడల్లు ,,
ఆ తల్లి దిగినాది ,,
యెవ్వారయ్య కాపుకొడక ,,
నాయొక్క మ్యాడకొస్తివి ,,
అప్పుడు రాంరెడ్డి ,,
యేమాని పలుకుతాడు ,,
అమ్మరాయె నాయితల్లి ,,
మాణిక్యాల సిరిదేవి ,,
డెబ్బయ్యేడు సేరీలా ,,
గడ్డిసాల బడ్డదమ్మ ,,
ఆడవాడ దప్పకుంది ,,
పైకిలై తె యేసితమ్మ ,,
గిరిగిరి తప్పకుంట ,,
కూలిగాద యేసితమ్మ ,,

నీవంతు వొక కూలి ॥ తుమిడియ్యలో ॥
యేసిగాద పోతవున్న ,,
యిటువంటి మాటలు ,,
చెప్పినాడు రాంరెడ్డి ,,
మాణిక్యాల సిరిదేవి ,,
యేమాని యంటదమ్మ ,,
అయ్యయ్యో రాంరెడ్డి ,,
అన్యాలమేమి బిడ్డ ,,
నీకెన్ని సేరీలో ,,
నాకన్ని సేరీలు ,,
నీకెన్ని బావులో ,,
నాకన్ని బావులు ,,
నీకెందరు జీతగాల్లో ,,
నా కందరు జీతగాల్లు ,,
నీకెందరు గాయిదూలు ,,
నా కందరు గాయిదూలు ,,
నీకెంత పైసుంటె ,,
నా కంత పైసుండె ,,
వొద్దు వొద్దు రాంరెడ్డి ,,
రీతిగాదు బుద్ధిగాదు ,,
కానగూల కట్టమీద ,,
మాలవాడు తగనోడు ,,
అరుతాన పానాలు ,,
అరుతాన పానాలు ,,
తింటడయ్యో రాంరెడ్డి ,,
యిసువంటి మాటాలు ,,

యింటూనె రాంరెడ్డి ॥ శుమిడియ్యాలో ॥
మ్యాడాలు జూచిండు ,,
అత్తాను జూచిండు ,,
ధరినిమోద రాంరెడ్డి ,,
ఆగా బోడమ్మో ,,
కక్కసాము జేసిండు ,,
కడుపాల్లు పారబోసి ,,
తనయొక్క మ్యాడకు ,,
చేరెనమ్మ రాంరెడ్డి ,,
వచ్చిన మందియంత ,,
వారుగాద బోయిరమ్మ ,,
బంటువాడ భంటువాడ ,,
భాలచిన్ని బంటువాడ ,,
కలిసేటి మందినంత ,,
సేండ్లాకు యెల్లగొట్టు ,,
కామునికంతల్లు ,,
నిలబడు బంటువాడ ,,
అంతాట గంగమ్మ ,,
తానుగాద వస్తదేమి ,,
వచ్చేటి గంగును ,,
మనయొక్క మ్యాడకు ,,
తోలుక రావయ్య ,,
రానంట గంగమ్మ ,,
మర్ల బడితేను ,,

అందరినంతు గంప || తుమిదియ్యాలో ||
యెత్తుకపోయిరను ,,
గంగమ్మవంతు గంప ,,
మ్యాడల వున్నదను ,,
యేడేడు మ్యాడలకు ,,
రానంట నిలబడితె ,,
గాయిమూలు వస్తారు ,,
దంపుడు కొట్టంలో ,,
అంతాను గంగమ్మ ,,
తానుగాద వస్తెనేమి ,,
దంపుడు కొట్టంలో ,,
నిలబెట్టు బంటువాడ ,,
నీవంతు వొక గంప ,,
యెత్తుకొస్తనని చెప్పు ,,
యీగుడు దిద్దంగా ,,
దొంగవోలె డెంకపోవు ,,
జాలీ చెంబుల ,,
చేతుల బట్టుకో ,,
డొబ్బయ్యేడు సేరీలా ,,
జారానె బోవయ్య ,,
కలిసేటి మందిని ,,
సూసుకరావయ్య ,,
వచ్చేటోడవు నీవు ,,
పూకినె రావొద్ది ,,
సేండ్లల్ల బురుదాలు ,,

చెంబుల్ల నింపుకోని ।। తుమిదియ్యాలో ।।
మనయొక్క మ్యాడకు ,,
తీసుకరావయ్య ,,
యిక్కడ రాంరెడ్డి ,,
మ్యాడల్ల వున్నడమ్మ ,,
నిలబడితె గంగమ్మ ,,
నీడల్ల కనబడు ,,
పండీయ్యంకె గంగమ్మ ,,
పక్కల్ల కసపడు ,,
కూచుంకె గంగమ్మ ,,
గుండెల్ల మెరిసినట్లు ,,
యెప్పుడు గంగమ్మ ,,
కండ్లల్ల బడతాది ,,
ధరినిమీద రాంరెడ్డి ,,
ఆగజాలడోయి తల్లి ,,
భూమిమీద రాంరెడ్డి ,,
పొందబోడు నాయితల్లి ,,
యిక్కాడి సుద్దులు ,,
యిట్లానె యుండెనమ్మ ,,
సక్కాని గంగమ్మ ,,
ఆమె యేమి అాలదమ్మ ,,
అత్తరావె నాయియత్త ,,
మాణిక్యాల సిరిదేవి ,,
నాయొక్క పనులన్ని ,,
తీర్చుకున్నాను యత్త ,,

కాపోడు వచ్చె అత్త ॥ తునిదియ్యాలో ॥
కైకిలు వేసె యత్త ,,
ఒక్కనాటి దినాన్కి ,,
కలువబోతనే యత్త ,,
ఒొద్దు ఒొద్దు గంగమ్మ ,,
రీతిగాదు బుద్దిగాదె ,,
ఐదేండ్ల పిల్లాను ,,
తెచ్చుకున్నా గంగు ,,
యెన్నడమ్మా బిడ్డ ,,
కలువనీకి పోయినావ ,,
ఆయనకెన్ని సేరీలు ,,
మనకన్ని సేరీలు ,,
ఆయనకెన్ని బావులో ,,
మనకన్ని బావులు ,,
ఒొద్దు ఒొద్దు గంగమ్మ ,,
నాయిమాట యినుమమ్మ ,,
నీయొక్క అన్నల్లు ,,
తగనోల్లె గంగమ్మ ,,
యేమిసేతు గంగమ్మ ,,
యెందుబోదు గంగమ్మ ,,
కానుగూల కట్టమీద ,,
నా కొడుకు తగనోడె ,,
వాడుగిట్ట యించెనమ్మ ,,
అగుతాన పానాలు ,,
తింటడమ్మ గంగమ్మ ,,

ఆరుగూరి తోడనె || తుమిదియ్యలో ||
వొక్కడాని వో గంగు ,,
అత్త యెన్ని జెప్పీన ,,
యినబోదు గంగమ్మ ,,
పొమ్మన్న నేనుబోత ,,
వొద్దు అన్న నేనుబోత ,,
సక్కాని గంగమ్మ ,,
వణుకాదు జణుకాదు ,,
వంటనే సాలల్లు ,,
వచ్చినాది గంగమ్మ ,,
యాసికియెయి నీల్లు ,,
మాయినెసలి నీల్లు ,,
పన్నెండు నలుగులు ,,
తడుపుకొనె గంగమ్మ ,,
సక్కని నూనెలు ,,
అంటుకొనె గంగమ్మ ,,
సక్కని గంగమ్మ ,,
స్నానాలు జేసుతాది ,,
తనయొక్క లగ్గము ,,
చేసిన నాటిది ,,
ప్రతానము సీరెను ,,
కట్టుకునె గంగమ్మ ,,
తనయొక్క రవికెను ,,
తొడిగినాది గంగమ్మ ,,
జాబిల పట్టు రవికె ,,

జబ్బల్లు మెరియమ్మ	॥ తుమిదిమ్మ్యాలో ॥
కుందుక పట్టు రవికె	,,
కుడెన దొడిగింది	,,
పచ్చపట్టూ రవికె	,,
పక్కలు మెరియునమ్మ	,,
జాలీల పట్టురవికె	,,
జబ్బలు మెరియునమ్మ	,,
సీరలు రవికెలు	,,
కట్టుకొనె గంగమ్మ	,,
లచ్చె సొమ్ములు తాను	,,
రయపెట్టె గంగమ్మ	,,
కోటినె సొమ్ములు	,,
పెట్టుకొనె గంగమ్మ	,,
పువ్వులు బూకాలు	,,
గుప్పుకొనె గంగమ్మ	,,
గంధాము కస్తూరి	,,
చల్లుకునె గంగమ్మ	,,
సక్కాని గంగమ్మ	,,
తయ్యారులైతాది	,,
రాశిరి అన్నాము	,,
సలి అన్నముండెనమ్మ	,,
సక్కాని గంగమ్మ	,,
పిడికెడంత తిన్నాది	,,
తినిగాద గంగమ్మ	,,
పయినాము అవుతాది	,,

నింగాల సెల్లాలు	॥ తుమిదియ్యాలో ॥
నిండగాద కప్పుకొనె	,,
పాదాన బంగారు	,,
పావుకోల్లు యేసుకొని	,,
మేడల్లు యెల్లినాది	,,
తోవల్లు బట్టినాది	,,
కామనికంతల్లు	,,
వచ్చెనమ్మ రాంరెడ్డి	,,
సక్కాని బంటువాడు	,,
కండ్లల్ల జూసుకోని	,,
రొమ్ము రొమ్ము గుద్దుకొనె	,,
రొమ్ము రొమ్ము గుద్దుకొని	,,
వాడేవి అనుకొను	,,
రాజాన లేనొక్క	,,
రంభానె గంగమ్మ	,,
భూమిలో లేనొక్క	,,
సక్కాని గంగమ్మ	,,
పొడిసేటి పొద్దుకు	,,
వంకలు వున్నావి	,,
సక్కాని గంగుకు	,,
వంకలు లేవమ్మ	,,
పోయేటి గంగమ్మ	,,
నిలబడు నాయిబిడ	,,
నిలబడుమంటాని డ	,,
బంటోడు జెప్పినమ్మ	,,

పోయేటి గంగమ్మ	॥ తుమిదియ్యాలో ॥
యెనుకాకు మర్లింది	,,
అందాల గంపాలు	,,
యెత్తుకపోయిరమ్మ	,,
యెత్తుకపోయిరమ్మ	,,
నీవంతు వొక గంప	,,
నీ వంతు వొక గంప	,,
వున్నదమ్మ గంగమ్మ	,,
పటేలు మ్యాడల్లు	,,
వున్నదమ్మ గంగమ్మ	,,
ముంగాట బంటువాడు	,,
యెషకానె గంగమ్మ	,,
రాంరెడ్డి మ్యాడల్లు	,,
వచ్చిరమ్మ నాయితల్లి	,,
యేమమ్మ గంగమ్మ	,,
నిలబడి తోయి బిడ్డ	,,
మీరుజూస్తె కాపులయ్య	,,
నేనుజూస్తె మాలదాన్ని	,,
మీయొక్క మ్యాడల్లు	,,
నేను యెట్లు వత్తు తండ్రి	,,
మాదిగోల్లు వస్తారు	,,
దంపుడు గొట్టాన	,,
దంపుడు కొట్టముకు	,,
తోలుకుపోయిండు	,,
ఆడగాద గంగమ్మ	,,

నిలబడియున్నాడి || తుమ్మిదియలో ||
నీవంతు వొక గంప ,,
యెత్తుకొనాని బిడ ,,
యీశుడు దిద్దంగ ,,
దెంకపోయె బంటువాడు ,,
యిక్కాడ రాంరెడ్డి ,,
గిద్ద గిద్ద వురికివచ్చె ,,
గంగను జూసిండు ,,
మూర్ఛజెంది పడ్డాడు ,,
తనయొక్క మూర్ఛాలు ,,
తానుగాద తెలుపుకొని ,,
గిద్ద గిద్ద వురికివచ్చి ,,
రెట్టలైన బట్టుకొని ,,
నవ్వుకుంట ముసుకొంట ,,
రెట్టలైన బట్టుకొని ,,
యేమూని అంటడమ్మ ,,
రాజ్జాన వొక వొక్క ,,
గంగమ్మ వున్నదమ్మ ,,
భూమిలో వొక వొక్క ,,
పుత్తడి వున్నదమ్మ ,,
నిన్నిడిచి గంగమ్మ ,,
నేను నిదురబోనమ్మ ,,
కూడెట్లు తిందునమ్మ ,,
గుండెట్లు మోపుదమ్మ ,,

అప్పుడు గంగమ్మ	॥ తుమిదియ్యాలో ॥
యేమూని అంటదమ్మ	,,
అయ్యయ్యో రాంరెడ్డి	,,
అన్యాల మైతినయ్య	,,
ఆరుగూరి కొక్కదాన్ని	,,
చెల్లెలు వుంటినయ్య	,,
నన్ను అన్నతల్లి దండ్రికి	,,
పాపితివి రాంరెడ్డి	,,
ఆరుగూరి వదినలకు	,,
పాపితివి రాంరెడ్డి	,,
నేనుజూస్తి మూలదాన్ని	,,
నువ్వుజూస్తె కాపుకొడుకు	,,
కానుగుల కట్టమీద	,,
నా మొగడు తగనోడు	,,
ఇకనాయి పానాలు	,,
పోతియి రాంరెడ్డి	,,
అరుతాన పానాలు	,,
పుసుసూడు తింటడయ్య	,,
అత్త చెప్పిన మాట	,,
నేను యినకాపోతి	,,
మనయొక్క ముచ్చట	,,
బూమిమీద యెల్లితేను	,,
రాజాన మనమాట	,,
రవ్వంది సోవునయ్య	,,
బూమిలోన మనమాట	,,

బూ కందిపోవునయ్య	॥ తుమిదియ్యలో ॥
అప్పుడు రాంరెడ్డి	,,
యేమాని పలుకుతాడు	,,
యేమైన నీకైన	,,
కష్టాలు వస్తేను	,,
నీయెొక్క జీవికి	,,
నా జీవి యిస్తనమ్మ	,,
నీ మగడు యేమన్న	,,
అంటేనె గంగమ్మ	,,
ముగురి పానాలు	,,
అరుతానె పోవాలి	,,
యిట్లగాద గంగుకు	,,
బుద్దులు జెప్పుకోని	,,
తనయెొక్క మ్యాడల్ల	,,
తోలుకపోయిండు	,,
సున్నాన గడిసేపు	,,
జూదాలు ఆడుకోని	,,
ఆకున గడిసేపు	,,
ఆటల్లు ఆడుకొని	,,
రాంరెడ్డి మ్యాడల్ల	,,
గంగమ్మ యుండెనమ్మ	,,
యిక్కాడి సుద్దులు	,,
యిట్లానె యుండెనమ్మ	,,
కానుగూల కట్టనీద	,,
సక్కని మాలవాడు	,,

గుర్రమెక్కి వస్తడమ్మ ॥ తుమిదియ్యాలో ॥
తనయెక్క మ్యాడకు ,,
తానువచ్చె మూలవాడు ,,
గుర్రాల సోపాల ,,
గుర్రాన్ని దోలినాడు ,,
నిలచెనె మూలవాడు ,,
నిండుగ పండిట్ల ,,
అమ్మరాయె నాయితల్లి ,,
మాణిక్యాల సిరిదేవి ,,
అప్పుడు ఆ తల్లి ,,
యేమిన్ని జేసుతాది ,,
చిలుకాల చెంబుతో ,,
నీల్లుగాద యిచ్చినాది ,,
నీవు యిస్తావు తల్లి ,,
నీ కోడ లేదమ్మ ,,
దంపుడు కొట్టంల ,,
గాయిమూల బెట్టుకొని ,,
వడ్లు దంపిచ్చుతుంది ,,
యిట్లగాద కానితల్లి ,,
కొడుకుకైస జెప్పినాది ,,
కాల్లు జేతులూ గడిగి ,,
కడ సుద్ది పట్టుకోని ,,
దంపుడుకొట్టంల ,,
చూచెనమ్మ మూలవాడు ,,
దంపుడు కొట్టాన ,,

లేదమ్మ గంగమ్మ	।। తుమిడియ్యాలో ।।
వంటయిసాలల్లె	,,
వొచ్చెనమ్మ మూలవాడు	,,
వంటయిసాలల్లె	,,
గంగమ్మ లేదమ్మ	,,
యేడేడు మ్యాడలు	,,
లెంకిగాద జూసినాడె	,,
తల్లి దెగ్గరికేమి	,,
వురికివచ్చె మూలవాడు	,,
అమ్మరాయె నాయితల్లి	,,
నన్నుగన్న నాయితల్లి	,,
మ్యాడలన్ని లెంకినాన	,,
సీక్కోడ లేదమ్మ	,,
గజ్జగజ్జ సిరిదేవి	,,
వణుకుతాది వానితల్లి	,,
వణుకుత వెందుకు	,,
చెప్పవమ్మ నాయితల్లి	,,
అప్పుడు వాని తల్లి	,,
యేమూని చెప్పతాది	,,
నాకు యెరుకాలేదు	,,
తల్లివారి వాడలాకు	,,
ఆమెనేమొ పాయెనేమొ	,,
అప్పుడు మూలవాడు	,,
రేపూని అంటడమ్మ	,,
ఎర్రని గుడ్లాకు	,,

ఎత్తిండు కోసాలు	॥ తుమిదియ్యాలో ॥
తెల్లని గుడ్లాకు	,,
తెచ్చిండు రగుతాలు	,,
యుడిమీస మొడివేసి	,,
గుడ్లెర జేసుకోని	,,
యెడమ మీస మొడివేసి	,,
యెన్నెర జేసినాడు	,,
పిటపిట దంతాలు	,,
పిండిబడ గొరికినాడు	,,
కూడన్న దినకుండ	,,
గుర్రాన్ని యెక్కినాడు	,,
కుంచేటి పరుగుల్ల	,,
గుప్పున గంతుల్ల	,,
లాగేటి పరుగుల్ల	,,
లేడియ గంతుల్ల	,,
పాయెనయ్య మాలవాడు	,,
తల్లివారి వాడలాను	,,
గంగమ్మ తల్లిగాద	,,
యేమి పన్లు చేసుతుండె	,,
బంకుల్ల ఆ తల్లి	,,
వొడ్లెండ బోసుకోని	,,
బంగారి కుర్చీల్ల	,,
తల్లి కూర్చునున్నదమ్మ	,,
పువ్వులాయి బరిగాలు	,,
దెగ్గార బెట్టుకోని	,,

బంగారి తపుకుల్ల ॥ తుమిదియ్యాలో ॥
ముత్యాలు బోసుకొని ,,
పగడాలు బోసుకొని ,,
బిడ్డ గంగమ్మకేమి ,,
రవికెలు గుడతాది ,,
బతకమ్మ పండుగేమొ ,,
డెగ్గారి కొచ్చేనే ,,
బిడ్డ గంగునమ్మ ,,
తోలుకవస్తాను ,,
నవ్వుకుంట ఆయితల్లి ,,
ముర్సుకుంట ఆయితల్లి ,,
ముద్దుగ రవికెలు ,,
కుమతను వున్నాది ,,
యిక్కడ మూలవాడు ,,
తల్లివారి వాడజొచ్చె ,,
గుర్రాల సోపాల ,,
గుర్రాన్ని దోలినాడె ,,
యేడేడు మ్యాడాలు ,,
యెక్కిపోయె మూలవాడు ,,
గంగమ్మ తల్లిగాద ,,
అల్లుసిన్ని జూచినాది ,,
దిగ్గున లేచినాది ,,
చిన్నబోయినాది తల్లి ,,
అప్పుడు మూలవోడు ,,
యేమాని అడుగుతాడు ,,

అత్తావు గాదమ్మ ॥ తుమిదియ్యాలో ॥
కన్నతల్లి వున్నవమ్మ ,,
యెన్నడన్న నీ బిడ్డ ,,
వురికివచ్చినాద యిట్ల ,,
ఐదేండ్ల పిల్లాను ,,
యిచ్చినావు నాయితల్లి ,,
మేముగాద నాయితల్లి ,,
పెద్దగ అయినాంక ,,
యిద్దరము వచ్చినాము ,,
యిద్దరము పోయినాము ,,
నీ బిడ్డ గంగమ్మ ,,
ఇాడల్లు లేవమ్మ ,,
యిల్లుగాద ఆయితల్లి ,,
సద్దులన్ని విన్నదమ్మ ,,
లబ్బలబ్బ మొత్తుకొను ,,
గుబగుబ్బ గుద్దుకొను ,,
దొడ్డవారీ బిడ్డ ,,
దొడ్లట్ల యెల్లినాది ,,
కలవారీ పొట్టి ,,
గడపెట్ల దాటినాది ,,
రాజాన లేనొక్క ,,
నా బిడ్డ గంగమ్మ ,,
బాబలో లేనొక్క ,,
నా బిడ్డ గంగమ్మ ,,
ఆరుగూరిలో తాను ,,

ఒొక్కఒొక్కచెల్లెలు ॥ తుమిదియ్యాలో॥
యెవ్వారు జూచిరి ,,
అన్యాలము జేసిరి ,,
యెవ్వరి మ్యాడల్ల ,,
పాయెనమ్మ నాయిబిడ్డ ,,
లబ్బలబ్బ మొత్తుకొను ,,
గుబగుబ్బ గుద్దుకొను ,,
ధరనిమీద ఆయితల్లి ,,
దిబ్బున పడ్డదమ్మ ,,
తల్లిలేని పిల్లవోలె ,,
కొట్టుకుంట వున్నదమ్మ ,,
అప్పుడు మాలవోడు ,,
యేమూని అనుకొను ,,
నన్నుజూచి అత్తకు ,,
బుగులుగిట్ట బట్టెనేమొ ,,
వంటనె సాలల ,,
పోయెనమ్మ మాలవోడు ,,
అక్కలార నాయక్క ,,
మీ మరదలూ గంగు ,,
వచ్చినాది యిట్లకెల్లి ,,
ఆరుగూరు వదినలు ,,
గుద్దుకుంట వున్నరమ్మ ,,
మా మరదలు గంగమ్మ ,,
జాడల్లు గుర్తులేవు ,,

అన్నారో మాయన్న || తుమిదియ్యాలో ||
మా కెరుక లేదయ్య ,,
మ్యాడలన్ని లెంకిండు ,,
గుర్రాన్ని యెక్కిండు ,,
గుర్రమెక్కి మాలవోడు ,,
యాడికి పోతాడు ,,
భీమసారి గట్లకేమి ,,
పోతాడె మాలవోడు ,,
ఆగుగూరు అన్నాలు ,,
జీతగాళ్ళ దెగ్గరుండి ,,
భీమసారి గట్లేమి ,,
దున్నిపిస్తు వున్నరమ్మ ,,
అన్నాల దెగ్గరికి ,,
పోయినాడె మాలవోడు ,,
మీ చెల్లెలు గంగమ్మ ,,
యిట్లకెల్లి వచ్చినాద ,,
ఆరుగూరు బావాలు ,,
ఆ సుద్దు లిన్నరమ్మ ,,
గుద్దుకుంట వున్నరమ్మ ,,
బావగో వో బావ ,,
నీకు దండాలయ్య ,,
మాకు వున్నారయ్య ,,
చుట్టాలు బలగాలు ,,
వారియెక్క మ్యాడలాకు ,,
పాయెనేమె గంగమ్మ ,,

ఇయ్యాల్ల దినమంత ॥ తుమిదియ్యాలో ॥
సూసుతమోయి బావ ,,
పొదూలు గాదనే ,,
పొడిసేటి యాల్లకు ,,
మేమునే గాదాను ,,
వొస్తామోయి బావా ,,
సక్కాని మాలవోడు ,,
గుర్రమైతే యెక్కినాడు ,,
యాడికమ్మ వొచ్చినాడె ,,
కలిసేటి మందిలు ,,
గుర్రాన్ని వుంచిండు ,,
నూరుమంది యేమి ,,
వారుగాద వున్నరమ్మ ,,
అయ్యయ్యో వో కొడుక ,,
అన్యాల మేమయ్య ,,
గుర్రాము తొక్కితేను ,,
గడ్డిగాద యెల్లాదు ,,
మేముగాద వోయి తండ్రి ,,
యెట్లగాని పీకేము ,,
కాకులోలె గాదమ్మ ,,
గద్దలోలె నాయితల్లి ,,
కలిసేటి మందియంత ,,
చుటుక పోయినారు ,,
లోకులన్న మాటలాకు ,,
చిన్నబోయి మాలవాడు ,,

యూడికి వచ్చినాడు || తుమిదియ్యాలో ||
కానుగుల కట్టమీద ,,
జేరగాద వచ్చినాడె ,,
పుట్టాడు వుప్పలో ,,
కత్తులు నూరినాడె ,,
కత్తులు నూరుకొని ,,
కడుపుల్ల జెక్కుకోని ,,
కూసున్నాడోయి తల్లి ,,
ఆ యల్ల అట్ల బాయె ,,
పొద్దులు మాకవచ్చె ,,
యిక్కాడ రాంరెడ్డి ,,
యేఁగాద జేసినాడె ,,
సక్కాని గంగూను ,,
యేమి యంటాడమ్మ ,,
బుగులు వద్దు గంగమ్మ ,,
బయము వద్దు గంగమ్మ ,,
నీ యొక్క జోనికి ,,
నేనున్న గంగమ్మ ,,
బుద్దులు జెప్పిండు ,,
గ్నానాలు జెప్పిండు ,,
సక్కని రాంరెడ్డి ,,
యేమిన్ని జేసిండు ,,
జాలిని చెంబులు ,,
చేతుల బట్టుకొని ,,
ముద్దుగ బురువాలు ,,

కలుపుకొని రాంరెడ్డి ॥ తుమిదియ్యాలో ॥
చిత్తన కొయ్యాను ,,
చేతబట్టి రాంరెడ్డి ,,
పంట పంట జిమ్మినాడు ,,
సక్కని గంగుకు ,,
బుద్దులు జెప్పుకోని ,,
చెక్కిట్ల నొక్కియు ,,
చేరి ముద్దాడియు ,,
అంగీలు నొక్కించి ,,
అందీనె ముదాడి ,,
కలుపు చేండ్లాకెల్లి ,,
జనమంత యెల్లినారె ,,
ఆ వొక్క మందీల ,,
తోలెనమ్మ గంగును ,,
సక్కని గంగమ్మ ,,
మ్యాడల్ల వచ్చినాది ,,
దీపాలు ముట్టించ్చె ,,
రాతిరన్నముండే ,,
తిన్నాదిగంగమ్మ ,,
సక్కాని గంగమ్మ ,,
పండుకోని యున్నాది ,,
అత్తపండె మ్యాడల్ల ,,
అత్త పండుకున్నదమ్మ ,,
గంగు పండె మ్యాడల్ల ,,
గంగు పండుకొన్నదమ్మ ,,
కానుగుల కట్టనుండి ,,

మూలవాడు వచ్చెనమ్మ ॥ తుమిదియ్యలో ॥
గుర్రాల సోపాల ,,
గుర్రాన్ని తోలినాడు ,,
బగ్గుబగ్గున గాద ,,
మండుకుంట వస్తడమ్మ ,,
యేడేడు మ్యాడలు ,,
యెక్కివచ్చె మూలవాడు ,,
తనయొక్క మ్యాడల్లు ,,
వచ్చెనమ్మ మూలవాడు ,,
దరువాజ కాడనె ,,
నిలబడ్డ డోయమ్మ ,,
యేమాని అంటమ్మ ,,
గంగురాయె నాయి గంగు ,,
నారచ్చనాయి గంగు ,,
యెవ్వారు కొట్టిరె ,,
యెవ్వారు తిట్టిరె ,,
యెన్నాడు లేనిది ,,
దగువాజ పెట్టుకోని ,,
పండుకున్న వేమి గంగు ,,
బుగులేమి బయమేమి ,,
తియ్యవమ్మ తలుపులు ,,
గజ్జగజ్జ వణుకుకుంట ,,
పూచుండె గంగమ్మ ,,
తలుపులు తియ్యదు ,,
వణుకుతు వున్నాది ,,

యాడలేని గోపాలు ॥ తుమిదియ్యాలో ॥
వచ్చెనమ్మ మాలవాన్కి– ,,
జాడిచ్చి దరువాజ ,,
తన్నులు తన్నాడె ,,
కుశిలాకు దరువాజ ,,
కుప్పాలు బడ్డాది ,,
పోతానె మాలవాడు ,,
గంగమ్మ తలకురులు ,,
దొరికిచ్చు కున్నడమ్మ ,,
అడాము పడగొట్టె ,,
ఛాతిమీద గూసుండె ,,
సరసమ్ము లాడుకుంట ,,
సనిరొమ్ములేసిండె ,,
మేలుమ్ములాడుకుంట ,,
మెడ దెగయేసుతాడు ,,
తలుసుకోయే గంగ ,,
నీ తల్లి దండ్రిని ,,
యాదిజెయ్యివో గంగ ,,
ఆరుగూరు అన్నాల ,,
తలుసుకోయే గంగ ,,
ఆరుగురు వదినాల ,,
సక్కని మాలవోడు ,,
సక్కని పానాలు ,,
అరుతాన పానాలు ,,
తిన్నడమ్మ మాలవోడు ,,

గంగమ్మ రగుతాలు ॥ తుమిదియ్యాలో ॥
కాలువై పోతుండె ,,
గంగమ్మ తలకురులు ,,
మ్రరియొక్క వూడలమ్మ ,,
గంగమ్మ తలకురులు ,,
గంగమ్మ పెయ్యిమీద ,,
నిండుగాను గప్పినాడె ,,
గుర్రమెక్కి మాలవోడు ,,
కానుగుల కట్టకెల్లె ,,
మాలవాడు పోయినాంక ,,
గంగమ్మ గాదమ్మొ ,,
రాంరెడ్డి కలలోన ,,
సెడసెడ చెంపలేసె ,,
అప్పుడు రాంరెడ్డి ,,
గుప్పున లేచినాడె ,,
అప్పుడు గంగమ్మ ,,
యేమాని అంటదమ్మ ,,
అయ్యయ్యో రాంరెడ్డి ,,
అన్యాల మైతినయ్య ,,
నా మొగడొచ్చిండు ,,
పానము తిన్నడయ్యో ,,
వానియొక్క చేతుల ,,
నా చావు చేయవద్దు ,,
నాయొక్క సావులు ,,
నీవుగాద చెయ్యవయ్య ,,

దిగులుపడి రాంరెడ్డి || తుమిదియ్యాలో ||
దిగ్గున లేచినాడు ,,
గుప్పగుప్ప గుద్దుకొను ,,
గుద్దుకోని రాంరెడ్డి ,,
యేమూని అంటడమ్మ ,,
ఆరుగూరి అన్నలకు ,,
పాపితిని గంగమ్మ ,,
కన్న తల్లిదండ్రులకు ,,
పాపితిని గంగమ్మ ,,
అయ్యయ్యో గంగమ్మ ,,
అన్యాల మాయెనమ్మ ,,
ఎొక్కనాటి మోహముకు ,,
నీ ప్రానం తింటినమ్మ ,,
గుప్పగుప్ప రాంరెడ్డి ,,
గుద్దుకుంట వున్నడమ్మ ,,
పిటపిట దంతాలు ,,
పిండబడ గొరికినాడె ,,
బంటువాడ బంటువాడ ,,
భాలచిన్ని బంటువాడ ,,
ఆరుగూరు బోయాల ,,
తయ్యారు చేయవయ్య ,,
మాలాల మీదివి ,,
మ్యానాలు దించవయ్య ,,
ఐదుగురి పోలిసాల్లు ,,

తయ్యారు జేపిచ్చె || తుమిదియ్యాలో ||
బారువి కత్తులు ,,
వాల్లకు యిచ్చినాడు ,,
ఐదుగూరి కయిదూ ,,
తుపాకు లిచ్చినాడు ,,
మీరుగాద పొండ్రోయి ,,
సక్కాని గంగూను ,,
తీసుకరండయ్యా ,,
యెవ్వరన్న అడ్డాము ,,
తన్తేను పగ్గాల ,,
కట్టేసి కొట్టుకోండ్రి ,,
గంగమ్మ మ్యాడల్లా ,,
పోయిరి వాల్లంత ,,
గంగమ్మ మ్యాడల్లా ,,
యెవ్వరు లేరమ్మ ,,
సక్కాని గంగును ,,
మ్యానల్లా వేసుకొని ,,
రాంరెడ్డి మ్యాడకు ,,
తీసుకొని వచ్చిరి ,,
బంకుల గంగును ,,
పండాబెట్టిరి ,,
తెల్లగ తెలవారె ,,
తొలికూడి గూసెనమ్మ ,,
రాంరెడ్డి తల్లిదండ్రి ,,
రాంరెడ్డి అన్నాలు ,,

వాల్లుగాద జూచిరి ।। తుమిదియ్యలో ।।
చిన్నబోయి వున్నరమ్మ ,,
యేమని అన్నల్లు ,,
యెట్లు బలుకుతున్నారు ,,
వెర్రేమొ లేచెర ,,
వెర్రీ తమ్ముడ ,,
పిచ్చమొ లేచెర ,,
పిచ్చీ తమ్ముడ ,,
తల్లీ దండ్రులు ,,
యేమని అంటరమ్మ ,,
అయ్యయ్యో రాంరెడ్డి ,,
అన్యాలమేమి కొడుక ,,
అదిజూస్తె మూలది ,,
మనముజూస్తె కాపులము ,,
అప్పుడు రాంరెడ్డి ,,
యేమూని అంటడమ్మ ,,
మొకైన మూలది ,,
నాకేమొ మూనిక్యము ,,
గంగమ్మ తల్లిదండ్రీ ,,
గంగమ్మ అన్నల్లు ,,
కొట్టుకుంట వారంత ,,
మొత్తుకుంట వారంత ,,
రాంరెడ్డి మ్యాడలకు ,,
వచ్చిరి నాయితల్లి ,,
చిన్నల్లు పెద్దల్లు ,,

చేరిరి నాయితల్లి || తుమిదియ్యవో ||
మ్యాడలన్ని కీటకీట ,,
మందితోటి నిండిపాయె ,,
అప్పుడు రాంరెడ్డి ,,
యేమిన్ని జేసుతాడు ,,
చేతులెత్తి దండములు ,,
చాల పెట్టుతున్నడమ్మ ,,
సావు సామానును ,,
చాలగ తెప్పించు ,,
గంధము చెక్కాలు ,,
పాలయి సిద్దాలు ,,
నేతియి సిద్దాలు ,,
నాగబండ్లు గాదాను ,,
కట్టిపిచ్చుకున్నడమ్మ ,,
బండ్లమీద దైవాము ,,
నింపుకున్న డోయితల్లి ,,
మూడుబండ్ల దైవము ,,
తల్లిడండ్రి కుంచిండు ,,
రెండు బండ్ల దైవము ,,
పేదసాదకు పంచిండు ,,
బంగారు గంగువి ,,
సింగారపు వెంట్రుకలు ,,
కత్తిరించుకొన్నడమ్మ ,,
కట్టినాడె నడుముకి ,,
తనయొక్క భార్యాను ,,

దెగ్గరాకి పిలిచిండె ॥ తుమిదియ్యలో ॥
తల్లిని దండ్రిని ,,
నాయెుక్క పిల్లాలు ,,
పదిలాము అంటాడె ,,
నాయెుక్క భార్యయు ,,
పదిలాము అంటాడె ,,
తనయెుక్క కొడుకుల ,,
యెత్తుకొని రాంరెడ్డి ,,
చెక్కిల్లు నొక్కినాడు ,,
చేరి ముద్దాడినాడు ,,
తల్లి దండ్రి పాదాల ,,
పడ్డాడె రాంరెడ్డి ,,
ఆరుగూరి అన్నల్లు ,,
పాదాల పడ్డాడె ,,
అప్పుడు రాంరెడ్డి ,,
యాడికి బోతాడు ,,
కుమ్మరివాడలకు ,,
పోయిండు రాంరెడ్డి ,,
కుండగురుగూలు ,,
తెచ్చుకొని రాంరెడ్డి ,,
ఆడుత వచ్చిరి ,,
ఆరె భోగమోండ్లు ,,
పాడుత వచ్చిరి ,,
బాజాల వారమ్మ ,,
సొంపుగ వచ్చిరి ,,

సన్నాయిల వారమ్మ || తుమిదియ్యాలో ||
డప్పులు నూటొక్క– ,,
కొమ్ములు కోటొక్క– ,,
ఆడుకుంట రాంరెడ్డి ,,
పాడుకుంట రాంరెడ్డి ,,
సోమనాల భావికి ,,
నీల్లకు బోతాడు ,,
పులిపచ్చి పిడకల్ల ,,
నిల్లు కాగబెట్టిరి ,,
సకాల–ని గంగుకు ,,
సావులమ్మ చేసుతాడు ,,
ఒొక్క–నాటి మోహానికి ,,
సావులమ్మ చేసుతాడు ,,
చెరియిన్ని నీల్లేమి ,,
పోసినాడోయి తల్లి ,,
గంగమ్మనప్పుడు ,,
కూసుండబెట్టిరి ,,
రాంరెడ్డి గూసుండె ,,
గంగమ్మ గూసుండె ,,
చెరియిన్ని బియ్యము ,,
చల్లినాడు రాంరెడ్డి ,,
ముద్దుగ సెల్లాల ,,
కట్టుకొన రాంరెడ్డి ,,
పువ్వులు బూకాలు ,,
గుప్పుకొన రాంరెడ్డి ,,

పాడెమీద ముద్దుగ || తుమిదియ్యాలో ||
పండబెట్టిరి గంగును ,,
సక్కని రాంరెడ్డి ,,
కూడుగాద పట్టినాడె ,,
గోయిందన్నారు ,,
పాడెను లేపినారు ,,
ఆడుకుంట పాడుకుంట ,,
తీసుకపోతరమ్మ ,,
దింపుడు కల్లాన ,,
దించిరమ్మ నాయితల్లి ,,
గోయిందన్నారు ,,
పాడెను లేపినారు ,,
కాట్లోను గంగును ,,
పండబెట్టినారమ్మ ,,
మనిషికి ఒొక్కటి ,,
గంధపు చెక్కాలు ,,
గంధపు చెక్కాలు ,,
కప్పినారు గంగుకు ,,
ఆవగింజ అంతానే ,,
అగ్గిగాద ముట్టించె ,,
గుబగుబ మంటల్లు ,,
గుప్పున లేస్తాయి ,,
తలపండు పగిలింది ,,
తగాద తీరింది ,,
అప్పుడు రాంరెడ్డి ,,

యేమాని అంటాడు || తుమిదియ్యలో ||
అయ్యలార తండ్రులార ,,
మీకు యివె దండమయ్య ,,
ఆయొక్క కాటిలోనె ,,
నన్నుగూడ వెయ్యండ్రి ,,
ఖర్జూరపండండి ,,
కాడులు కాలంగ ,,
అందరికి దండములు ,,
చేసెనమ్మ రాంరెడ్డి ,,
గిదగిద రాంరెడ్డి ,,
మర్రివృక్ష మెక్కెనమ్మ ,,
గంగమ్మ జడలతోటి ,,
పానాలు దీసుకొనె ,,
ఒక్కనాటి మోహముకు ,,
రెండు ప్రానములు పాయె ,,
గంగమ్మ కాటిలో ,,
కాలబెట్టి రాంరెడ్డిని ,,
చూచేటి జనులంత ,,
చూస్తునె వున్నరమ్మ ,,
వెల్లిపోయె రాంరెడ్డి ,,
చెల్లిపోయె రాంరెడ్డి ,,
ఆనాటి దీనాల ,,
అట్లగాద జరిగినాది ,,
యీనాటి దీనాల ,,
పదమయ్యి కలిగినాది ,,

అనుమన్న - కొండన్న

మనం మోహించిన వస్తువు మనకు లభించినప్పుడు మనలో చాలామందిమి మెదలకుండా వూరుకొంటాం. కాని కొందరిలో ఆ మోహం ద్వేషంగా మారుతుంది. దానివల్ల దుష్పలితాలు రాక తప్పదు.

ఈ కథలోని అచ్చమ్మ తన మరిదిని మోహించింది. మరిది లొంగలేదు. దానిమీద మగనికి - చిత్రాంగి లాగా - చాడీలు చెప్పింది. ఐనా, మగడు తొందరపడలేదు. నిజా నిజాలు తెలుసుకొన్నాడు. భార్యను చంపాడు. తమ్ముణ్ణి రక్షించుకొన్నాడు. భూస్వామ్య నాగరికతలోని ఒక విధమైన మనస్తత్వాలు యెలా వుంటాయోగూడా యీ కథ తెలుపు తుంది.

అనుమన్న కొండన్న వారన్నదమ్ములే
॥ ఓరచ్చ గుమ్మటీ ఓరచ్చ గుమ్మటీ ॥
అనుమన్న యేలేది అబ్బాము తేజీ ,,
కొండన్న యేలేది కొత్తాది తేజీ ,,
అనుపసేనుకు పొయిన అనుమన్న వచ్చే ,,
వచ్చి వాకిటనిలచి అమ్మాని పిలిచే ,,

అమ్మలే దనుమయ్య అంగట్లెపాయె ॥ఓరచ్చ గుమ్మాటీ॥
యెవ్వరై తే యేమి నీల్లియ్యరమ్మ ,,
పట్టుగొంగడి, కట్టె, పెట్టిగోడమీద ,,
కొలకూల చెప్పులూ గిలకూన యిడిసే ,,
చెంబుతో ఉదకాము చేతనీవాల్లు ,,
చిలకల్ల సిరిచెంబు గిలకూనముంచె ,,
చేతికీ చెంబిచ్చి చెయి బారజాచే ,,
మొకము గడిగిన నీల్లు మోటలై పారే ,,
పుక్కిలించిన నీల్లు బుగ్గలైపారే ,,
చేతులు గడిగిన నీలు చెలమలై పారే ,,
కాల్లు గడిగిన నీల్లు కాల్వలై పారే ,,
ఆకలై అనుమన్న యింట్ల కెల్లిండే ,,
దొంతుల్ల సందుదీ తోమాని గిన్నే ,,
బూద్దియ్యపువ్వేసి బూడ్డుగిన్నే తోమె ,,
సికూకాడు పువ్వేసి సిగిగిన్నె తోమే ,,
కాకరా పువ్వేసి గంగాలమూ దోమె ,,
పటపట మెతుకులు పటివేడంబలీ ,,
ఆకలై అనుమన్న తాను గూసుండే ,,
తలను బుచ్చాబెట్టి తలబారజూచె ,,
నీ తలను వడిపువ్వులు నా కియ్యవయ్యా ,,
పాపాలు గట్టాకు పాపకారొదినే ,,
పాపాలు మనమేడ పాసిపోయే మరిది ,,
దోసాలు గటాకే దోసకారీ వదినె ,,
దోసాలు మనమేడ దోసిపోయే మరిది ,,
మరిది రా ఓ మరిది మరిది అనుమయ్యా ,,

పెట్టమీదా పుంజు పారాద మరిదీ ॥ఓరచ్చ గుమ్మటీ॥
ఆవుమీదా కోడె పారాద మరిదీ ,,
ఆత్రాన అనుమయ్య యెల్లిపోయిండూ ,,
యిక్కడా అచ్చమ్మ యేమిజేసిందీ ,,
బంగారి జోడాల పలగగొట్టిందే ,,
పేయన్ని గిచ్చూచాలు గిచ్చుకున్నాది ,,
కట్టినా చీరల్లు చింపుకున్నాది ,,
తొడిగినా రవికెలూ చింపేసినాది ,,
అప్పుడూ అచ్చమ్మ యేమిజేసిందే ,,
యేడేడు మ్యాడాలు యెక్కిపోయింది ,,
తనుపండె పరుపుల్ల పండుకున్నాదీ ,,
గోడకు మంచమేసి గోడడన్నీ పండె ,,
అంతలో కొండయ్య యింటికొచ్చిండె ,,
వొచ్చి వాకిట నిలచి అమ్మాని పిలచే ,,
చెంబుతో ఉదకాము చేత నీ వాల్లు ,,
నువ్విస్తవూ తల్లి నీ గోడలేదే ,,
నా గోడలు నాయింట్ల జాడలేదమ్మా ,,
నువు పండె పరుపూల పండుకున్నదిరా ,,
అప్పుడూ కొండన్న యేమిజేసిండూ ,,
కుడిమీస మొడేసి గుడ్లెర్రజేసీ ,,
యెడమ మీస మొడేసి యెన్నెర్రజేసీ ,,
తెల్లాని గుడ్లాకు తెచ్చె రగుతాలు ,,
యేడేడు మ్యాడాలు యెక్కిపోయినాడు ,,
గడిదీయి మాంచాల గడిదీయె సకియా ,,
యెవ్వరానీ నేను గడిదీతునయ్యా ,,

నాతి నన్నెగవా నారాయుడానే ॥పిరచ్చ గుమ్మాటి॥
నీ యెత్తు పరాలు నేనేడ దెత్తూ ,,
వనతి నన్నెరుగవా పరమేసుడానీ ,,
పామువో తేలువో నాకేమి గుతూ ,,
జాడిచ్చి దరువాజ తన్ని దన్నిండే ,,
పుశిలాకు దరువాజ కుప్పబడ్డాది ,,
అచ్చమ్మ పండీన పరుపులకు పాయే ,,
పొర్లిచ్చి పొర్లిచ్చి చూడబట్టేను ,,
చిగురులాకి నీ తమ్ముడు చింపిపొయ్యిండు ,,
పెయిమీది రవికాలు చూపిచ్చినాదీ ,,
ఇగజూడు కొండయ్య యిగ జూడవయ్య ,,
సక్కాని చీరాలు చింపిపొయ్యిండూ ,,
బంగారు జోడాలు పలగగొట్టిండూ ,,
యిగజూడు కొండయ్య యిగ జూడవయ్యా ,,
పేయన్ని గిచ్చూచలు గిచ్చిపొయ్యిండూ ,,
అప్పుడూ కొండయ్య వేనుకాకు మరలే ,,
యేడేడు మ్యాడాలు దిగివచ్చినాడే ,,
వచ్చేనే కొండన్న వంటసాలల్లా ,,
పెండ్లాము గట్టేటి చీర గట్టిండే ,,
పెండ్లాము దొడిగేటి రవిక దొడిగిండే ,,
అచ్చమ్మ సొమ్ములూ కొండన్న బెట్టె ,,
బగారు జోడాలు పెట్టుకున్నాడే ,,
శేరుశేరు మట్టెలూ కాళ్ళ కేసిండు ,,
వంటానెసాలల్లా బండుకున్నాడు ,,
వచ్చేనే అనుమన్నవలె వేగిరంగా ,,

కొలుకూల చెప్పులూ గిలకూన యిడిసే ||ఓరచ్చు గుమ్మాట||

పట్టు గొంగడి కట్టె పెట్టె గోడవీాద ,,

వచ్చి వాకిట నిలచి అమ్మాని పిలిచే ,,

అమ్మలే దనుమయ్య అంగట్లెపాయె ,,

యెవ్వారై తే యేమి సీల్లి య్యరమ్మా ,,

చెంబుతో ఉదకాలు చేతసే ...ల్లు ,,

చేతికీ చెంబిచ్చి చెయి బారజూచే ,,

మొకము గడిగిన నీరు మోటలై పాే ,,

పుక్కిలించిన నీరు బుగ్గలై పారే ,,

చేతులు కడిగిన నీరు చెలమలై పారే ,,

కాల్లు కడిగిన నీరు కాల్వలై పారే ,,

ఆకలై అనుమన్న యింటికెల్లిండే ,,

దొంతుల్ల సందూది తోమాని గిన్నె ,,

బొద్దియ్య పువ్వేసి బొడ్డుగిన్నెదోమె ,,

కాకరా పువ్వేసి గంగాలమూ దోమె ,,

చికూకుడు పువ్వేసి సిరిగిన్నెదోమే ,,

పటపట మెతుకులు పడివెడంబాలి ,,

మర్ది రా వో మరిది మరిది అనుమయ్యా ,,

నీ తలలవడి పువ్వులు నా కియ్యవమ్మా ,,

పాపాలు గట్టాకె పాపాకా రొదినే ,,

పాపాలు మనమేడ పాసిపోయే మరిది ,,

దోసాలు గట్టకే దోసకారొదినే ,,

దోసాలు మనమేడ దోసిపోయే మరిది ,,

ఆవుమీదా కోడె పారాద మరిదీ ,,

పెట్టమీదా పుంజు పారాద మరిదీ ,,

అప్పుడూ అనుమన్న యెల్లిపోయిండే ॥ఓరచ్చ గుమ్మటీ॥
వంటసాలల్లోన వుండె కొండయ్య ,,
బంగారు చాకులూ అందుకున్నాడే ,,
పుట్యాడు వుప్పులో కత్తులూనూరే ,,
యెవరు గానకుండ కత్తి కడుపుల్లజెక్కి ,,
బగ్గునా మంటల్లు మండుతున్నాడే ,,
యేడేడు మ్యాడాలు యెక్కిపోయిండూ ,,
జాడిచ్చి దర్వాజ తన్నుదన్నిండే ,,
కుశిలాకు దర్వాజ కుప్పబడ్డాదీ ,,
అచ్చమ్మ మీాదనే కొండయ్యదుంకే ,,
సరసమ్మ లాడుకుంట సనిరొమ్ములేసే ,,
మేలు మేలనుకుంట మెడుత్తరించే ,,
అచ్చమ్మ రగుతాలు గనుమల్లదట్టె ,,
అచ్చమ్మ గట్టెటి చీర విడిచిండే ,,
సక్కాని రగుతాన చీరముంచిండే ,,
చేతుల్ల జాబులూ కొండయ్య బట్టే ,,
చిన్నదీ నీ బిడ్డ సమర్తలాడింది ,,
సక్కాని కొండయ్య జాబులేసిండే ,,
అచ్చమ్మకున్నారు యేడుగురు అన్నల్లు ,,
వచ్చేటి జాబులూ అందుకున్నారే ,,
నీలారి కన్నుల్ల నిలిచి చదివీరే ,,
చదువుతూ జాబులూ ధరినీకి గొట్టె ,,
సమర్త కబురూగాదు సావు కబూరు ,,
యేడుగురు అన్నల్లు యేనుగులమీాద ,,

గయ్యాడి వదినాలు గాడీలమీదా ॥ఓరచ్చ గుమ్మటీ॥
కొండయ్య పట్నాలు చేర వచ్చిండ్రు ,,
యేడుగురు అన్నల్లు యేనుగులు దిగె ,,
గయ్యాడి పడినల్లు గాడీలు దిగె ,,
అచ్చమ్మ అన్నల్లు యేడుగూరమ్మా ,,
గుబ్బగుబ్బ గుండెల్లు గుద్దుకొంటారే ,,
సావు సామాగ్రీ అన్నల్లుదెచ్చి ,,
గంధాము చెక్కాలు కాడుచేశ్చిండ్రు ,,
అచ్చమ్మను కొండయ్యను కూసుండబెట్టీ ,,
సావునే బియ్యాము అన్నాలుబోసీ ,,
సమర్త కబురాని మేమొస్తిమమ్మా ,,
సావు కబురూలాని చూడలేదమ్మా ,,
పాడెపై అచ్చమ్మను పండబెట్టిన్రూ ,,
ముంగాట కొండయ్య కుండబట్టిండే ,,
దింపుడూ కల్లాన దించిరచ్చమ్మనూ ,,
పెయిమీది సొమ్ములూ తీసుకొన్నారే ,,
అప్పుడూ కొండన్న బువ్వలేసిండూ ,,
గోవిందమన్నారు పాడె లేపిన్రూ ,,
గంధాము చెక్కాల అచ్చమ్మనూబెట్టి ,,
పాలావి సిద్దాలు వడబోసినారు ,,
అగ్గినే అప్పుడూ అంటుబెట్టీరీ ,,
తలపండు పగిలినే తగాదబాసే ,,
అచ్చమ్మ అన్నల్లు బాట బట్టీరీ ,,
యిక్కాడ కొండన్న యింటికొచ్చిండూ ,,
బుగులట్టి అనుమన్న యింటికి రాలేదు ,,

తమ్మునీ జాడల్ల అన్న బొయ్యిండూ ॥ఓరచ్చ గుమ్మటీ॥
తిమ్మునీమీదానె కొండయ్య పడే ,,
తమ్మాడ వోతమ్మి తమ్మి అనుమయ్య ,,
కోపాన నిన్ననే కొట్టేసి పేరా ,,
యిటువంటి తమ్ముడూ నాకేడ దొరుకూ ,,
తమ్ముని కడుపులో తలబెట్టినాడు ,,
తమ్మునీ బతిమాలి తోలుకొచ్చిండూ ,,
అనుమన్న కొండన్న వొక్కటాయారీ ,,
పాల్లనే మ్యాడల్ల నాల్లున్నరమ్మ ,,
పాడినా వారికే బ్రెహ్మలోకాలే ,,
విన్న వారికినేమి యిష్టపున్యాలూ ,,

నారవ్మ్మ

తెలంగాణాలో పటేళ్ళ పట్వారీల దోపిడీలూ దౌర్జన్యాలూ ప్రసిద్ధం. ఈ కథలోని పటేలు పశువ్రలాగా ప్రవర్తించుతాడు. అందుకు శాస్తిగా ఆఖరికి తన భార్యను పోగొట్టుకుంటాడు.

నారమ్మ వోనారి నాగముల్ల దారిలో । మూదిగోల్లా
నారి నాగముల్ల దారిలో ।।నా।।
నీ మొగడెల్లోజీ। యూడికో బొయ్యిండే ,,
కలమేలె కచ్చీరు । కయిదాలు బడ్డాయి ,,
వెట్టిబోయి యెల్లోజి । యెన్నడు వస్తాడే ,,
పటేల పటేల । పాపయ్య పటేల ,,
పోను ఆరు నెల్లు । రాను ఆరు నెల్లు ,,
పన్నెండు నెలలాకూ । వస్తాడు పటేల ,,
చెప్పులూ పొయినాయి । యెట్లానె నారమ్మ ,,
కూలివాండ్లా బెట్టి । కుట్టిస్త పట్టేల
తొండాలు పొయినాయి । యెట్లానె నారమ్మ ,,
కూలివాండ్ల బెట్టి । కుట్టిస్త పటేల ,,
బ్యాండ్లు పొయినాయి । యెట్లానె నారమ్మ ,,
కూలివాండ్లా బెట్టి । కుట్టిస్త పటేల ,,
పగ్గాలు పొయినాయి । యెట్లానె నారమ్మ ,,
కూలివాండా బెటి । పేనిస పటేల ,,
వరాలు దియ్యాలె । యెట్లానె నారమ్మ ,,

కూలివాండ్లా బెట్టి , తీపి స్త పటేల ॥నా॥
అలుకుకు అయితాది । ఎట్టానె నాకమ్మ ,,
కూలివాండ బెటి । అలికి స పటేల ,,
నారి నారి యనుకుంటు । నడింట్లో కొస్తాడె ,,
పోరి పోరి యనుకుంటా । పాయికాడి కొచ్చిండు ,,
పటేల పటేల । పాపయ్య పటేల ,,
నా మొగుడెల్లోజి । పట్టికి బొయ్యిండు ,,
పట్టిబోయి ఎల్లోజి । యెన్నడు నస్తాను ,,
పసిపాపకొంగును బట్టి । పడగుంజె పటేలు ,,
పాపయ్య పటేల । కాలైన ముకేకాను ,,
అయ్యాయ్యో పటేల । అన్యాలమేమయ్య ,,
అప్పుడూ పటేలు । మంచాన జేరిండు ,,
నాకమ్మ, పటేలు । మంచాన మీదాను ,,
పట్టెమంచమూ మీన । పవళించె పటేలు ,,
పటేలా, నారమ్మ । మాట్లాడుతున్నారె ,,
పన్నెండు దర్వాజల్ । బంద జేసీనాది ,,
వెట్టిబోయి యెల్లోజి । వేగిరానొచ్చిండు ,,
అప్పుడూ యెల్లోజి । యేమాని పిలచేను ,,
కడ దర్వాజ కాడ । యెల్లోజి నిలబడి ,,
కొండకూతలె యేసి । యెల్లోజి బిలిసిండె ,,
దిగులుపడినారమ్మ । దిగ్గునా లేచింది ,,
పాటేల పాటేల । పాపయ్య పాటేల ,,
వెట్టిబోయి యెల్లోజి । వేగిరా నొచ్చిండు ,,
పన్నెండు దర్వాజల్ । పనతి దీసీనాది ,,
అప్పుడూ పటేలు । మెట్లానె వుకుకమ్మ ,,

సందీల బడ్డాడు । మందీలకెల్లిండు ।నా॥
అప్పుడు యెల్లోజి । మనసున బెట్టిండు ,,
వుప్పువ తనకత్తి । మెప్పగ నూరిండు ,,
నారమ్మ దెగ్గరాకు । యెల్లోజి పోయిండు ,,
వరసమ్మ లాడుకుంట । సనిరొమ్ము లేసిండు ,,
మేలు మేలనుకుంట । మెడు త్తరించింపు ,,
వుక్కుయి గొల్యాలు । చిక్కుయి తాళాలు ,,
వుక్కూయి తాళాలు । వూడకుంట యేసిండు ,,
యెల్లోజి యెక్కాడో । యెల్లిపోయిండమ్మ ,,
మూడు దినమూలయ్యె । నారమ్మ చెల్లిపోయి ,,
అప్పుడు పటేలు । మూదిగిండ్లకొచ్చిండే ,,
చిన లచ్చి పెద లచ్చి । నారమ్మ లేదేమె ,,
అయ్యయ్యో పటేల । అన్యాల మేమయ్య ,,
పెట్టిబోయి యెల్లోజి । వేగిరానొచ్చిండు ,,
యెల్లోజి వచ్చిండు । మూడు దీనములాయె ,,
మూడు దినములసంది । నారమ్మ లేదయ్య ,,
చిన లచ్చి పెద లచ్చి । నారమ్మ యింటికాడ ,,
నారమ్మ యింటికాడ । చెడకంపు పొడకంపు ,,
వుక్కుయీ దర్వాజ । వూడదన్నె పటేలు ,,
యింట్లోకి పటేలు । యెల్లి చూసీనాడె ,,
పట్టెమంచమువీద । పండుండె నారమ్మ ,,
నారమ్మ తనువేమొ । చెడకంపు పొడకంపు ,,
అప్పుడు పటేలు । తనేమి జేసిండె ,,
చినలచ్చి పెదలచ్చి । యిక్కాడ రండమ్మ ,,
పన్నెండు మూదిగల । పటేలు పిలిచిండు ,,

వచ్చిరీ మూదిగలు । వలెవేగిరానా ,,
నారమ్మ యింటికీ । అంగరూ వచ్చిరీ ,,
పటేల పటేల । పాపయ్య పటేల ,,
ఆర్తాన నారమ్మ । పానాలు తింటివా ,,
అప్పుడూ పాటేలు । తానేమి జేసిండు ,,
సావు సామాగ్రిని । పటేలు దెప్పించె ,,
నారమ్మ సావులూ । పటేలు జేసిండు ,,
దినాలు వారాలు । పటేలు జేసిండు ,,
నారమ్మ సావయ్యి । మూడు నెల్లూ ఆయె ,,
యెల్లోజి ఆమీద । యెట్లానె వస్తాడు ,,
ఎంచక్క యెల్లోజి । చెప్పులు జేసిండు ,,
అప్పుడు యెల్లోజి । యాడికి వస్తాడే ,,
పటేలు కాడికి । పోయిండె యెల్లోజి ,,
చేతుల్ల చెప్పులూ । పటేలు జూసిండె ,,
అప్పుడూ పాటేలు । యేమాని అంటాడె ,,
అయ్యయ్యో యెల్లోజి । అన్యాల మేమయ్య ,,
వెట్టిబోయి యెల్లోజి । యెన్నాడు వస్తివీ ,,
పోను ఆరూ నెల్లు । రాను ఆరూ నెల్లు ,,
యేడు నెల్లూ నేను । యీ చెప్పులు గుట్టిన ,,
యెంతాని ధరలూ । చెప్పులాకు జెప్పితావు ,,
యెట్లంట చెప్పులు । కొంటావు పటేలు ,,
యిల్లు యిచ్చినాగాని । యియ్యాను చెప్పులు ,,
మామ్లూ యిచ్చిన । చెప్పులూ యియ్యాను ,,
యింకేమి అడుగుతావో । అడుగార యెల్లోజి ,,
యెవసాము యిస్తాను । యిచ్చేవ చెప్పులు ,,
యెవసాము నాకొద్దు । నే నియ్య పటేల ,,

యేమిసేతు యెల్లొజి । యేమిస్తె యిచ్చేవు ,,
యేడు దొడ్లాకాడ । కోడెల మందాలు ,,
కోడెల మందాలు । తోలిస యెల్లొజి ,,
కోడెలు వద్దయ్య । చెప్పులు యియ్యాను ,,
చెల్లెల నిస్తాను । ఇచ్చేవ చెప్పులు ,,
చెల్లెలు నాకొద్దు । చెప్పులు యియ్యాను ,,
తల్లిని యిస్తాను । యిచ్చేవ చెప్పులు ,,
తల్లి నాకొద్దు । చెప్పులు యియ్యాను ,,
మరదండ్లనిస్తాను । ఇచ్చేవ చెప్పులు ,,
మరదండ్లు నాకొద్దు । ఇయ్యాను చెప్పులు ,,
పెండ్లాన్ని యిస్తాను । ఇచ్చేవ చెప్పులు ,,
పకపక యెల్లొజి । పక్కున నవ్వింది ,,
పక్కున నవ్విండు । చెప్పులు యిచ్చిండు ,,
ఇంకేమి ఆలిసాము । తోలియ్యి పటేల ,,
పాపయ్య పెండ్లాము । ఆ రెడ్డి సానమ్మ ,,
అప్పుడు పటేలు । పైనాము చేయబట్టె ,,
ఆ రెడ్డి సానేమొ । ఆమేమి యంటాది ,,
అయ్యయ్యొ యెల్లొజి । అన్యాల మేమిరయ్య ,,
మేము జూస్తె కాపులము । నువ్వుజూస్తె మాదిగవు ,,
బగబగ యెల్లొజి । బగ్గున మండాడు ,,
అయ్యయ్యొ రెడ్డిసాని । అన్యాల మేమమ్మ ,,
పటేలు పటేలు । నీ మగడు పటేలు ,,
మాదిగోని పెండ్లాన్ని । మంచాముమీదాను ,,
పెట్టుకొని పన్నాడు । పటేలు పాపయ్య ,,
పటేలు పెండ్లాన్ని । మాదిగోడు దెచ్చుకొనె ,,
మాదిగ వాడల్ల । వున్నది రెడ్డిసాని ,,
అక్కడ పటేలు । యిక్కడ యెల్లొజి ,,

అల్లనేరాడి

అల్లల్ల నేరాడి । అల్ల నేరాడి ॥అ॥
అన్న జెల్లెలు గూడి । తొవ్వ నడువంగా ,,
అల్లిబిల్లి వున్నయ్యి । అల్ల నేరల్లూ ,,
అల్ల నేరడికింద । చల్లాని చెలిమే ,,
చల్లాని చెలిమాల । సద్యారగించీ ,,
సద్ది తిన్న గుడ్డ । జలదిలో బిండీ ,,
పచ్చాని చెట్టుకింద । పచ్చడము పరిచీ ,,
అన్నా జెల్లెలుగూడి । అల నిద్రబోయిరీ ,,
తొడిమ మూగిన పండు । తొవ్వమీదా పడె ,,
అన్నన్న రఘురామ । అన్న రఘురామా ,,
యీ పండు మనయింట । యెవ్వరిని బోలూ ,,
పండు మీ వదినయా । పలవరసబోలూ ,,
అన్నన్న రఘురామ । అన్న రఘురామా ,,
యీకాయ మనయింట । యెవ్వరినిబోలూ ,,
కాయ మీ వదినయా । కన్నుల్లుబోలూ ,,
అన్నన్న రఘురామ । అన్న రఘురామా ,,
యీ పిండె మనయింట । యెవ్వరినిబోలూ ,,
పిండె మీ వదినయా । పిక్కల్లబోలూ ,,
అన్నన్న రఘురామ । అన్న రఘురామా ,,
యీ తీగె మనయింట । యెవ్వరినిబోలూ ,,
తీగె మీ వదినయా । తిరుమాణిబోలూ ,,
అన్నన్న రఘురామ । అన్న రఘురామా ,,
జోడు తొంబండ్లుగట్టి । జోలల్లు పాడి ,,
తోడంత యిస్తమాయె । మోటి రఘురామ ,,
జెల్లెలా నీ పంచ । చేరమంటీవా ,,

తెలుగుల జానపద వెలుగులు

తెలంగాణా జానపద గేయాలు:

నా బాల్యంలో నేను పొలాలవెంట వొంటరిగా తిరుగుతూండే వాణ్ణి ఆ పొలాల పచ్చదనం, ఆ చల్లని నిర్మలమైన గాలీ మనసుకి హాయి గొల్పుతుండేవి. అయితే కేవలం అందుకోసంగాదు నేను తిరిగింది; నాట్ల కాలంలో, కోతల కాలంలో, కూళ్ళల కాలంలో వ్యవసాయ కూలీల గొంతులు గింగురుమంటూ జానపద గేయాలు పాడుతుండేవి; మధ్యమధ్య గొడ్లకాపర్ల "ఇల్లాయి లిల్లాయి" పాటలు వినిపిస్తుండేవి. అవి వింటూంటే హృదయంలో యేవో కమ్మని తియ్యని భావాలు రేకెత్తుతుండేవి.

జానపద గేయాల పుట్టుక:

సంగీత ప్రభావం మానవులమీదే గాక జంతువులమీదా చివరకు చెట్లమీదా మొక్కలమీదకూడా వుంటుందని శాస్త్రజ్ఞులు రుజువుచేశారు. వొక్కొక్కరకపు సంగీతానికి ఆవులు మొదలగువని యెక్కువ పాలు యిస్తాయనీ పంటలు యెక్కువ పండుతాయనీ జపాన్ మొదలగుచోట్ల జరిపిన పరిశోధనల ఫలితంగా వెల్లడియింది.

సంగీతం అనేది ధ్వనిజనితం; ధ్వని అనేది ప్రకృతిసిద్ధం; కాబట్టి దాని ప్రభావం హెచ్చుగానో తగ్గుగానో అనేక జీవరాసులమీద వుండడం సహజం. కాబట్టి మానవుడు మాట్లాడ్డం నేర్చినప్పుడే పాడుకోవడం (నలుగురికీ అర్థమయ్యేట్లు)ఆరంభించాడు. మానవులలాగానే పశువులకీ, పక్షులకీ వివిధ రసాలూ— దుఃఖం, అసూయ మొదలగు

వని—వున్నాయి. కానైతే వాటి భావప్రకటన మటుకు ఎబ్బెట్టుగా తోచవచ్చు. మనసులోని భావాల్నిబట్టే జానపదగేయాలు పుట్టినాయి; ఆ భావాలకు అనుగుణ్యంగానే ఆ గేయాల రాగాలుకూడా వున్నాయి. కనక జానపద గేయాలనేవి మానవుని హృదయంనుండి నేరుగా పుట్టినాయి. అవి పరిశుద్ధం చేయని బంగారంలాంటివి. ఫెళ ఫెళమని భూమి బ్రద్దలై స్రవుస పొంగిపొరలే పాతాళగంగ వంటివి. వాటిలోని స్వేచ్ఛతా, స్వచ్ఛతా, శక్తి అపూర్వమైనట్టివి. బీదప్రజానీకపు హృదయాల్లో పుట్టిన ఆ పాటలు ఆ ప్రజానీకాన్ని వుద్ధరించడం నేను అనేక పండలసార్లు గమనించాను. వా రాపాటల్ని ప్రేమ కన్నబిడ్డల్లాగా ప్రేమించుతారు.

యే పాట యెప్పుడు పుట్టిందో యెవరి హృదయం నుండి పుట్టిందో యెవరూ చెప్పలేరు. అందుకు ప్రధాన కారణం వొక్కటే వుంది: యే జానపదగేయమూ గూడా యే వొక్క హృదయంనుండి గూడా పుట్టిందిగాదు; అది అనేక హృదయాల సమ్మేళనంమూలంగా జనించిన జలపాతం. అంతేగాదు, వొకప్పుడు జనించిన పాట ఆనోటా ఆనోటాపడిఅనేక మార్పులకూచేర్పులకూ గురవుతుంది.వొక సారి నాకు వ్యవసాయ కూలీలు కొందరు వొక పెద్ద పాట వినిపించారు. మర్నాడూ, మూడోనాడూ అదేపాట పాడించితే కొంచెం చేర్పులతో మార్పులతో పాడారు. అలా సహజ కవిత్వ ధోరణివల్ల జానపద గేయాలు కొంచెం పరిణామం చెందుతూ వుంటాయి. కనక వాటికి కర్తసి, కాలాన్ని విస్పష్టంగా నిర్ణయించడానికి వీలుగాదు.

జానపద గేయాలకు యతులూ ప్రాసలూ హద్దులూ పద్దులూ అంటూ యేమీలేవు. ఆకాశానికి అంతమెక్కడ! లేళ్లలాగా సెల యేళ్లలాగా అవి సహజ సౌందర్య సంశోభితాలు.

చిలికే, చిప్పిలే రసాలతో చిన్నారి పాటలు :

తెలంగాణా గ్రామాలలో తిరుగుతూంటే జానపద గేయాల సంఖ్యకు అంతులేదా అనిపించింది: తెలంగాణాలో యెంతమంది మనుష్యులున్నారో అన్ని గేయాలున్నాయనిపించింది.

తెలంగాణాలో అత్యంత ప్రసిద్ధమైనది యెల్లమ్మ కథ. ఇది పెద్దది; పూర్తిగా చెప్పాలంటే రెండు రాత్రిళ్లకు తక్కువ పట్టదు. ఇంతకంటే పెద్దది—నల దమయంతి కథ—వుంది. అది చెప్పాలంటే వీడు రాత్రిళ్ళు పడుతుంది !!! ఈ కథలుచెప్పే స్త్రీల సహజ కవితా స్ఫోరణిని నేను గమనించాను. వారు మామూలు వ్యవసాయకూలీలే! ఐనా కథలో నిమగ్నమైపోయి యిప్పుడు చెప్పిన చరణాన్ని మళ్ళీ సారి చెప్పమంటే వారు భావం చెడకుండా మార్చిచేసి చెప్పేవారు!

ఇకను చిన్నపాటలనూ వాటి భావాల్నీ పరికించండి—

సరసం :

యీ క్రింది గేయాల్లో ప్రేమా, నిర్మలత్వమూ అగుపడతాయి; మోటుతనంగానీ అహంభావంగానీ అగుపించవు.

గడ్డామీది గుడిశేదాన గంగాకూడగు వాజాదాన
గంగమ్మో చీరెట్లా కట్టినావే జాన
గంగమ్మో రవికెట్లా తొడిగినావే జాన
గంగమ్మో సొమ్ములెట్లా బెట్టినావే జాన
గంగమ్మో మెట్టిలెట్లా బెట్టినావే జాన
గంగమ్మో జోడట్లా బెట్టినావే జాన
గంగమ్మో దసనెట్లా బెట్టినావే జాన
గంగమ్మో బొట్టెట్లా బెట్టినావే జాన
గంగమ్మో కాటికెట్లా బెట్టినావే జాన

చీటికీర జాలీకొంగు! యూపాకాయు సుక్కాబొట్టు గంగమ్మో!
యూలా కుంకె వోట్టూబెట్టు గంగమ్మో
వూరికే వూరోడూగాదు! పల్లేరూ పటేలూగాదు
గంగమ్మో! ఆ యేమన జీతాగాడు గంగమ్మో ॥గం॥

మరొకటి—

నెత్తిమీదా యెలమంచి సుట్టా! సుట్టమీద
సున్నాపు తట్టా
దియ్యే దియ్యే దియేరతండా! పెండదియ్యే
వో మాలగంగూ
నగసీ పట్టాకే పెండా! కొడుతాదీ గంగూ యెండా
నీవుజూస్తే యెరుకలదానవ్! నీ సాయా
బోగము నాయా
నీవుజూస్తే యెరకలదానవ్! నీ రవికే అద్దాల రవికే
నీవుజూస్తే యెరుకలదానవ్! నీ సీరా నింబోలు సీరా
నీవుజూస్తే యెరుకలదానవ్! నీ మెడలో బంగారికంటే
యాడికి బోతావే గంగూ! నెత్తిమీదా లేదే కొంగూ
కాళ్ళు గాలంగాబోతవ్! ఖబరేమో చెప్పవె గంగూ

అందుకు "గంగు" సమాధానం చినండి :

కట్టమీదా తుమ్మాచెట్టూ! గజ్జలేరాబోతనె బావా
కట్టమీదా రేసిజెట్టూ! కాయలే రాబోతనె బావా

వి ర హ ం :

యీ గేయంలోని యువతి తాపీగాకూచుని తపన పడకుండా పనిచేస్తూనే విరహవేదన పొందుతూంది. ఇందులోని వర్ణన సొంద ర్యంగూడా గమనించండి.

నల్లగోడికి పిల్లలందం నమిలికీ కనుసోదలందం
నడుమబాయ్యో నల్ల పిల్లకు యెడమచేతికి
గాజు లందమూ । కల్యానరాయా

ముంగటీ నా గాలివాడా మత్యాలా పోగులాడా
నిన్ను జూచిన కన్య లీద్దరు నిన్నె కలువ
కోరుతున్నారో । కల్యానరాయా

యెనుకా నా గాలివాడా యెండికట్లా బల్లెపోడా
దాపడెద్దూ దూపుగోనే ధర్మపురీ చలమ
గోలయ్యా । కల్యానరాయా

ఆకుమీదా పసుపుమేసీ అంతురా నామాలుగట్టా
మాలలా యెవ్వారు లేరయ్యా మాల చిన్నా
బోయినాదయ్యా । కల్యానరాయా

మిద్దెమీదా మిద్దెగట్టీ మిద్దెకూ రంగూలువేయా
మిద్దెమీదా యెవరు లేరయ్యా మిద్దె
చిన్నబోయినాదయ్యా । కల్యానరాయా

దంచిదంచి నిన్నెజూతూ దంచలేకా నిన్నెజూతూ
ధరని వయసూ నిలపలేనయ్యా । కల్యానరాగూ
చెరిగి చెరిగీ నిన్నెజూతూ చెరగలేకా నిన్నెజూతూ
చేడెవయసూ నిలపలేనయ్యా । కల్యానరాయా

పట్టిపట్టీ నిన్నెజూతూ పట్టలేకా నిన్నెజూతూ
పత్తికొనలూ యెక్కి జూతయ్యా । కల్యానరాయా
కోరి కోరి నిన్నెజూతూ కూడలేకా నిన్నెజూతూ
కొమిరగొయ్యా లెక్కిజూతూ కోడెవయసూ
నిలపలేనయ్యా । కల్యానరాయా॥

చాట్లపల్లి అంగడి :

ఇందులో వొక చరణంలో ద్వ్యంద్వార్థముంది; అంగువల్ల ఆ చరణం పాడుతూంటే శ్రోతలు పకాలున నవ్వుతారు. కాగా, పాత్ర ల్ల సంఘర్షణగూడా సూచనప్రాయంగా యిందులో అగపడు తుంది :

చాట్లపల్లం గాడి నెత్తిమీద గొంగాడి
మామో, దొంగాల బయమంట సూడూ ॥మామో॥

రెండ్లిండ్లసందు నారోలెక్కి గంచంగ
మామో, ఝున్నూ ఝున్నూంటాది సూడూ ,,
అత్తాకూ వంచుసీర నాకూ మొలంచు సీర
మామో, సీరన్న నాకు దేవుసాలా ,,
ఆ సీర గట్టుకొని బజార్లలో పోతుంటె
మామో, నేనెంత దైటున్న సూడూ ।మామో।
మామో నేనెంత సోకిస్త సూడూ ,,
ఇంటెనక గొబ్బాలో ఈతకల్లున్నాది
మామో, ఇద్దరము దాగుదాము రావే ,,
మెర్రంగ విక్కేసి వర్గుమీద కూసుంటె
కోడలా సంసారి వనుకొంటి సారా ॥కోడలా॥
కోడలా సన్నాసివైతివె సారా ,,

వదినా మరుదులు

ఇందులో హైదరాబాదులోని లాల్ దర్వాజా ప్రస్తావన వుంది :

లాలూదర్వాజ నల్లకాడా మరిదే
గంగుల కుండెత్తే వనాడే మరిదీ ॥లా॥
సింతా జెయ్యకు నా శిస్నివదినే
సీరెల్ జోడాల్ సీకు దెస్తానమ్మో ॥సిం॥

రద్దీసెయ్యకు నారాజే వదినే
సైకిల్ జోడాల్ నీకు దెస్తానమ్మో్నా ॥ర॥

బద్దీ సెయ్యకు నా బాపా వదినే
బంగరు కడియాల్ నీకు దెస్తానమ్మో్నా ॥బ॥

బలవంతపు పెళ్ళిచేసుకొన్న యువతి శాపాలు :

అన్నా నీ తలకురులూ సన్నసూదుల్లో —— —— గోగుల్లో
యెంబెట్టీ సాకీనావుర యెలదీ నాయన్నా ,,
అచ్చ మావులపాలూ పచ్చి కొబ్బేరా ,,
కనరానీ రాజ్జనా నన్ను స్తీవన్నయా ,,
అన్నా నా వుసురూ యెవ్వానికీ దలగా ,,
కూసుండీ శెప్పీనా కులాస్కీ దలగా ,,
బలాలు శెప్పీదా బామ్మనికీ దలగా ,,
వుస్తెలు జేసినా అవుసులోన్కి దలగా ,,
తలంబ్రాలూ లేసినా తల్లిదండ్రీకి దలగా ,,
వడివెలూ బోసీనా వనితలకూ దలగా ,,
మట్టెలూ జేసీనా అవుసులోన్కీ దలగా ,,
అయిరేండ్లూ యిచ్చీనా కుమ్మరికీ దలగా ,,
మంగలార్తుల్ బట్టినా మగువలకూ దలగా ,,
వుస్తెలూ గట్టినా పురుషునికీ దలగా ,,
మాట్లాడీ వచ్చీనా మామకు దలగా ,,
బమ్మ ముల్లేసినా బామ్మలకూ దలగా ,,

పై పాటలో మన కులం కట్టుబాట్లవల్ల జరిగే అన్యాయం ధ్వనించుతూంది. అంతేగాదు. ఆ యువతి పురోగమించే ప్రపంచానికి చెందినట్టిది. ఐనా, యెంత బాధవున్నా, వున్నా కులం కట్టుబాట్లని త్రోంచలేకపోయింది ;

హాద్దుల్ని అధిగమించ లేక పోయింది. తత్ఫలితంగా కానరాని దేశానికి తోలబడింది ; ముక్కూ మొహం యెరుగనివాడికి ముడివెయ్యబడింది. కాని వొకసారి అత్తవారింటికి చేరినాక ఆమెలోని ఆవేదనా, విప్లవత్వము పెల్లుబికినాయి. అందరూ ఆమె శత్రువులుగా అగుపించారు.

ఈ పాటపాడుతుంటే స్త్రీల కండ్లు చెమ్మగిల్లడం నేను చూశాను.

గొల్ల భామలు

ఇందులో "పడమటి గొల్లలు", "నెల్లూరి గొల్లలు" అనే పదాలున్నాయి. తెలంగాణాలో పడమటి గొల్లలంటూ యెవరూ లేరు; యెవరినీ అలా అనరు. పోతే యిక నెల్లూరు ప్రస్తావన వుండడాన్నిబట్టి తెలంగాణా కెప్పుడో ప్రవాసం వచ్చిన కోస్తా ఆంధ్రులు గేయమా అనిపిస్తుంది :

పాలో పాలాని వచ్చీరమ్మ-యీ పడమటిగొల్లలు ॥పా॥
దశరత కవ్వము
విసిరేటి గిన్నెల
చేసీ వెన్నాలు దీసీరమ్మ
యీ చేడెర గొల్లలు ॥పా॥
పెరుగో పెరుగూనీ వచ్చీరమ్మ
యీ ప్రేమతో గొల్లలు
దశరత కవ్వము
విసిరేటి గిన్నెల
వెన్నాలూ దీసీరమ్మ
కీర గొల్లలు ॥పా॥

సల్లోసల్లానీ వచ్చీరమ్మ
ఆ సకీయలు గొల్లలు
దశరత కవ్వము
ఁసిరేటి గిన్నెల
చేసీ వెన్నాలు దీసీరమ్మ
యీ సక్కని గొల్లలు ॥పా॥

నెయ్యో నెయ్యానీ వచ్చీరమ్మ
యీ నెల్లుగొల్లలు
దశరత కవ్వము
విసిరేటి గిన్నెల
చేసీవెన్నాలు దీసిరమ్మ
యీ పడుచులు గొల్లలు ।పా।

కామపిపాసతకు కన్యబలి

ఈ గేయంలో ఆధునిక లక్షణాలున్నాయి. అంతేకాదు. ఇందులోని లింగంపల్లి ఉటంకింపు చూస్తే యిది హైదరాబాదు నగర పరిసరాలకు సంబంధించిందా అనిపిస్తూంది. నిజానికి యీ గేయం హైదరాబాదు పొలిమేర గ్రామాల్లో వొకప్పుడు మలాఖ్‌జిగిరినుండి సేకరించబడింది:

తల్లీ కొక్క పిల్లానట—నా బాల గంగాదరి
తారామీది బొమ్మానట ,,
నింగంపల్లి[1] కిచ్చీరట ,,
అత్తామామ లున్నారట ,,
బావల్లూ వున్నారట ,,

---

1 నింగంపల్లి = లింగంపల్లి

మరదుల్లూ వున్నారట ,,
యారల్లూ[2] వున్నారట ,,
నింగపల్లీ కిచ్చీరట
నీల్లూ బోసుకున్నాడట ,,
కళ్లిను కాకలు పూలట ,,
కలువానేమొ పాయేనట ,,
నీరుడోడు[3] బ్యాగరోడు[4] ;,
ఆమే నేమొ అడిగీరట
రానూ పొమ్మన్నాడట ,,
ఆల్లూ పగబట్టీరట ,,
పుట్యాడూ వుప్పూన ,,
కత్తు లేమొనూరీరట ,,
సరమ్మా లాడుకుంట ,,
సన్నూలేమో పొడిశేరట ,,
వెన్నుల్లో శెక్కీరట ,,
కడుపుల్లో శెక్కీరట ,,
ఆల్లిల్లూ గూడినరు ,,
బాలాపానాం బోయె ,,

.....

---

2 యారల్లు = యారండ్లు = తోడుకోడళ్ళు

3 నీరుదోడు = పొలాలకు నీరుబెట్టువాడు

4 బ్యాగరోడు = సమాధులు త్రవ్వడం, చితులు (కాష్టాలు) పేర్చడం

యితడిపని: వీరబాహుకులం

బచ్చలి కూర

యిచ్చాబచ్చల్ల కూర్చున్నదీ-నవ్వాననాయనభారతి
యిచ్చుతుంటె గంపెడ్తున్నదీ ,,
చెరుగుతుంటె చేటెడ్తున్నదీ ,,
వండు తుంటె కుండెడ్తున్నదీ ,,
కలుపుతుంటె తెడ్డెడ్తున్నదీ ,,
తింటుంటె తీపికొడుతున్నదీ ,,

మాలదానిపాట

దీనిపేరు "మాలదాని పాట". ఐనప్పటికీ దీన్ని మాలలే (హరిజనులే) పాడుతూంటారు. ఇంపులో మోటు సరసం వుంది; కాని మూర్ఖత్వం, ముష్కరత్వం లేవు. కాగా, యిందులో గుంటూరు ప్రస్తావనవుండడంవల్ల ఇది మిశ్రమ గేయం అనుకొంటున్నాను.

తెచ్చినాడే దారపుండ
కుచ్చినాడే మల్లెలదండా
యేసుకోయే మాలగానా మెల్లంగా మెడ లొంచీ ॥
తాటికమ్మల గుడిసెదానా
తల్లిదండ్రులు రోసినదానా
యికనైనా యియ్యవె కమల తెల్లరాల్లవి కమ్మలజోడూ ॥
ఈతకమ్మల గుడిసెదానా
యిరుగుపొరుగు రోసినదానా
యిగనైనా యియ్యవె కమల తెల్లరాల్లవి కమ్మలజోడూ॥
వుట్టమీద పాలపిట్టా
పట్టబోతే తేలుకుట్టె
మంత్రమేసే జానవైతే మల్లెపుష్పాల శాపదీతు॥

గుట్టమీదా గువ్వగూసే
కట్టమీదా కొజు పలికే
చెన్నరాయుని గుట్టమీదా సన్నగాజుల చప్పుడాయే॥

గోమ చెంకయ కొట్టంమీదా
సుట్టుముట్టూ చెంగాయిసీరా
మడ్త మడ్త జూడబోతే మారుమడ్తా కానబాడె॥

కట్టపొంటి పోయేదానా
కడుపెట్లా అయినాదే
కడుపు గంగప్ప....కడుపూలో పిల్లుండె॥

అట్లట్లా పోయేదానా
అద్దాల రవికెదానా
అద్దాల రవికెమీద బుద్దుండే నాది చాలా॥

గుంటూరీ చిన్నదానా
గురుగింజ కోకదానా
గురుగింజా కోకమీద గుంజిందే నా మనసూ॥

దుమ్మూజూడూ దూళిజూడూ
దున్నపోతుల భారు జూడూ
పొట్ల చెరువూ కట్టమీదా పొట్టి లంజల భారు జూడూ
చింత జూడూ చిగురు జూడూ
చిన్నదాని వలపు జూడూ
అద్దములో నీడ జూడూ యిద్దరికీ జోడు జూడూ

రామయ్య పాట

ఇది పల్లెటూరి రహస్య ప్రేమికుల పద్ధతులు కొన్నిటిని తెలుపుతుంది.

ఇందులోని మొదటి ఆరు చరణాలూ "పిల్లనగ్రోయ్యా" (పిల్లన గ్రోవి), నాగసారం వాయిద్య సంగీత ప్రభావం పల్లెటూరి హృదయాలమీా దెలావుంటుందో తెలుపుతూ, మిగతా చరణాలు ఎొక పల్లెటూరి ప్రియరాలు తన ప్రియుడు తనతో కలసికొనేందుకు కావలసిన కొన్ని మార్గాలు చెబుతున్నాయి.

పిల్లన గొయ్యా వట్టుకోనీ పిల్ల నాడల కెల్లి రాంగా
పిల్లనగొయ్యా పిలుపులకయ్యా । నా రామయ్యా ।
పక్కలేమో జల్ జల్ మానెయ్యా । నా రామయ్యా ॥
నాగసారము బట్టుకోనీ నడికాంతల కెల్లి రాంగా
నాగసారము నాగులకయ్యా । నా రామయ్యా ।
నడుమేమో జల్ జల్ మానెయ్యా । నా రామయ్యా ॥
కూడుబెడ్తా కుడిసిపోర పిల్ల వస్తది తోలుకపోర
మల్లులేని మల్లెకిండయ్యా । నా రామయ్యా । ముద్దుబెట్టి
మల్లిదోలయ్యా । నా రామయ్యా ॥
ఇంటివెనుకా యాతవనమూ యెట్లువత్తనె ఆడుదానా
కొమ్మమీదా కాలుబెట్టయ్యా । నా రామయ్యా ।
రొమ్ముమీద పడదుంకయ్యా । నా రామయ్యా ॥
కుంపిని రూపాయిబెట్టీ కుచ్చులా చెప్పులూ దెస్తీ
చప్పలిడిశీ చేతబట్టయ్యా । నా రామయ్యా ।
చప్పుడు గాకుండ రావయ్యా । నా రామయ్యా ॥
కనుగుడ్లూ కుడుకుబెట్టీ కన్నీరు యెసరుబెట్టీ
కాపురాన నన్ను కూడయ్యా । నా రామయ్యా ।
కంకెడన్నా తినిపోవయ్యా । నా రామయ్యా ।
నా గన్న

నాగుబాము యెంత ప్రమాదకరమో అంత గోష, పౌరుష సౌందర్యంలో హుందాతనంలో వెలుగొందుతూంటుందని అందరికి

తెలిసిందే. అది పడగ విప్పి ఆడుతూంటే, నెమలి తన పింఛం విప్పి నాట్యం చేస్తున్నంత హుందాతనం ఉట్టిపడుతూంటుంది.

నాగుబామును ఆంధ్రప్రదేశ్‌లో దేవతా స్వరూపంగా పూజిస్తారు. వాటికి గుళ్ళు, గోపురాలుకూడా వున్నాయి. కృష్ణాజిల్లాలోని మోపిదేవిలోనూ, గుంటూరు జిల్లాలోని గోవాడలోను అలాంటి గుళ్ళున్నాయి. కొన్నిచోట్ల సుబ్రహ్మణేశ్వరస్వామి అని అంటారు.

నాగుపామును చంపబోతుంటే చాలా మంది చంపనివ్వరు. చనిపోయిన నాగుబాముకి మనుష్యులకి మల్లే దహన సంస్కారం చేస్తారు.

తెలంగాణాలో నాగుబాములు అగుడైనా, అనంటే ప్రత్యేకమైన భయభక్తులున్నాయి.

దిగూదిగూ నాగో	నాగన్న
దివ్యాసుందరి నాగో	,,
అడ్డాగోడలమీద	,,
అలిగీ పన్నవు నాగో	,,
కొమిరా గొయ్యాలమీదా	,,
సాగీ పన్నవు నాగో	,,
అచ్చా మావుల పాలూ	,,
నల్లావుల పాలూ	,,
నీ వుట్టలో బోతూ	,,

తిరుపతమ్మ

భర్తను కోల్పోయిన ఒక యువతి తీవ్రవేదనని యీ గేయం తెలుపుతుంది. మరొకపక్కన, మానవ హృదయం యొక్క లోతు

పాతులు తెలీని వారికి, యిందులో పూర్తి నిరాశావాదంగూడా స్పష్టంగా ధ్వనించుతుంది.

యేడేసి దొడ్లల్లో తిరుపతమ్మో
గోపయ్య మందబెట్టె ,,
గట్టల్లో కెల్లొచ్చె ,,
బొట్ల పులీరాజు ,,
పన్నోన్నిపన్నోన్ని ,,
పులిరాజు గొట్టింది ,,
యేడువాకు యేడువాకు ,,
యెడ్డిన నీలమ్మ ,,
తల్లి వున్నది నీకు ,,
తండ్రి వున్నడు నీకు ,,
తలమీది పూలుబొంగ ,,
తల్లి యెవ్వరి తల్లి? ,,
తగిన సంసారముపోంగ ,,
తండ్రి యెవ్వరె తండ్రి! ,,
వదిన లున్నరు నీకు ,,
వదిన లున్నరు నీల ,,
వల్లెవడి పరవంగ ,,
వదిన లెవ్వరి వదినె? ,,
చెల్లెలున్నది నీకు ,,
చెల్లెలున్నది నీల ,,
చేతెడు గాజులుపోంగ ,,
చెల్లె లెవ్వరి చెల్లె? ,,
అక్కలున్నరు నీకు ,,

అక్కలున్నరు నీల ,,

అడ్డబొట్టులుపోంగ ,,

అక్కలెవ్వరి యక్క! ,,

భావలున్నరు నీల ,,

భావలున్నరు నీకు ,,

బంతిపువ్వులు పోంగ ,,

భావలెవ్వరి భావ ? ,,

మరుదులున్నరు నీకు ,,

మరుదులున్నరు నీల ,,

మల్లెపువ్వులుపోంగ ,,

మరుదులెవ్వరి మరిది ? ,,

బండోళ్ళ కురుమయ్య

ఈ గేయం పాడుతూంటే పల్లెపడుచులు-అందులోనూ ముఖ్యంగా స్త్రీలు, యువకులూ - నిశ్శబ్దంలో, ఆలోచనలో మునిగిపోతారు. తాళ్ళను ఈ గేయం యెంతో కదలించడం నేను గమనించాను.

ఇందులో కొమరయ్య హంతకుల ముష్కరత్వం మనకు పరిస్ఫుటంగా ద్యోతకమవుతుంది.

సుమారు 16 సంవత్సరాల క్రిందట తెలంగాణాలో వచ్చిన తెరుగుబాట్లకు కూడా యీ గేయం వర్తించేట్లు ధ్వనించుతుంది.

బండోళ్ళ కురుమయ్య బండోళ్ళ కురుమయ్య
బలవంతుడానుకొంటి బండోళ్ళకురుమయ్య॥
ఆరండపడవిలోనే ఆరండపడవిలోనే
నీ పానాలేదీసిరి కొడకో బండోళ్ళకురుమయ్యా ॥బం॥

ముంగాటయేడుబండ్లూ యెనుకాను యేడుబండ్లూ
యేబండిలో బోతివి కొడకో బండోళ్ళ కురుమయ్య ॥బం॥

కత్తుల్లునూరుకోనీ కత్తుల్లునూరుకోనీ
కడుపుల్లోచెక్కిరి కొడకో బండోళ్ళ కురుమయ్యా ॥బం॥

చిందీన రగతమంతా చిందీన రగతమంతా
సీసల్ల నింపిరి కొడకో బండోళ్ళ కురుమయ్య
సల్లాని అమ్మిరి కొడకో బండోళ్ళ కురుమయ్య ॥బం॥

పేరీన రగతమంతా పేరీన రగతమంతా
పీపల్ల నింపిరి కొడకో బండోళ్ళ కురుమయ్యా
పెరుగాని అమ్మిరి కొడకో బండోళ్ళ కురుమయ్యా ॥బం॥

ప్రాంతీయ జానపద గేయాలు

ఇపుడీ జానపద గేయాల్ని కరీంనగర్ జిల్లాలోని వేములవాడ పంచాయితీ సమితికి చెందిన మర్రిపల్లి గ్రామంనుండి సేకరించడం జరిగింది. వీటిని కుమారి కమ్మగి నర్సమ్మ, కుమారి బత్తినయెల్లు, శ్రీమతి సిరి మల్లమ్మ నాకు వినిపించగా రాసుకొన్నాను.

పల్లెలకుపోయి జానపద గేయాలు సేకరించేవాడు అనేక చిక్కు-లకు లోను గావలసి వస్తుంది. వాటిలో ప్రధానమైన దేమంటే— పాటలుపాడే, కూలీలు వొకపాట పాడుతూనే హఠాత్తుగా మరొక పాటలోకి దిగుతారు. మరి అదీ యిదీ వొకటేనా అంటే తెల్ల మొఖం వేస్తారు. లేదా, వొకటేనంటారు. నాకూ, సహజంగానే, అలాంటి అనుభవాలు కలిగాయి.

ఈ గేయాల విషయంలో మరొక చిక్కేమిటంటే, గేయంలో యింకా యేదో మిగిలిపోయిందనిపిస్తుందిగాని అది నిజంగాదు. జాన పద గేయాలు అలాగే హఠాత్తు గా ఆగిపోతాయి. బహుశా, మనల్ని ఆలోచనలోనికి దింపడానికి కావచ్చు.....

ముద్దు ముచ్చట్లు యింకా తీర్చుకోని వొకతల్లి హృదయా నందన మీ కిందిగేయం :

మూడు రూపాయల్ బెట్టిరా—
నా కొడుకా సాయిరెడి
ముల్లుగల్లి జోడుదెస్తిరా ,,
అవస్నీ యెవలపాలురా ! ,,
పాలివాని పగలు దీరెరా ! ,,

నాలుగు రూపాయల్ బెట్టిరా ,,
నల్లంచు శెల్ల దెస్తిరా ,,
అవ్వన్నీ యెవల పాలురా? ,,
పాలివాని పగలు దీరెరా ,,
ఆరూ రూపాయల్ బెట్టిరా ,,
పట్టంచూ శెల్ల దెస్తిరా ,,
అవ్వన్నీ యెవల పాలురా? ,,
పాలివాని పగలు దీరెరా ,,
మూడువేలూ బెట్టిరా ,,
ముత్తెమంత మోటరు దెస్తిరా ,,
అవ్వన్నీ యెవల పాలురా? ,,
పాలివాని పగలు దీరెరా ,,

ఈ కింది గేయంలోని వుప్పరి (తాపీపని) వాడు తెలిసి యెంత నిచుడో, కూలిది కూడా తనకు తెలవకుండానే అంత నీచురాలు :

సద్దితెచ్చిన, సద్దితెచ్చిన
తిందువు రావయ్యా, ఓ వుప్పారయ్యా
తిందువు రావయ్యా

సద్దివొల్ల యేమి వొల్ల
నీమీద నా మనసే, ఓ కూలీదాన,
నీమీద నా మనసే

నామీద మనసై తే, నామీద మనసై తె
నా మగడున్నడురా, ఓ రుప్పారయ్యా,
నా మగడున్నడురా

నీ మగడుంటె, నీ మగడుంటె,
మందూ బెట్టవే, ఓ కూలీదాన,
మందూ బెటవే
మందూపేరు మాకూపేరు
నువ్వేజెప్పారా, ఓ రుప్పారయ్యా,
నువ్వే జెప్పారా

గాజూవకాక గస్నేరు చొకాక
మొత్తగ దంచవే, ఓ కూలీదాన,
మొత్తగ దంచావే
మొ త్తగదంచీ మొ త్తగదంచీ
బువ్వలో గలపావే, ఓ కూలీదాన,
బువ్వలో గలపావే

పానం బాయే జీవనం బాయే
పానమె బాయేరా, ఓ రుప్పారయ్యా,
జీవనమే బాయేరా

పానంబోతే జీవనంబోతే
కాలా బెట్టావే, ఓ కూలీదాన,
కూలా బెట్టావే

కాలా బెట్టిన, కూలా బెట్టిన
నీ యెంట నే నొ త్తరా, ఓ రుప్పారయ్యా,
నీ యెంట నే నొ తరా

నా యెంట నువ్వొ త్తె, నా యెంట నున్నొ త్తె
నా పిల్లలున్నారే, ఓ కూలీదాన,
నా పెల్లమున్నాదే

కాల్లకడాలమ్మ, కాల్లకడాలమ్మ
దినాము జెయ్యావే, ఓ కూలీదాన,
వారాము జెయ్యావే

దినాము జేసిన, వారాము జేసిన
నీ యెంట నే నొత్తరా, ఓ రుప్పారయ్య,
నీ యెంట నే నొత్తరా

నా యెంట నువ్వొత్తే, నా యెంట నువ్వొత్తే
నా పిల్లలున్నారే, ఓ కూలీదాన
నా పెల్ల మున్నాదే

మూదిగిల్లు మంగాలిల్లు
వూడ్సుక బతకాలే, ఓ కూలీదాన
వూడ్సుక బతకావే !!

మరొక గేయం—

వొక్కా సైకిలుమీద ముగ్గురె పోయిరే—

గుంపుల్ల ముత్తమ్మ
గుంపుల్ల ముత్తమ్మ

ఎత్తూ సడకూ జూసి యెత్తేసినాడే

దిమేరాల్ల బూమన్న
దిమేరాల్ల బూమన్న

రాత్తుల్ల సినిమాలు లావు మంచీ గూట

గుంపుల్ల ముత్తమ్మ
గుంపుల్ల ముత్తమ్మ

సినిమ పాదుగా బగిలే

మేరాల బూమన్న

మోకాల్లు బగిలితే దవఖానా లేదా

గుంపుల్ల ముత్తమ్మ

దవఖాన పాడుగాను దడా దడాబెట్టే
దిమేరాల్ల బూమన్న
దిమేరాల్ల బూమన్న

ఇంకొకి గేయం—

శీనమామా పెదమామా
శీలలేనీ బండిగాట్టే
శీలలేనీ బండిగాట్టే
శీలలేనీ బండి గడితే
గారె జారీపోయె మామా
గారె జారీపోయె మామా

గారె జారీపోతె తోడాల
మండిగ మీనా గూసుండే
మండిగ మీనా గూసుండే

మండిగ మీనా గూసుంటే
దునియా వోర్వారె మామా
లోకూ లోర్వారె మామా

లోకూలన్నమాటలకే
లోగ్గా బోకే మామా
లోగ్గా బోకే మామా

దునియాలన్ను
దూరంగా

ప్రజలన్నా మాటలకూ
పాసీపోకే మామా
పాసీపోకే మామా

నీముక్కూ పుల్లాలా
ధరజెప్పే కోడాలా
ధరజెప్పే కోడాలా

నా ముక్కూ పుల్లలకూ
ముప్పాయ్తైదే మామా
ముప్పాయ్తైదే మామా

నీ పక్కా పుల్లలకూ
ధరజెప్పే కోడలా
ధరజెప్పే కోడాలా

నా పక్కా పుల్లలకూ
నలుపాయ్తైదే మామా
నలుపాయ్తైదే మామా

నీ సెవులా కమ్మలకూ
ధరజెప్పే కోడలా
ధరజెప్పే కోడలా

నా సెవులా కమ్మలకూ
రెండు వొందలె మామా
రెండూ వొందలె మామా

నీ దండా గడియలకూ
ధర జెప్పే కోడాలా
ధర జెప్పే కోడాలా

నా దండా గడియలకూ
యెనుబాయైదే మామా
యెనుబాయైదే మామా

ఈ కింది గేయంలో, దూరదేశ మోయబడిన సుకుమారి అగ చూడండి—

మక్కలంట నేనే బోతే— జై రామరామ
మక్కలోలె పొకూక్కలొచ్చే ,,
కన్నతల్లి కండ్లూ చుండా ,,
కానరాని రాజ్జామిచ్చే ,,
వుస్కెమస్కె జోరుకి చోదూ ,,
యిపుడన్నా మాటాలేమే ,,
సోమగడు నీలంపూదోరా ,,
వల్లా నే ననుకొన్నా ,,
శినగలెయ్యా నేనేబోతే ,,
శినగలోకి పొకూక్కలొచ్చే ,,
న్నతల్లి కండ్లూ మండా ,,
నరాని దేశామిచ్చే ,,
స్కెమస్కె జోరుకె చోదూ ,,
పుడన్నా మాటాలేమే ,,
గదు నీలంపూదోరా ,,
వల్లా నే ననుకొన్నా ,,
ల్లెయ్యా నేనేబోతే ,,
ల్లోలె పొకూక్కలొచ్చే ,,

కన్నతల్లి కండ్లూ మండా జై రామరామ
కానరాని దేశమిచ్చే ,,
పుసెక్కమసెక్క జోరుకె చోదూ ,,
యిపుడన్నా మాటాలేమే ,,
నినుగదు నీలంపూ దోరో ,,
నావల్లా నే ననుకొన్నా ,,
కందు లెయ్యి నేనే బోతే ,,
కందులోలే పొగూక్కలొచ్చే ,,
కన్నతల్లి కండ్లూమండా ,,
కానరాని రాజ్జమిచ్చే ,,
పుసెక్క మసెక్క జోరుకె చోదూ ,,
యిపుడన్నా మాటాలేమే ,,
నిదుగదు నీలంపూ దోరో ,,
నావల్లా నే ననుకొన్నా ,,

పేరొకటి :

జమేదారి కోకిలో జమేదారి కోకిలో
మా తండ్రి రామన్న ,,
మా తండ్రి రామన్న రతాలమీదా—
జమేదారి కోకిలో
మా తల్లి గౌరిదేవి మాధరుల మీద ,,
యిద్దరక్కా జెల్లెండ్లు వొకూక్కరికిచ్చే ,,
యెన్నాడు రానోడు మా అన్నావొచ్చే ,,
యే రూకుయెంపల్లి వాగడ్డమాయే ,,
వాగూకు వరితేరి తీగడ్డమాయే ,,
తీగాకు కిరుసాతి కొండడ్డమాయే ,,

ఈ కింది పాటలోని గొర్లకాపరి సరసం చూడండి.

మా సేను పక్కాన మేపేటిగొల్లా
తీగెమల్లాలో తీరుచూరెముపాల
తీగే మల్లాలో ॥తీ॥

మా నాయనో ల్లొచ్చారు
మలుపోయిమండా ॥తీ॥

మీ నాయన మాకొక్కా
మామా గావాలే ॥తీ॥

జడిదవ్వుల గొట్టకుర
జాతీ గొల్లోడా ॥తీ॥

మా యన్న లొచ్చారు
మలుపోయిమండా ॥తీ॥

మీ యన్నా మాకొక్కా
బావాగావాలే ॥తీ॥

జడిదవ్వుల గొట్టకుర
జాతి గొల్లోడా ॥తీ॥

మా యమ్మా వొచ్చేను
మలుపోయిమండా ॥తీ॥

మీ యమ్మా నా కొక్కా
అత్తాగావాలే ॥తీ॥

జడి దవ్వుల గొట్టకుర
జాతిగొల్లోడా ॥తీ॥

నాకు గుబులవుతుంది
మలుపోయి మందా
నువ్వేను నా కొక్కా
మరడలు వరుసేనూ ॥తీ॥

మరొకటి:

అల్లర బొల్లారమే— అవలీల
తెల్లర బోతున్ననే ,,

గాడి యెక్కినవా— శివారెడ్డి
యాడికి బోతున్నవా ,,

అల్లర బొల్లారమే— అవలీల
తెల్లర బోతున్ననే ,,

పాతా దూసినవా— శివారెడ్డి
యాడికి బోతున్నవే ,,

అల్లర బొల్లారమే— అవలీల
తెల్లర బోతున్ననే ,,

దోతులు గట్టినవా— శివారెడ్డి
యాడికి బోతున్నవా ,,

అల్లర బొల్లారమే— అవలీల
తెల్లర బోతున్ననే ,,

అంగీలు దొడిగినవా— శివారెడ్డి
యాడికి బోతున్నావా ,,

అల్లర బొల్లారమే——	అవలీల
తెల్లర బోతున్నానే	,,
సైకిలు యెక్కినవా——	శివారెడ్డి
యీడికి బోతన్నవా	,,
అల్లర బొల్లారిమే——	అవలీల
తెల్లర బోతున్నానే	,,
మోటరు యెక్కినవా——	శివారెడ్డి
యీడికి బోతున్నవా	,,
అల్లర బొల్లారమే——	అవలీల
తెల్లరబోతున్నానే	,,

ఆఖరి గేయం :

బంగారి గుండ్లాదాన——	ఓ గంగుబాయి
బయమెంగకు లేదే గంగూ	,,
జల్ జల్ మెట్టీలదానా	,,
హారుడు సికేదానా	,,
ఇంతశెట్టు శిన్నదె పిల్లా	,,
శిగురెల్లూ తున్నదె పిల్లా	,,
మర్రిశెట్టు శిన్నదే పిల్లా	,,
మాటలాడు తున్నదె పిల్లా	,,
యాపశెట్టు చిన్నదె పిల్లా	,,
అపకీర్తి జెయ్యకె పిల్లా	,,
సైకేల దొప్పేటోడే	,,

సన్నపూ దోతూలోడే ,,

మోటార రొప్పేటోడే ,,

మొగలిపువ్వు వన్నెకాడే ,,

వాడు వీడనబోకే ,,

వాడు నీ మగడాకే ,,

కత్తులూ కరువాండ్లాసి ,,

కానాలున్నరె గంగా ,,

కత్తేరా జంపాలోడే ,,

కాటికా కండ్లావోడే ,,

నడూర్లో యిల్లూదాన ,,

మదర్సా సాలంటివే ,,

బండమీద యిల్లంటివే ,,

మదర్సా సాలంటివే ,,

యీదుల్ల యిల్లంటివే ,,

యిద్దరికీ జోడంటివే ,,

148

150

TELANGANA JANAPADA GEYALU

Edited by : LAKSHMI KANTA MOHA

ఉత్తమ కవితా సంకలనాలు

★

శంఖారావం	గజ్జల మల్లారెడ్డి	2.50
మధ్దూం కవిత	వివిధ రచయితలు	2.00
త్వమేవాహమ్	ఆరుద్ర	2.50
మహాప్రస్థానం	శ్రీ శ్రీ	1.50
ముత్యాలసరాలు	గురజాడ అప్పారావు	2.00
అమృతం కురిసిన రాత్రి	బాలగంగాధర తిలక్	4.00
ధూర్తాయణం	మురారి	1.00
మల్లారెడ్డి గేయాలు	గజ్జల మల్లారెడ్డి	1.50

★

★

బంగ్లాదేశ్ కవితావాహిని	కవితా సంకలనం	1.00
బంగ్లాదేశ్ గీతాంజలి	కవితా సంకలనం	1.00
దక్షారామము	ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి	4.50
ఉదయతార	కవితా సంకలనం	1.00
ముక్తరుఖరి	వేదుల సత్యనారాయణశాస్త్రి	4.00
ఉషస్విని	నండూరి రామమోహనరావు	2.00
శిలామురళి	ఇంద్రగంటి శ్రీకాంతశర్మ	3.00

★

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్.

Title Printed at Swatantra Art Printers, Vijayawada-4.

Check List

Book Number	PV01A327	Date	23/6/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	C1, 148, 149		
Missing Pages	NO		
Prepared By	Sandhya	Cutting By	Sandhya
Scanned By	Mounika	Pages	161